


www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

ఆదివారం 21 ఏప్రిల్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 30 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## సన్‌రైజర్స్ ఊచకోత..



➤ 4వ పేజిలో..

## ట్యాక్స్ సిటీని ట్యాంకర్ సిటీగా మార్చిన కాంగ్రెస్



- అవినీతిపైనే కాంగ్రెస్ దృష్టి సారిస్తోంది
- చిక్కబల్లాపూర్ ప్రచారంలో ప్రధాని మోడీ

బెంగళూరు,ఏప్రిల్20(అక్షరంన్యూస్)

ట్యాక్స్ సిటీని కాంగ్రెస్ ట్యాంకర్ సిటీగా మార్చిందని ప్రధాని మోదీ ఎద్దేవా చేశారు. వ్యవసాయం నుంచి పట్టణ మౌలిక సదుపాయాల వరకు బడ్జెట్‌లో కోత పెడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ దృష్టి కేవలం అవినీతిపైనే ఉందన్న మోదీ, బెంగళూరు సమస్యలపై కాదన్నారు. అభివృద్ధికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని స్పష్టం చేశారు.లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా కర్నాటకలోని చిక్కబల్లాపూర్‌లో జరిగిన బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్, భారత్ కూటమి పాలనలో కర్ణాటకలో బాంబులు పేలుతున్నాయన్నారు. భజన, కీర్తనలు చేస్తున్న వారిపై దాడులు జరుగుతున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రత్యర్థులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్న ప్రధాని.. మోదీ లక్ష్యం దేశాభివృద్ధే అన్ని స్పష్టం చేశారు. కాంగ్రెస్ దాడులు చేస్తున్నారు, అభివృద్ధి పనుల్లో బీజేపీ బిజీగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో భారత ఆర్థిక వ్యవస్థ అధ్వాన్నంగా ఉందని, భారతీయ బ్యాంకులు సంక్షోభంలో ఉన్నాయని, మోసాలు విదేశీ పెట్టుబడిదారులను ఇబ్బందులకు గురిచేశాయని ప్రధాని మోదీ గుర్తు చేశారు.

➤ మిగతా 2వ పేజిలో..



## ఖచ్చితంగా 2లక్షల రుణమాఫీ చేసి తీరుతాం

- వచ్చే వరిపంటకు 500 బోనస్‌తో కొనుగోలుచేస్తాం
- మెదక్ ప్రచారంలో సిఎం రేవంత్ స్పష్టీకరణ

మెదక్,ఏప్రిల్20అక్షరంన్యూస్)

ఏడుపాయల దుర్గమ్మ, మెదక్ చర్చి సాక్షిగా చెబుతున్నా.. ఆగస్టు 15లోగా రైతు రుణమాఫీ చేసి తీరుతామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా నీలం మధు నామేషన్ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. 'రాష్ట్రంలో రూ.22,500 కోట్లతో 4.5లక్షల ఇళ్లు నిర్మించాలని ఇందిరమ్మ గృహనిర్మాణ పథకం ప్రారంభించాం. పేదోడికి సొంత ఇల్లు ఉంటే గౌరవంగా జీవిస్తారు. కాంగ్రెస్‌ను ఓడించి.. ఇచ్చే ఇళ్లను రద్దు చేయాలని ఢిల్లీలో ఉండే మోడీ, గజ్వేల్‌లో ఉండే కేసీఆర్ కుట్రలు చేస్తున్నారు. పేదవాడి కళ్లలో ఆనందం చూసి ఓర్వలేకపోతున్నారు. వచ్చే వరి పంటను రూ.500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేసే బాధ్యత నాది.

➤ మిగతా 2వ పేజిలో..

## 22న టెన్త్ పరీక్షా ఫలితాల విడుదల

విజయవాడ,ఏప్రిల్20((అక్షరంన్యూస్)

ఆంధ్రప్రదేశ్‌లో టెన్త్ పరీక్షల ఫలితాలతు ఏప్రిల్ 22న విడుదల కానున్నాయి. విజయవాడలో సోమవారం ఉదయం 11 గంటలకు విద్యాశాఖ ఫలితాలు ప్రకటించనుంది. విద్యా శాఖ కమిషనర్ సురేష్‌కుమార్ ఫలితాలు విడుదల చేస్తారు. ఈ ఏడాది రికార్డుస్థాయిలో 22 రోజుల్లోనే టెన్త్ ఫలితాలను విద్యాశాఖ ప్రకటించనుంది. మార్చ్ 18 నుంచి 30 వరకు టెన్త్ పరీక్షలు జరిగాయి. టెన్త్ పరీక్షలకు మొత్తం 6,16,000 మంది విద్యార్థులు హాజరయ్యారు.

## వివాహప్రాప్తి కార్యక్రమం రద్దు

**చిలుకూరు ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్**

రంగారెడ్డి,ఏప్రిల్20(అక్షరంన్యూస్)

హైదరాబాద్ నగర శివారులోని చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆలయ ప్రాంగణంలో ఆదివారం నిర్వహించాల్సిన 'వివాహ ప్రాప్తి' కార్యక్రమాన్ని రద్దు చేసినట్టు ప్రకటించారు. శుక్రవారం గరుడ ప్రసాదం పంపిణీలో ఇబ్బం దులు తలెత్తిన దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నా మన్నారు. వివాహం కోసం ఎదురు చూస్తున్న వారు తమ ఇళ్లలోనే దేవుడిని ప్రార్థించుకోవాలని సూచిం చారు. ఆదివారం సాయంత్రం నిర్వహించాల్సిన కళ్యాణోత్సవం యథావిధిగా జరుగుతుందన్నారు.

## షుగర్ వ్యాధితో బాధపడుతున్న కేజ్రీవాల్

- తగు మోతాదులో మందులు వాడితే సరి
- లెఫ్టినెంట్ గవర్నర్ సక్సేనాకు తీహార్ జైలు అధికారుల నివేదిక

➤ మిగతా 2వ పేజిలో..

## నేను కరెంట్ తీగ లాగే సన్నగా ఉంటా..



- టచ్ చేస్తే షాక్ సాలిడ్‌గా ఉంటుంది
- కెసిఆర్‌కు మరోమారు రేవంత్ హెచ్చరిక
- మెదక్ అభ్యర్థి నీలం నామినేషన్‌లో పాల్గొన్న సిఎం

మెదక్,ఏప్రిల్20((అక్షరంన్యూస్)

' కరెంట్ వైర్ కూడా నా లాగా సన్నగా ఉంటది , దాన్నిటచ్ చేస్తే షాకే సాలిడ్ గా ఉంటుంది ' అంటూ ఊసరవెల్లి సినిమాలో ఎన్టీఆర్ చెప్పిన డైలాగుల్ని రేవంత్ రెడ్డి.. రాజకీయ ప్రసంగాల్లో తనకు అన్వయించుకుని ..

➤ మిగతా 2వ పేజిలో..

## ఎన్నికల్లో గెలిస్తేనే..బిఆర్ఎస్ నిలుస్తుంది

- కెసిఆర్ యాత్ర చేసినా ప్రజల్లో భరోసా వస్తుందా
- మునుపటి ఛరిష్మా మళ్లీ వచ్చేనా



హైదరాబాద్,ఏప్రిల్20((అక్షరంన్యూస్)

పార్లమెంట్ ఎన్నికల్లో గెలిస్తేనే..బిఆర్ఎస్ నిలుస్తుంది. లేకుంటే ఇప్పుడున్న పరిస్థితి కన్నా దారుణంగా ఉంటుంది. పార్టీలో ఉండేవారు ఉండరు. ప్రధాన నేతలు జారుకుంటారు. అందుకే కెసిఆర్ మారోమారు రంగంఓలకి దిగారు. ఉద్యమం నాటి కెసిఆర్‌ను చూస్తారని అంటున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉండదని, ఎన్నికల తరవాత గందరగోళం ఏర్పడుతుందని అంటున్నారు. 39 అసెంబ్లీ స్థానాలు గెలవడంతో ఈ దఫా పార్లమెంట్ ఎన్నికల్లో కూడా 1 లేదా రెండు స్థానాల్లోనే గెలుస్తుందని సర్వేలు చెప్పడంతో కారు క్యాడర్‌లో నిరుత్సాహం ఆవహించింది. దాన్ని పొగొట్టే ప్రయత్నంలో కేసీఆర్ ఉన్నారు. ఈ క్రమంలోనే ఆయన పార్లమెంట్ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో గందర గోళ రాజకీయాలు ఉంటాయని చెబుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూలే సూచనలు ఉన్నట్లు చెపుతున్నారు. 104 మంది ఎమ్మెల్యేలు ఉంటేనే బీజేపీ తన ప్రభుత్వాన్ని కూల్చే ప్రయత్నం చేసిందని, 64 స్థానాలున్న కాంగ్రెస్ ను కూల్చడం పెద్ద కష్టం కాదని కేసీఆర్ సూత్రీకరిస్తున్నారు. కేటీఆర్, హరీశ్ రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు లాంటి నేతలు కొద్ది రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుందని, రేవంత్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీజేపీలో చేరడం ఖాయమని ప్రచారం చేస్తున్నారు. ఇదంతా చూస్తుంటే పార్టీ క్యాడర్ ను , లీడర్లను కాపాడుకోవడంతో పాటు ఈ ఎన్నికల్లో గరిష్ట ఎంపీ స్థానాలు గెల్చుకునే వ్యూహంతోనే బీఆర్ఎస్ నేతలు ఈ మైండ్ గేమ్ కు సిద్ధమయినట్లు తెలుస్తోంది. ఎన్నికల్లో గెలవడానికి

➤ మిగతా 2వ పేజిలో..



## నన్ను ఎదుర్కోలేక.. బాబు భయపడుతున్నాడు

- పదిమందిని పోగేసుకుని వస్తున్న బాబును నమ్మొద్దు
- నేను ఒక్కడినే వస్తున్నా..వారంతా పదిమంది
- పత్త్యర్థులను దెబ్బకొట్టే ప్రజాసైన్యం మీరే
- అనకాపల్లి సభలో సిఎం జగన్

అనకాపల్లి,ఏప్రిల్20 (అక్షరంన్యూస్))

ప్రజలకు మంచి చేసి తాను ఒక్కడినే ఎన్నికలకు వస్తుంటే 75 ఏళ్ల వయసులో పది మందిని పోగేసుకుని ఎందుకు వస్తున్నావని చంద్రబాబును సీఎం వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి ప్రశ్నించారు. సింగిల్‌గా వస్తున్న తనను ఎదుర్కొనేందుకు

## కాకాణి లాంటి వారితో పరువు పోయింది

- నియోజకవర్గానికి కూడా మేలు చేయని మంత్రి
- జగన్‌ను తరిమి కొట్టడం ఖాయం
- సర్వేపల్లి ప్రచారంలో చంద్రబాబు విమర్శలు



నెల్లూరు,ఏప్రిల్20 (అక్షరంన్యూస్)

మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి లాంటి వారివల్ల నియోజకవర్గం దుస్తితిలో ఉందని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. మంత్రి కనీసం తన నియోజకవర్గానికైనా న్యాయం చేశారా? అని చంద్రబాబు నాయుడు అన్నారు. ఇలాంటి వారు మంత్రులు కాబట్టే ప్రజాస్వామ్యం విలవిలలాడు తోందని అన్నారు. శనివారం నాడు సర్వేపల్లి నియోజకవర్గంలో ప్రజాగళం భారీ బహిరంగ సభలో సీఎం జగన్, వైసీపీ ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర విమర్శలు గుప్పించారు. కృష్ణపట్నం పోర్టులో కంటైనర్ టెర్మినల్‌ని కాకాణి గోవర్ధన్‌రెడ్డి తరిమేశారని చంద్రబాబు విరుచుకుపడ్డారు. పదివేల మందికి ఉపాధి పోయిందని

➤ మిగతా 2వ పేజిలో..

## అధికారంలోకి రాగానే అవినీతి పాఠశాలలను మూసేస్తాం

- ప్రధాని నరేంద్ర మోదీ పై రాహుల్ గాంధీ విమర్శలు



న్యూఢిల్లీ: ఏప్రిల్20 అక్షరంన్యూస్)

ప్రధాని నరేంద్ర మోదీ పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. ప్రధాని దేశంలో అవినీతి పాఠశాలను నడుపుతున్నారని

➤ మిగతా 2వ పేజిలో..

## ట్యాక్స్ సిటీని ట్యాంకర్ సిటీగా మార్చిన కాంగ్రెస్

**మొదటిపేజీ తరువాయి..**

కానీ నేటి పరిస్థితుల్లో ప్రపంచ దేశాలు భారత్‌తో అనుసంధానం కావాలని, భారత్‌లో పెట్టుబడులు పెట్టాలని కోరుకుంటున్నాయన్నారు. భారతదేశం రికార్డు స్థాయిలో ఎగుమతులు చేస్తోంది. గతంలో భారతదేశం 11వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉండేది, కానీ ఇప్పుడు భారతదేశం మొదటి ఐదు ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా ఉందన్నారు. 2014కు ముందు చాలా పరోక్ష పన్నులు ఉండేవని ప్రధాని

మోదీ అన్నారు. అయితే జీఎస్టీ అమల్లోకి వచ్చాక పరోక్ష పన్నులు తగ్గాయి. ఇది వేల రూపాయలు ఆదా చేయడంలో సహాయపడింది. గతంలో దాదాపు రూ.400 ఉండే ఎల్‌ఈడీ బల్బు ఇప్పుడు రూ.40 మాత్రమే పలుకుతుందని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు శరవేగంగా సాగుతున్నాయని ప్రధాని మోదీ అన్నారు. 2014లో మెట్రో నెట్‌వర్క్ 17 కిలోమీటర్లు మాత్రమే ఉండగా ఇప్పుడు అది 70 కిలోమీటర్లకు పైగా పెరిగింది. 2014, 2019లో రికార్డు ఓట్లతో విజయం సాధించామని, దాని ఫలితమే బలమైన ప్రభుత్వమని అన్నారు. ఇప్పుడు 2024లో బలమైన ప్రభుత్వం ఏర్పడితే దేశ ప్రగతికి కీలక నిర్ణయాలు తీసుకోవచ్చని మోదీ అన్నారు.

## షుగర్ వ్యాధితో బాధపడుతున్న కేజ్రీవాల్

- **తగు మోతాదులో మందులు వాడితే సరి**
- **లెఫ్టినెంట్ గవర్నర్ సక్సేనాకు తీహార్ జైలు అధికారుల నివేదిక**

న్యూఢిల్లీ,ఏప్రిల్20(అక్షరంన్యూస్)

లిక్కర్ కేసులో అరెస్టయి జైలులో ఉన్న ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఆరోగ్యంపై తీహార్ జైలు అధికారులు సంచలన నివేదిక ఇచ్చారు. షుగర్ వ్యాధితో బాధపడుతున్నప్పటికీ కేజ్రీవాల్‌కు ఇన్సులిన్ అవసరం పెద్దగా లేదని ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ సక్సేనాకు తీహార్ జైలు అధికారులు నివేదిక అందించారు. కేజ్రీవాల్‌కు ఇన్సులిన్ అవసరం లేదని ఆర్ఎంఎల్ ఆస్పత్రి సూచించిందని తెలిపారు. కేజ్రీవాల్ బ్లడ్ సుగర్ స్థాయిలు అదుపులోనే ఉన్నాయన్నారు. మందులు వాడితే సరిపోతుం దన్నారు. కేజ్రీవాల్‌కు ఇన్సులిన్ ఇవ్వకుండా ఆయనను చంపేందుకు తీహార్ జైలు సిబ్బంది ప్రయత్నిస్తున్నారని ఆమ్‌ఆద్మీపార్టీ(ఆప్) ఆరోపించింది. దీనికి కౌంటర్‌గానే తీహార్ జైలు అధికారులు కేజ్రీవాల్ ఆరోగ్యంపై నివేదిక విడుదల చేశారు.

## అధికారంలోకి రాగానే అవినీతి పాఠశాలలను మూసేస్తాం

మొదటిపేజీ తరువాయి..అన్నారు. భాజపా నేతలకు అవినీతి పాఠాలను ఆయన చక్కగా బోధిస్తున్నారని 'ఎక్స్' (ట్విటర్) వేదిక వ్యాఖ్యానించారు.'దేశంలో అవినీతి పాఠశాలను ప్రధాని మోదీ నడుపుతున్నారు. ఈ స్కూల్‌లో 'డొనేషన్ బిజినెస్' అనే కోర్సులోని ప్రతీ అధ్యాయాన్ని స్వయంగా ఆయనే బోధిస్తున్నారు. దానాన్ని కూడా వ్యాపారంగా ఎలా మార్చాలో మోదీ వివరిస్తారు. సోదాలు నిర్వహించి విరాళాలు ఎలా సేకరించాలి?విరాళాలు తీసుకున్న అనంతరం ఒప్పందాల పంపిణీ ఎలా చేయాలఅనే అంశాలను వివరిస్తారు' అని రాహుల్ ఆరోపించారు. అయితే, కాషాయ పార్టీలోని ప్రతి నేతకూ ఈ కోర్సును తప్పనిసరి చేసిందన్నారు. అవినీతిపరుల నేర మరకలను వాషింగ్ మెషీన్‌లా కడిగేస్తోందంటూ భాజపాను ఉద్దేశిస్తూ విమర్శలు గుప్పించారు. ఏజెన్సీలను రికవరీ ఏజెంట్లుగా మార్చి 'బెయిల్', 'జైలు' అనే గేమ్‌ను ఎలా ఆడాలో వివరించగలదన్నారు. అవినీతికి భాజపా నిలయంగా మారిందని విమర్శించారు. ఒక వేళ సార్వత్రిక ఎన్నికల్లో కేంద్రంలో 'ఇండియా' కూటమి అధికారంలోకి వస్తే మోదీ నడుపుతున్న అవినీతి పాఠశాలతో పాటు ఈ కోర్సును పూర్తిగా మూసివేస్తుందని అన్నారు.

## నేను కరెంట్ తీగ లాగే సన్నగా ఉంటా..

మొదటిపేజీ తరువాయి..కేసీఆర్ హెచ్చరిస్తున్నారు. మెదక్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ నామనేషన్ కార్యక్రమంలో రేవంత్ పాల్గొని తర్వాత జరిగిన బహిరంగసభలో ప్రసంగించారు. కాంకాంగ్రెస్ పార్టీ పని అయిపోయిందని పిట్టలదొర కేసీఆర్ అంటుండు.. అదేమైనా నువు తాగే ఫుల్ బాటిలా అయిపోవడానికి. ఇక్కడున్నది రేవంత్ రెడ్డి.. హైటెన్షన్ కరెంట్ వైర్.. బిడ్డా టచ్ చేసి చూడు.. చూస్తూ ఊరుకోవడానికి నేను జైపాల్ రెడ్డి, జానారెడ్డిని కాదు.. మా ప్రభుత్వాన్ని పడగొడతామంటే ఉరికించి కొడతా జాగ్రత్త' అంటూ కేసీఆర్ కు సీఎం రేవంత్ రెడ్డి మాస్ వార్నింగ్ ఇచ్చారు. కారు పని అయిపోయిందని కార్ఖానాకు పోయిందని.. ఇక బయటకు రాదన్నారు. వచ్చే పదేళ్లు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ పని అయిపోయిందని అన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు ఆనాడు ఇక్కడి ప్రజలు మెదక్ గడ్డపై ఇందిరమ్మను గెలిపించారని సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు గుర్తుచేశారు. 1999 నుంచి 2024 వరకు 25 సంవత్సరాలు మెదక్ పార్లమెంట్ బీజేపీ, బీఆరెఎస్ చేతిలోనే ఉందన్నారు. ఆనాడు ఇందిరమ్మ తెచ్చిన పరిశ్రమలు తప్ప.. బీజేపీ, బీఆరెఎస్ ఈ ప్రాంతానికి చేసిందేం లేదని విమర్శించారు. పదేళ్ల బీఆరెఎస్ పాలనలో మెదక్ ప్రజలకు ఒరిగిందేం లేదు అని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. 'దుబ్బాకలో గెలిపిస్తే కేంద్రం నుంచి నిధులు తెస్తానన్న రఘునందన్ రావును అడుగుతున్నా.. మేమంతా బస్సులేసుకుని దుబ్బాక వస్తాం. నువ్వు తెచ్చిన నిధులేంటో.. చేసిన అభివృద్ధి ఏంటో చూపించు. పదేళ్లు మోదీ ప్రధానిగా ఉన్నారు. కేసీఆర్ సీఎం గా ఉన్నారు. ఈ పదేళ్లలో వీళ్లు తెచ్చిన పరిశ్రమలు ఎన్ని? చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాకే ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం అని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యాన్ని అందించే ప్రజా పాలన కాంగ్రెస్ సొంతం అని తెలిపారు. రూ.22,500 కోట్లతో పేదలకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు అందిస్తున్నాం, రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందించి ఆడబిడ్డలను ఆదుకుంటున్నాం అని అన్నారు. తాము ఆడబిడ్డల కళ్లలో ఆనందం చూస్తుంటే.. కడుపు మండిన మోదీ, కేసీఆర్ కాంగ్రెస్ ను ఓడించేందుకు కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. ప్రతీ పేదవాడికి సంక్షేమ ఫలాలను అందించే బాధ్యత తమదని భరోసా ఇచ్చారు. మల్లన్న సాగర్, రంగనాయక్ సాగర్ రైతుల భూములు గుంజుకున్న దుర్మార్గుడు బీఆరెస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి అని ఫైర్ అయ్యారు.

## సంక్షేమ పథకాలతో ఆదుకున్న కెసిఆర్

- **ప్రచారంలో హైదరాబాద్ బిఆర్ఎస్ అభ్యర్థి**

హైదరాబాద్,ఏప్రిల్20(అక్షరంన్యూస్) : పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి అనేక పథకాలను ప్రవేశపెట్టిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకే దక్కుతుందని హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు.పార్లమెంట్ నియోజకవర్గం గోషామహల్ సెగ్మెంట్ గన్‌ఫౌండ్రి డివిజన్ పరిధిలోని బిర్లా మందిర్ తదితర ప్రాంతాల్లో ఆయన పాదయాత్ర నిర్వహించి ఇంటింటా ప్రచారాన్ని చేపట్టారు. ఆయన మాట్లాడుతూ అభివృద్ధికి పాటు పడే బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు చేసిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేసిందని వెల్లడించారు.

# ఖచ్చితంగా 2లక్షల రుణమాఫీ చేసి తీరుతాం

**మొదటిపేజీ తరువాయి..**

పదేళ్లలో 20 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మోడీ మోసం చేశారు. మీ బ్యాంకు ఖాతాల్లో రూ.15లక్షలు వేస్తామన్నారు.. ఒక్క రూపాయి అయినా వేశారా? ఢిల్లీలో రైతులను చంపిన బీజేపీని బంద పెట్టాలి. మోడీ, కేసీఆర్ ఏనాడూ మెదక్ ప్రాంతాన్ని పట్టించుకోలేదు. ఈ ప్రాంతానికి కేంద్రం ఏదైనా పరిశ్రమ ఇచ్చిందా? మల్లన్నసాగర్‌లో వేల ఎకరాలు గుంజుకున్నది ఎవరో మనకు తెలియదా? ఆనాడు కలెక్టర్‌గా ఉండి పేదల భూములు గుంజుకున్న వ్యక్తే.. నేడు బీఆర్ఎస్ అభ్యర్థి. కాంగ్రెస్‌పై చెయ్యి వేస్తే మాడి మసైపోతారు. నేను జైపాల్‌రెడ్డి, జానారెడ్డిని కాదు.. జాగ్రత్తగా ఉండాలి. పదేళ్ల ఇక్కడే ఉంటాం.. ఎవరు వస్తారో రండి. కాంగ్రెస్ కష్టాల్లో ఉన్నప్పుడు మెదక్ ప్రజలు ఇందిరమ్మను గెలిపించారు. ఇందిరాగాంధీ.. హైదరాబాద్‌కు అనేక పరిశ్రమలు కేటాయించారు. బీహెచ్‌ఈఎల్, బీడీఎల్, ఇక్రిశాట్‌ను ఇచ్చారు. పేద ముదిరాజ్ బిడ్డకు ఎంపీ టికెట్ ఇచ్చాం.. గెలిపించే బాధ్యత మీదే' అని రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# ఎన్నికల్లో గెలిస్తేనే..బిఆర్ఎస్ నిలుస్తుంది

**మొదటిపేజీ తరువాయి..**

ఎలాంటి అస్త్రలనైనా ఉపయోగించేందుకు రాజకీయ పార్టీలు వెనుకాడవు. అయితే కాంగ్రెస్ పార్టీ కూలుతుందని బీజేపీ-బీఆర్ఎస్ నేతలు చెప్పడం రానున్న రోజుల్లో ఈ రెండు పార్టీల మైత్రికి ఇదేమైనా నాందియా అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. బీజేపీకి ప్రధాన శత్రువు జాతీయ స్థాయిలో కాంగ్రెస్ మాత్రమే. బీఆర్ఎస్ జాతీయ పార్టీ అయినా దాని ప్రభావం జాతీయ రాజకీయాల్లో ఏ మాత్రం లేదు. కాబట్టి దక్షిణాది రాష్టాల్లో కాంగ్రెస్ కన్నా ప్రాంతీయ పార్టీలు ఉంటేనే బీజేపీకి లాభం. రాజకీయాల్లో శాశ్వత శత్రువులు-మిత్రులు ఉండరన్న నానుడి బీజేపీ- బీఆర్ఎస్ కు వర్తిస్తుంది. అదే రీతిలో శత్రువు-శత్రువు మిత్రువు అన్న నానుడి కూడా ఈ రెండు పార్టీలకు వర్తిస్తుంది. ఎందుకంటే.. జాతీయ స్థాయిలో బీజేపీకి శత్రువు కాంగ్రెస్, రాష్ట్ర స్థాయిలో బీఆర్ఎస్ కు శత్రువు కాంగ్రెస్. ఈ సూత్రం ప్రకారం... బీజేపీ- బీఆర్ఎస్ లు రానున్న రోజుల్లో అంటే పార్లమెంట్ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ ను గద్దె దింపే ప్రయత్నాలు చేసే అవకాశం లేకపోలేదు. ఈ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీనే అటు బీఆర్ఎస్,బీజేపీ ఎమ్మెల్యేలను చేర్చుకుని కౌంటర్ ఎటాక్ చేస్తుందా... లేక కమలం, గులాబీ పార్టీలు కలిసి తెలంగాణలో కాంగ్రెస్ కు చెక్ పెడతాయా అన్నది మాత్రం వేచిచూడాల్సిందే. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఈనెల 22 నుంచి మే 10 వరకు రాష్ట్రవ్యాప్తంగా బస్సు యాత్ర నిర్వహించ నున్నారు. కెసిఆర్ బస్సు యాత్రకు అనుమతి కోసం ఈసీకి దరఖాస్తు చేసుకున్నారు. బస్సుయాత్రలో పదేళ్ల బిఆర్ఎస్ హయాంలో రాష్ట్రంలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల లబ్దిని వివరించేందుకు సిద్ధమైంది. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని పదేళ్ల తమ పాలనలో తీసుకున్న చర్యలను వివరిస్తూ, ప్రజల్లోకి వెళ్లేలా ప్రచార కార్యక్రమాలను బిఆర్ఎస్ సిద్ధం చేస్తోంది. ప్రజల్ని మళ్లీ ఉద్యమ స్థాయిలో సిద్ధం చేయాలని కేసీఆర్ పట్టుదలగా ఉన్నారు.

మళ్లీ ఉద్యమ కేసీఆర్ ను చూపిస్తానని కేసీఆర్ ప్రకటన కూడా చేశారు. కేసీఆర్ బస్సు యాత్ర ద్వారా ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో మిగిలిన పార్టీల అధినేతలు పాల్గొన్నట్లే బహిరంగసభలు, రోడ్డుషోలు, ర్యాలీల్లో కేసీయార్ కూడా పాల్గొనటం సహజమే. ఎన్నికల ప్రచారం అని కాకుండా ఎండిన పంటలను చూసేందుకు పొలాల్లోకి వెళుతున్నారు. ఎక్కడ కనబడితే అక్కడ రైతులతో రోడ్లపైన, పొలాల్లోకి వెళ్ళి మరీ మాట్లాడుతున్నారు. నామినేషన్లు మొదలైన తర్వాత అంటే 22వ తేదీనుండి ఉదయం 11 గంటల వరకు పొలంబాటతో బిజీగా ఉండబోతున్నారు. మధ్యాహ్నం విశ్రాంతి తీసుకుని సాయంత్రం ఒక్కో పార్లమెంటు నియోజకవర్గంలో రెండు లేదా మూడు చోట్ల రోడ్డుషోలు, కార్నర్ మీటింగుల్లో పాల్గొనబోతున్నారు. ఖమ్మం, మహబూబ్ నగర్ వరంగల్లో నియోజకవర్గాల్లో భారీ బహిరంగసభల్లో పాల్గొనబోతున్నారు.ఇక ముఖ్యమంత్రిగా పదవి చేపట్టిన తర్వాత ఆయనను కలవడం కష్టంగా ఉండేదని అప్పట్లో మంత్రులు, ఎమ్మెల్యేలు అసంతృప్తి వ్యక్తం చేసేవారు. మంత్రులు, ఎంఎల్ఏల పరిస్థితే ఇలాగుంటే ఇక మామూలు జనాలను పట్టించుకున్న పాపానపోలేదు. తాను జనాలను కలవదలుచుకున్నపుడు మాత్రమే కేసీయార్ పర్యటనలు చేసేవారు. అంతేకాని జనాల సమస్యలను దృష్టిలో పెట్టుకుని పర్యటించింది చాలా తక్కువ. విపత్తుల సమయంలో కూడా పార్టీ వర్కింగ్ ప్రెసిడింట్, మాజీమంత్రులు కేటీయార్, హరీష్ రావులే పరామర్శించేవారు. వరంగల్, ఖమ్మం జిల్లాల్లో పత్తిరైతులు గిట్టబాటు ధరలకోసం ఆందోళనచేస్తే ఎవరూ పట్టించుకోలేదు. కామారెడ్డి మున్సిపల్ మాస్టర్ ప్లాన్ సహా అనేక అంశాల్లో ప్రజల ఆందోళనలను ఎప్పుడూ పట్టించుకోలేదు. అయితే ప్రతిపక్షంలోకి వెళ్లడంతో కేసీఆర్ ఇప్పుడు ప్రజల కోసం బయలుదేరుతున్నారు. బహింగసభల వల్ల ప్రయోజనం ఉండదని నేరుగా ప్రజల్ని కలవాలని అనుకుంటున్నారు. పార్లమెంటు ఎన్నికల్లో గనుక ఆశించిన ఫలితాలు రాకపోతే పార్టీ పరిస్థితి ఎలాగుంటుందో ఎవరు చెప్పలేకపోతున్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితిని చూస్తుంటే బీఆర్ఎస్ అభ్యర్థులను జనాలు పట్టించుకుంటున్నట్లు లేదు. పోటీ ప్రధానంగా కాంగ్రెస్-బీజేపీ మధ్యే అనే ప్రచారం పెరిగిపోతోంది. బీఆర్ఎస్ అభ్యర్ధులు కూడా ప్రచారంకూడా అంతంతమాత్రంగానే సాగుతోంది. క్యాడర్ సహకారం లేకపోవడంతో అభ్యర్థులు నిమిత్త మాత్రులుగా మగిలిపోతున్నారు. ఇప్పుడు కేసీఆర్ మళ్లీ తన మాటలతో పార్టీని కాపాడుకునేందుకు రంగంలోకి దిగుతున్నా ఆదరణ వస్తుందా అన్నది అనుమానమే

# కాకాణి లాంటి వారితో పరువు పోయింది

మొదటిపేజీ తరువాయి..ఆందోళన వ్యక్తం చేశారు. వైసీపీ వాళ్లు చెరువులు, గుట్టలు, కొండలు ఏదీ వదల్లేదని మండిపడ్డారు. సిలికాలో రూ.4500కోట్లు, క్వార్ట్జ్‌లో రూ.4000 కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పోరాడి బక్కచిక్కిపోయారని.. అక్రమ సొమ్ముతో కాకాణి బలిసి పోయారని విమర్శించారు. ఎన్నికల్లో వైసీపీ నేతలు ఓటుకి రూ.10వేలు ఇవ్వడానికి వస్తున్నారని ఆరోపించారు. సోమిరెడ్డి పట్టువదలని విక్రమార్కుడిలా మళ్లీ మీ ముందుకు వచ్చారని చెప్పారు. సోమిరెడ్డిని గెలిపించి వైసీపీ దుర్మార్గపు పాలనను పాతిపెడతారా? లేదా? అని ప్రశ్నించారు. పలు సర్వేలు కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఈ ఎన్నికల్లో ఓడిపోవడం ఖాయమని చెప్పాయన్నారు. కాకాణికి ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. సోమిరెడ్డి ఈ ఎన్నికల్లో గెలవడం ఖాయమని చంద్రబాబు జోస్యం చెప్పారు. జగన్ పాలనలో కుంభకోణాలు తప్ప ఏమీ లేదని తెదేపా అధినేత చంద్రబాబు విమర్శించారు. ఐదుగురు అవినీతి పరులు రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని ధ్వజమెత్తారు. జగన్, విజయసాయి, పెద్దిరెడ్డి, సజ్జల, సుబ్బారెడ్డి దోచుకుంటుంటే ఆరో వ్యక్తి కాకాణి దోపిడీ యథేచ్ఛగా జరుగుతోందన్నారు. ఎండల బాదుడు కంటే వైకాపా బాదుడే ఎక్కువ. రాజకీయ వేడి ముందు వేసవి వేడి కొట్టుకుపోతోంది. మే 13న వైకాపా మాడి మసై పోతుంది. రాష్ట్రంలో ఆ పార్టీ గెలిచే పరిస్థితి లేదు. అహంకార ప్రభుత్వం కూలిపోవాలి. కేజీఎఫ్ -1, కేజీఎఫ్-2 చూడాలంటే కోలార్ పోవాలి. కేజీఎఫ్-3 చూడాలంటే సర్వేపల్లికి రావాలి. కాకాణి దోచిన వనరులే ఆయన్ను రాజకీయ సమాధి చేస్తాయి. మైనింగ్ మాఫియాతో కొండలు, గుట్టలు ఏమీ మిగల్లేదు. క్వార్ట్జ్‌లో రూ.4,500 కోట్ల కుంభకోణం జరిగింది. విద్యాశాఖకు జగన్ తెగులు పట్టించారు. విద్యావ్యవస్థ భ్రష్టుపట్టే పరిస్థితి నెలకొంది. రాష్ట్రంలో క్లాస్ వార్ కాదు.. క్యాష్ వార్ నడుస్తోంది. రాష్ట్రంలో డబ్బంతా తాడేపల్లి ప్యాలెస్‌కు వెళ్తోంది. రూ.కోట్లు ఖర్చు పెట్టి జగన్ ఊరికో ప్యాలెస్ నిర్మించుకున్నారు. తెదేపా వచ్చాక పేదలకు ఉచితంగా టిడ్కో ఇళ్లు ఇస్తాం. వాలంటీర్లు ఎన్నికల్లో భాగస్వామ్యం కావొద్దని ఈసీ చెప్పింది. సచివాలయ సిబ్బందితో పింఛన్లు పంపిణీ చేయవచ్చు.. అలా చేయకుండా వృద్ధులను ఎండలో తిప్పి ఇబ్బంది పెట్టారు. పెంచిన పింఛన్లు ఏప్రిల్ నుంచి ఇంటి వద్దే ఇస్తాం. దివ్యాంగులకు నెలకు రూ.6వేలు పింఛను ఇస్తాం. గొడ్డలి వేటు, కోడికత్తి, గులకరాయి డ్రామాలు ఆడుతున్నారు. గులకరాయి వేయించి హత్యాయత్నం చేశానని చెబుతున్నారు. చెప్పిన అబద్ధం చెప్పకుండా మళ్లీ మళ్లీ చెబుతున్నారని చంద్రబాబు ధ్వజమెత్తారు.

# నన్ను ఎదుర్కోలేక..బాబు భయపడుతున్నాడు

అనకాపల్లి,ఏప్రిల్20(అక్షరంన్యూస్)



ప్రజలకు మంచి చేసి తాను ఒక్కడినే ఎన్నికలకు వస్తుంటే 75 ఏళ్ల వయసులో పది మందిని పోగేసుకుని ఎందుకు వస్తున్నావని చంద్రబాబును సీఎం వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి ప్రశ్నించారు. సింగిల్‌గా వస్తున్న తనను ఎదుర్కొనేందుకు బాబుకు ఎందుకు భయమో చెప్పాలన్నారు. ఒక్కే ఒక్కడిని ఎదుర్కొనేందుకు నక్కలన్నీ కలిసి వస్తున్నాయన్నారు. తాను బచ్చా అయితే తన చేతిలో చిత్తుచిత్తుగా ఓడిపోయి కేవలం 23 మంది ఎమ్మెల్యేలను గెలిపించుకున్న నిన్ను ఏమనాలని చంద్రబాబును ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం జగన్ చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర 19వ రోజు అనకాపల్లి జిల్లాలో కొనసాగింది. యాత్రలో భాగంగా శనివారం చింతపాలెం వద్ద జరిగిన బహిరంగ సభలో సీఎం జగన్ మాట్లాడారు. అందరూ తన చుట్టూ బాణాలు పట్టుకుని నిలుచున్నారన్నారు. ఇంటింటికి జరిగిన మంచిని కొనసాగించాలని పెత్తందార్ల మీద యుద్ధం కొనసాగిం చడానికి వచ్చిన ప్రజా సైన్యమిది. మూడు వారాల్లో జరగబోతున్న ఈ ఎన్నికలు ఇంటింటి చరిత్రను నిర్ణయించే ఎన్నికలుగా గుర్తుండిపోతాయి. ఈ ఎన్నికలు పేదలు, రైతులు, పిల్లలు, అక్క,చె÷-లలెమ్మలు, అవ్వాతాతలు, పేద సామాజికవర్గాల వారి ఐదేళ్ల భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలు. మంచి చేసి మనకు, మోసాలు, కుట్రలతో వచ్చే వారికి మధ్య ఈ ఎన్నికలు జరుగుతున్నాయి. ప్రతి ఇంటికి మంచి చేసి మనం, ప్రతి వర్గానికి మోసం చేసి వారు ఎన్నికల కోసం మళ్లీ భ్రమలు కల్పిస్తున్నారు. మళ్లీ మోసానికి దిగుతున్న ఈ అన్యాయస్తులను ఓడించేందుకు సిద్ధం కావాలి. జగన్‌ను ఓడించాలని వారు, పేదలను గెలిపించాలనే మా మధ్య జరిగే 2024 ఎన్నికలు చరిత్రలో నిలిచిపోతాయి మన ఈ సిద్ధం సభలు చూసి ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు, బస్సులు పరిగెడుతున్నాయి. ఉక్రోశం, కడుపు మంటతో చంద్రబాబు తన మీద రాళు వేయమంటున్నాడు. నా మీద యుద్ధం చేయమంటున్నాడు. ఇది చంద్రబాబు, దత్తపుత్రుడు వాళ్ల వదినమ్మల ఎజెండా. రాష్ట్రాన్ని దోచుకోవడానికి, దోచుకున్నది దాచుకోవడానికి వాళ్లకు అధికారం కావాలట. ఈ మధ్య బాబు జగన్ ఒక బచ్చా అంటున్నాడు. కృష్ణుడిని బచ్చా అనుకున్న కంసుడు, పూతన రాముడిని బచ్చా అనుకున్న మారీచుడు లాంటి వాళ్లకు బచ్చాల్లాగే కనిపిస్తారు' అని సీఎం జగన్ అన్నారు.

ఈ ఎన్నికలు పేదలు, రైతులు, పిల్లలు, అక్కచెల్లెమ్మలు, అవ్వా తాతల, పేద సామాజికవర్గాల వారి ఐదేళ్ల భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలు. మంచి చేసే మనకు.. మోసాలు, కుట్రలతో వచ్చే వారికి ఈ ఎన్నికలు జరుగుతున్నాయి. ఇంటింటికీ చేసిన అభివృద్ధిని, మంచిని చెప్పి మీ బిడ్డ ఓట్లు అడుగుతున్నాడు. ఎక్కడా అవినీతికి తావు లేకుండా ఐదేళ్ల కాలంలో రూ.2.70 లక్షల కోట్లు సంక్షేమ పథకాల రూపంలో అందించాం. నాడు నేడుతో ప్రభుత్వ స్కూళ్ల రూపురేఖలు మార్చాం. వసతి దీవెన, విద్యా దీవెన, రీయింబర్స్ మెంట్ ద్వారా పేద విద్యార్థులకు చేయూత అందించాం. స్వయం ఉపాధి ప్రోత్సహిస్తూ రైతన్నలకు రైతు భరోసా, నేతన్నలకు నేతన్న నేస్తం, మత్స్యకార భరోసా వంటి పథకాలు అమలు చేశాం. గత ప్రభుత్వంలో ఎన్నడూ ఇలాంటి పథకాలు లేవు. మంచి చేసే ప్రభుత్వాన్ని అంతా ఆశీర్వదించాలి.' అని జగన్ పిలుపునిచ్చారు.తనను బచ్చా అన్న చంద్రబాబు కామెంట్స్ పై సీఎం జగన్ కౌంటర్ ఇచ్చారు. తాను బచ్చా అయితే తన చేతిలో చిత్తుగా ఓడిపోయి కేవలం 23 మంది ఎమ్మెల్యేలను గెలిపించుకున్న నిన్ను ఏమనాలి.? అంటూ నిలదీశారు. 'ఉక్రోశం, కడుపు మంటతో చంద్రబాబు నా మీద రాళ్లు వేయమంటు న్నాడు. రాష్టాన్ని దోచుకోవడానికి, దోచుకున్నది దాచుకోవడానికి వారికి అధికారం కావాలట. ఈ మధ్య నన్ను చంద్రబాబు బచ్చా అంటున్నారు. కృష్ణుడిని బచ్చా అనుకున్న కంసుడు, రాముడిని బచ్చా అనుకున్న మారీచుడు, సుబాహుడు, హనుమంతున్ని బచ్చా అనుకున్న రావణుడిలా నాకు కూటమి నేతలు కనిపిస్తున్నారు. విలన్లకు హీరోలు బచ్చాల్లానే కనిపిస్తారు. నువ్వు బచ్చా అంటున్న నేను ఒంటరిగానే ఎన్నికలకు వస్తున్నా. మరి నువ్వెందుకు పది మందితో వస్తున్నావు.?' అంటూ జగన్ నిలదీశారు.

# దిల్‌రాజును పక్కన పెట్టిన నక్కిన

**హాట్ టాపిక్‌గా మారిన తాజా ఘటనలు**



హైదరాబాద్,ఏప్రిల్20((అక్షరంన్యూస్)

రవితేజ కథానాయకుడిగా 'ధమాకా' లాంటి పెద్ద విజయాన్ని నమోదు చేసుకున్న దర్శకుడు నక్కిన త్రినాద రావు, ఇప్పుడు సందీప్ కిషన్ తో సినిమా చెయ్యడానికి సమాయత్తం అవుతున్నారు. ఈ సినిమా ఈనెల 23న అధికారికంగా ప్రారంభించాలని చిత్ర నిర్వాహకులు భావిస్తున్నారు అని తెలిసింది. 'ఊరు పేరు భైరవకోన' నిర్వాహకులు అయిన, ఏకె ఎంటర్ టైనమెంట్స్, రాజేష్ దండా మళ్ళీ సందీప్ కిషన్ తో ఈ సినిమా చేస్తూ ఉండటం విశేషం. ఇంతవరకు బాగానే వుంది, ఇందులో మరి దిల్ రాజు కి ఎందుకు కోపం అని అనుకుంటారేమో? నక్కిన త్రినాథ రావు తన 'ధమాకా' విజయం తరువాత నిర్మాత దిల్ రాజు కి సినిమా చెయ్యాలని అడ్వాన్స్ తీసుకున్నారు అని తెలిసింది. అయితే కథానాయకుడు ఎవరూ దొరకకపోవడంతో ఆ సినిమా అలా వాయిదా పడుతూ వస్తోంది. దిల్ రాజు తో సినిమా చేసిన తరువాత, నక్కిన తన తరువాత సినిమా చేసుకోవాలి. కానీ ఇప్పుడు దిల్ రాజుతో సినిమా చెయ్యకుండానే సందీప్ కిషన్ తో, ఏకె ఎంటర్ టైన్మెంట్స్ కి చేస్తున్నారు. అయితే దిల్ రాజు ఇప్పుడు సైలెంట్ గా ఊరుకుంటారా, లేక ఏదైనా అడ్డుపుల్ల వేస్తారా అని పరిశ్రమలో ఒక టాక్ నడుస్తోంది. ఇదే దిల్ రాజు దర్శకుడు పరశురామ్ పెట్ల, విజయ్ దేవరకొండ తో సినిమా అధికారికంగా ప్రకటించినప్పుడు అగ్ర నిర్మాత అల్లు అరవింద్ తనతో చెప్పకుండా దర్శకుడు పరశురామ్ దిల్ రాజు తో సినిమా చెయ్యడం వలన, అప్పుడు దిల్ రాజు, పరశురామ్ పై అరవింద్ ÷ర్ అయిన విషయం అందరికీ తెలిసిన విషయమే. మరి ఇప్పుడు దిల్ రాజు నక్కిన త్రినాథ రావు కి అడ్డుపుల్ల వెయ్యకుండా వుంటారా అని టాక్ నడుస్తోంది. ఈనెల 23న ముహూర్తం పెట్టుకున్నారు అని తెలిసింది, కానీ దిల్ రాజు ఇంతవరకు ఒకే చెప్పలేదని ఇంకో టాక్ నడుస్తోంది. నక్కిన త్రినాథ రావు ఒక పక్క దిల్ రాజుని ఒప్పించవచ్చు అని, ఇంకో పక్క ఏకె ఎంటర్ టైనమెంట్స్ అధినేత అనిల్ సుంకర కూడా దిల్ రాజు తో మాట్లాడుతారు అని ఇలా వినిపిస్తోంది, కానీ దిల్ రాజు ఒప్పుకున్నట్టు లేదు అని అంటున్నారు. ఇదిలా ఉంటే ఇదే కథని రచయితే బెజవాడ ప్రసన్న కుమార్ చిరంజీవి కుమార్తె సుష్మితకి వినిపిస్తే అప్పట్లో చిరంజీవితో సినిమా చెయ్యాలని ఆమె ఈ కథని తీసుకున్నారు. ఆ సినిమా ఎందుకో కార్యరూపం దాల్చలేదు, కానీ సుష్మిత ఈ కథని మళ్ళీ ప్రసన్నకుమార్ కి ఇచ్చేశారా, లేక ఇక్కడ కథ కూడా అనధికారికంగా తీసేసుకున్నారా? అని ఇంకో టాక్. ఏమైనా నక్కిన, సందీప్ కిషన్ సినిమాపై చాలా క్లారిటీలు రావాల్సి వుంది అని పరిశ్రమలో టాక్ నడుస్తోంది.

# నా ప్లేస్‌లో దీపిక చేరింది

**ఆమె ఎప్పుడూ కృతజ్ఞతగా ఉండాలి: కరీనాకపూర్**





హైదరాబాద్,ఏప్రిల్20((అక్షరంన్యూస్) :

బాలీవుడ్ నటి కరీనా కపూర్ దీపిక పడుకొణెపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గతంలో తానొక ప్రాజెక్ట్ వదులుకున్నానని, ఆ అవకాశం దీపికను వరించిందని ఆమె అన్నారు. కాబట్టి దీపిక తనకు కృతజ్ఞతలు చెప్పాలని నవ్వుతూ అన్నారు. ఇంతకీ ఆ సినిమా ఏంటి అన్నది తాజా ఇంటర్వ్యూలో చెప్పారామె. బాలీవుడ్ ప్రముఖ దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ రూపొందించిన 'రామ్ లీలా' . రణ్‌వీర్ సింగ్, దీపికా పడుకొణె ముఖ్య పాత్రధారులు. ఈ సినిమా షూట్‌లోనే వీరిద్దరూ ప్రేమలో పడ్డారు. ఇదిలా ఉండగా, 'రామ్‌లీలా' హీరోయిన్‌గా మొదట అవకాశం తనకే వచ్చిందని తాజాగా కరీనా కపూర్ తెలిపారు. 'నేను విధిరాతను నమ్ముతుంటా. మనకు ఏదైతే రాసి పెట్టి ఉంటుందో తప్పకుండా అది జరిగి తీరుతుంది. అన్నీ అందరికీ రాసి ఉండవు. ఆ సినిమా అవకాశం వచ్చినప్పుడు అనుకోని కారణాలతో దానిని అంగీకరించలేదు. దాంతో ఆ అవకాశం దీపికను వరించింది. అలా, రణ్‌వీర్‌తో ఆమె తొలిసారి వర్క్ చేశారు. వాళ్లిద్దరి రిలేషన్‌కు పరోక్షంగా నేనే కారణం. కాబట్టి వాళ్లిద్దరూ నాకు కృతజ్ఞతలు చెప్పాలి' అని కరీనా చమత్కరించారు. అలాగే గతంలో వదులుకున్న కొన్ని చిత్రాల గురించి కూడా ఆమె మాట్లాడారు. 'కల్ హో నా హో'లో హీరోయిన్‌గా ఛాన్స్ వచ్చినప్పటికీ చేయలేదని అన్నారు. ఒకవేళ ఆ సినిమా చేసి ఉంటే సైఫ్ అలీఖాన్‌తో తన బంధం ఎప్పుడో మొదలయ్యేదని అన్నారు. జీవితంలో ఎప్పటికీ సంజయ్ లీలా భన్సాలీ మూవీలో యాక్ట్ చేయనని గతంలో ఓ సందర్భంలో కరీనాకపూర్ చెప్పిన విషయం తెలిపిన సంగతి తెలిసిందే! 'దేవదాస్' చిత్రంలో ఆఫర్ ఇచ్చినట్టే ఇచ్చి లాగేసుకున్నారని, అది తననెంతో బాధించిందన్నారు. 'దేవదాస్' (2002) హీరోయిన్ పాత్రకు సంజయ్ లీలా భన్సాలీ మొదట నన్నే ఎంచుకున్నారు. స్క్రీన్ టెస్ట్ చేసి కాస్త అడ్వాన్స్ కూడా ఇచ్చారు. ÷నైల్‌గా నా స్థానం వేరే నటిని తీసుకున్నారు. కెరీర్ బిగినింగ్‌లోనే ఇలా జరగడం నన్నెంతో బాధించింది. ఒకవేళ నాకు వర్క్ లేకపోయినా.. ఆయన సినిమాలో మాత్రం నటించను' అని అన్నారు. అప్పట్లో ఈ వ్యాఖ్యలు బీటౌన్‌లో చర్చకు దారి తీశాయి. తాజాగా 'క్రూ' సినిమాతో విజయం అందుకున్నారు కరీనా. ప్రస్తుతం 'సింగం అగైన్' కోసం వర్క్ చేస్తున్నారు. రోహిత్ శెట్టి తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో ఆమె అజయ్ దేవ్‌గణ్‌కు సరసన నటిస్తున్నారు. ఆమె త్వరలో దక్షిణాది చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ ఇవ్వనున్నారని టాక్ నడుస్తోంది.

# రీ ఎంట్రీ కోసం తహతహ..



హైదరాబాద్,ఏప్రిల్20((అక్షరంన్యూస్)

హీరోయిన్ తమన్నాని ఫ్యాన్స్ మిల్కీ బ్యూటీ అంటూ అభిమానంతో పిలుచుకుంటారు. తమన్నా మాదిరిగా మిల్కీ స్కిన్ టోన్ తో ఆకట్టుకునే విధంగా ఉన్న మెహ్రీన్ కి కెరీర్ ఆరంభంలో జూనియర్ మిల్కీ బ్యూటీ అనే పేరును కొందరు పెట్టారు. తమన్నా మాదిరిగా మెహ్రీన్ కెరీర్ లో ఆశించిన స్థాయిలో సక్సెస్ అవ్వలేక పోయింది.ఇండస్ట్రీలో అడుగు పెట్టి చాలా కాలం అయినా కూడా ఇంకా ఆఫర్ల కోసం, హిట్ కోసం ఎదురు చూస్తూనే ఉన్న మెహ్రీన్ సోషల్ మీడియాలో మాత్రం స్టార్ హీరోయిన్స్ రేంజ్ లో అందాల ఆరబోత చేస్తూ అదుర్స్ అనిపించుకుంటూ ఉంటుంది. తాజాగా మరోసారి మెహ్రీన్ చూపు తిప్పుకోనివ్వని విధంగా షో చేసింది.విభిన్నమైన డిజైనర్ డ్రెస్ లో క్లీవేజ్ షో చేస్తూ థైస్ అందాన్ని చూపించిన ముద్దుగుమ్మ మెహ్రీన్ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఇంతటి అందగత్తెకు ఎందుకు టాలీవుడ్ లో కానీ ఇతర భాషల్లో కానీ ఆఫర్లు రావడం లేదు అంటూ కొందరు నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఈ ఫోటోకు నేను కూడా ఈ ఫోటోను చూస్తూ ఉండి పోతున్నాను. స్క్రోలింగ్ చేయకుండా అలాగే చూస్తున్నాను అన్నట్లుగా మెహ్రీన్ ఈ ఫోటోకు కామెంట్ పెట్టింది. సోషల్ మీడియాలో అందరి దృష్టిని ఆకర్షిస్తున్న మెహ్రీన్ ఈ ఫోటోలతో ఆఫర్లు దక్కించుకోవడం ఖాయం అనిపిస్తుంది.

# చిత్రోదయం

# డిఫరెంట్ కోసం చేసిన ప్రయత్నం

## ఓ మైడియర్ దొంగా రివ్యూ




హైదరాబాద్,ఏప్రిల్20అక్షరంన్యూస్)

ఓటీటీ ఆడియన్స్‌ను టార్గె చేసుకుని ఇటీవల కొన్ని సినిమాలు రూపొందుతున్నాయి. ఆ జాబితాలోని 'మై డియర్ దొంగ' విడుదలైంది. అభినవ్ గోమఠం , షాలిని కొండెపూడి ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన ఈ సినిమా ప్రముఖ తెలుగు ఓటీటీ 'ఆహా' లో స్ట్రీమింగ్ అవుతోంది. ఓ డేటింగ్ యాప్‌నకు కాపీ రైటర్‌గా పనిచేసే సుజాత (షాలిని), డాక్టర్ విశాల్ (నిఖిల్ గాజుల) ప్రేమికులు. తొలుత బాగానే ఉన్నా కొంతకాలం తర్వాత విశాల్‌లో మార్పు వచ్చిందని సుజాత భావిస్తుంది. డ్యాన్స్ క్లాస్, యోగా శిక్షణ.. ఇలా ఎక్కడికి పిలిచినా బిజీ అని చెబుతున్నాడంటూ ఫీలైపోతుంటుంది. ఈ క్రమంలోనే సురేశ్ (అభినవ్ గోమఠం) ఆమె ఫ్లాట్‌లో చోరీ చేసేందుకు వెళ్తాడు. అదే సమయానికి షాలిని బర్త్‌డే సెలబ్రేషన్ చేసేందుకు స్నేహితులు బుజ్జి (దివ్య శ్రీపాద), వరుణ్ (శశాంక్ మండూరి), విశాల్ ఆమె ఇంటి వస్తారు. అప్పటికే సురేశ్‌తో కాసేపు మాట్లాడిన సుజాత.. అతడిని తన చిన్ననాటి స్నేహితుడిగా వారికి పరిచయం చేస్తుంది. సురేశ్.. సుజాత ఇంట్లో ఏ వస్తువు చోరీ చేశాడు? అసలు.. దొంగ అని తెలిసినా సుజాత.. సురేశ్‌తో ఎందుకు పరిచయం పెంచుకుంది? వారి కుటుంబ నేపథ్యాలేంటి? విశాల్ పోలీసుస్టేషన్‌కు వెళ్లడానికి కారణమేంటి? అనేది సినిమా కథ. ఓ హీరోయిన్.. ఇద్దరు హీరోలు.. ప్రేమ.. చివరికి ఎవరో ఒకరు ఫీలవడం.. ఈ టెంప్లేట్ ఎన్నో సినిమాల్లో చూసేందే. ఇది ఆ ఫార్మాట్‌లో సాగే స్టోరీనే. కానీ, కామెడీ ప్రధానంగా తీర్చిదిద్దడంతో ప్రత్యేకంగా నిలిచింది. ఒకట్రెండు సన్నివేశాలు మినహా సినిమా ఆద్యంతం నవ్వులు పూయిస్తుంది. లగ్జరీ అవసరం లేదు.. చిన్న చిన్న ఆనందాలే జీవితం అనుకునే యువతి సుజాత కథ ఇది. ఆమె ప్రేమ కథలను నేరుగా చెప్పకుండా.. ఓ హోటల్‌లో వెయిటర్‌కు సుజాత తన బ్యాక్ స్టోరీలను తానే వివరించడం ఆసక్తి కలిగిస్తుంది. ఈ సినిమా కథను తానే స్వయంగా రాయడం విశేషం. ఆమె చేసే ఉద్యోగ ప్రస్తావన, స్నేహితులు, ప్రేమికుడు విశాల్ పరిచయ సన్నివేశాలు నెమ్మదిగా సాగినా.. సుజాత ఫ్లాట్‌లోకి సురేశ్ ప్రవేశించడం నుంచి కథలో వేగం పుంజుకుంటుంది. అభినవ్ తనదైన మార్క్ హావభావాలతో అలరించారు. తమ కుటుంబాల గురించి సుజాత, సురేశ్ ఒకరికొకరు వివరించే తీరు కన్‌ఫ్యూజ్ క్రియేట్ చేస్తుంది. ఆ ఎమోషనల్ సీన్స్‌ను ఇంకా బలంగా చూపించి ఉంటే బాగుండేది. సుజాత పుట్టిన రోజు ఇతివృత్తంగా రాసిన సీన్స్ కడుపుబ్బా నవ్విస్తాయి. సర్‌ప్రైజ్ చేసేందుకు ఇంటికొచ్చిన బుజ్జి, వరుణ్, విశాల్‌లకు సుజాత.. సురేశ్‌ను తన ఫ్రెండ్‌గా పరిచయం చేయడం, మెకానికల్ ఇంజినీర్‌గా సురేశ్ వారిని నమ్మించేందుకు ప్రయత్నించడం చూస్తే నవ్వాగదు . సురేశ్ గురించి అసలు విషయం తెలుసుకున్న విశాల్ ఏం చేశాడనేది సెకండాఫ్‌లో ప్రధానాంశం. సురేశ్‌ను ఇరికించాలని ప్రయత్నించి తాను పోలీసుకు చిక్కడం, అందుకు సుజాత ÷ర్ అవ్వడం.. ఇలా ప్రతి ఎపిసోడ్‌ను ప్రేక్షకుడిని నవ్వించాలనే లక్ష్యంతోనే రూపొందించారు. ప్రీ క్లైమాక్స్ సీన్స్‌ను ఎమోషనల్‌గా రూపొందించినా ÷-లక్లైమాక్స్‌ను కామెడీ ట్రాక్‌లోనే పెట్టారు.

# విక్రమార్కుడు సీక్వెల్‌కు రంగం సిద్ధం

హైదరాబాద్,ఏప్రిల్20(అక్షరంన్యూస్) :

తెలుగులో 'విక్రమార్కుడు 2', హిందీలో 'రౌడీ రాథోడ్ 2' సినిమాల కోసం కథ సిద్ధమైంది. ఆర్టిస్టల ఎంపిక పూర్తి కాగానే సినిమాకు సంబంధించి అప్‌డేట్ వస్తుంది' అని అన్నారు నిర్మాత కె.కె.రాధా మోహన్ అన్నారు. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ పతాకంపై వరుసగా సినిమాలు నిర్మిస్తున్న ఆయన హిందీలో చేసిన తొలి చిత్రం 'రుస్లాన్'. ఆయుష్‌శర్మ కథానాయకుడు. సుశ్రీ మిశ్రా కథానాయిక. జగపతిబాబు కీలక పాత్ర పోషిస్తున్నారు. కరణ్.బి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ నెల 26న ప్రేక్షకుల ముందుకొస్తోందీ సినిమా. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రచయిత విజయేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 'ఈ సినిమా టీజర్‌ని చాలాసార్లు చూశా. చూసిన ప్రతిసారీ కొత్త కోణం కనిపిస్తోంది. సల్మాన్‌ఖాన్‌తో సినిమా జరుగుతున్నప్పుడు సెట్లో ఆయుష్‌ని చూశా. దర్శకత్వ శాఖలో పనిచే?సవారు. అప్పుడే ఓ హీరోలా కనిపించాడు. ఇందులో బాగా నటించాడు. రాధా మోహన్ తపన ఉన్న నిర్మాత. ఈ సినిమాని అద్భుతంగా నిర్మించారు. జగపతిబాబు ఇందులో కనిపించిన విధానం మరింత ప్రత్యేకం' అన్నారు. నిర్మాత కె.కె.రాధామోహన మాట్లాడుతూ 'భావోద్వేగాలు, యాక్షన్, చక్కని సంభాషణలు, అందమైన విజువల్స్ గొప్ప అనుభూతిని పంచేలా చిత్రాన్ని తీశాం. హిందీలో నా రెండో చిత్రం కోసం రచయిత విజయేంద్రప్రసాద్ కథ సిద్ధం చేశారు. అది తెలుగులో 'విక్రమార్కు డు2'గా, హిందీలో 'రౌడీరాథోడ్2'గా తెరకెక్కుతుంది. ఆయన సల్మాన్ ఖాన్ కోసం 'బజరంగి భాయ్‌జాన్2' కథని కూడా సిద్ధం చేసి, సల్మాన్‌ఖాన్‌కి వినిపించేందుకు సిద్ధంగా ఉన్నారు' అని అన్నారు.–



# తిరిగి మైదానంలోకి రొమారియా




హైదరాబాద్,ఏప్రిల్20((అక్షరంన్యూస్)

బ్రెజిల్ దిగ్గజ ఫుట్‌బాలర్, 1994 ఫిఫా ఫుట్‌బాల్ వరల్డ్ కప్ గెలిచిన జట్టులో సభ్యుడిగా ఉన్న రొమారియో 58 ఏండ్ల వయసులో రిటైర్మెంట్‌ను వెనక్కి తీసుకున్నాడు. బ్రెజిల్‌లోని అమెరికా ఆఫ్ రియో డి జెనీరో క్లబ్‌కు ఓనర్‌గా ఉన్న రొమారియో.. గత కొంతకాలంగా క్లబ్ వరుసగా పరాభవాలు ఎదుర్కొంటూ మనుగడే ప్రశ్నార్థకమవుతున్న నేపథ్యంలో స్వయంగా ఆయనే తిరిగి మైదానంలో దిగేందుకు నడుము బిగించాడు. 2008లో రిటైర్మెంట్ ప్రకటించిన ఈ మాజీ స్ట్రయికర్.. 16 ఏండ్ల తర్వాత తన క్లబ్ తరఫున ప్లేయర్‌గా నమోదు చేయించుకున్నట్టు ఇన్‌స్టాగ్రామ్ ద్వారా వెల్లడించాడు. రొమారియో కొడుకు రొమరిన్హో కూడా అదే జట్టులో ఫార్వర్డ్‌గా ఆడుతున్నాడు. త్వరలో తండ్రీకొడుకులిద్దరూ కలిసి ఆడనుండటం విశేషం

# రంగు మారింది..మరి ఆర్సీబి దశ మారుతుందా..

హైదరాబాద్,ఏప్రిల్20((అక్షరంన్యూస్)



ఐపీఎల్ 2024 సీజన్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ప్రదర్శన చాలా దారుణంగా ఉన్న విషయం తెలిసిందే. ఆర్సీబీ ఈ సీజన్ లో ఇప్పటి వరకు ఆడిన 7 మ్యాచ్ లలో కేవలం 1 మ్యాచ్‌లో మాత్రమే గెలిచి 6 మ్యాచ్ లలో ఓటమిపాలైంది. దీనితో ప్రస్తుతం బెంగళూరు జట్టు 2 పాయింట్లతో పాయింట్ల పట్టికలో చివరి స్థానంలో ఉంది. వరుస పరాజయాలతో విసిగిపోయిన ఆర్సీబీ ఏప్రిల్ 21న ఈడెన్ గార్డెన్స్ స్టేడియంలో కోల్కతా నైట్ రైడర్స్ తో డూ ఆర్ డై మ్యాచ్ ఆడనుంది .ఇకపోతే ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా ఆర్‌సీబీ జట్టు 'గో గ్రీన్ డే' సంప్రదాయాన్ని కొనసాగించబోతోంది. ఇందులో భాగంగా కోల్కతాతో మ్యాచ్ లో ఆర్సీబీ జట్టు గ్రీన్ జెర్సీ ధరించి మైదానంలోకి దిగనుంది. ఈ విషయాన్ని ఆర్సీబీ ఫ్రాంచైజీ తన ట్విట్టర్ ఖాతా వేదికగా అభిమానులతో పంచుకుంది. ఈ సంప్రదాయం 2011 ఐపిఎల్ ఎడిషన్ నుండి, ఆర్సీబీ సీజన్ లోని ఒక మ్యాచ్ లో ఆకుపచ్చ జెర్సీని ధరిస్తుంది. 'క్లీన్ అండ్ గ్రీన్ ఎన్విరాన్మెంట్' గురించి క్రికెట్ ప్రేమికులకు అవగాహన కల్పించేందుకు ఈ గ్రీన్ జెర్సీని ధరించనుంది.ప్రతి ఏడాదిలాగే., ఈ ఏడాది కూడా ఆర్సీబీ జట్టు కోల్కతాలో కోల్కతాతో జరుగుతున్న మ్యాచ్ లో ఆకుపచ్చ జెర్సీలో ఆడనుంది.

# 'ఇంపాక్ట్ ప్లేయర్'తో అంతా నష్టమే..

హైదరాబాద్,ఏప్రిల్20(అక్షరంన్యూస్) :

ఐపీఎల్‌లో గతేడాది ప్రవేశపెట్టిన 'ఇంపాక్ట్ ప్లేయర్' నిబంధన వల్ల భారత క్రికెట్ జట్టుకు నష్టమేనని టీమిండియా సారథి రోహిత్ శర్మ అన్నాడు. ఈ నిబంధన వల్ల శివమ్ దూబే, వాషింగ్టన్ సుందర్ వంటి భారత ఆల్‌రౌండర్లు బౌలింగ్ చేయలేకపోతున్నారని, వాళ్ల సత్తాకు ఇది అడ్డుకట్ట వేస్తుందని హిట్‌మ్యాన్ అభిప్రాయపడ్డాడు.'క్రికెట్ అనేది 11 మందితో ఆడాలి కానీ 12మందితో కాదు. నాకు ఈ రూల్ నచ్చలేదు. ప్రేక్షకులకు వినోదాన్ని అందించేందుకు ఇలా చేస్తున్నారు. ఈ రూల్ వల్ల భారత జట్టులో వాషింగ్టన్, దూబే వంటి ఆటగాళ్లు బౌలింగ్ చేయడం లేదు. టీమిండియాకు ఇది మంచిది కాదు' అని అన్నాడు. జూన్‌లో జరగాల్సి ఉన్న టీ20 వరల్డ్ కప్‌లో భాగంగా భారత జట్టు సెలక్షన్స్ కోసం రోహిత్.. హెడ్‌కోచ్ ద్రవిడ్, చీఫ్ సెలక్టర్ అగార్కర్ కలిసి సమావేశమయ్యారని వస్తున్న వార్తలను 'ఫేక్ న్యూస్' అని కొట్టిపారేశాడు.



# సన్‌రైజర్స్ ఊచకోత..

## 67 పరుగుల తేడాతో హైదరాబాద్ గెలుపు





హైదరాబాద్,ఏప్రిల్20((అక్షరంన్యూస్)

ఢిల్లీ ముందు భారీ టార్గెట్అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా ఢిల్లీ క్యాపిటల్స్ తో జరుగుతున్న మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు మరో భారీ స్కోర్ చేసింది. ఎస్ఆర్‌హెచ్ బ్యాటర్లు ఢిల్లీ బౌలర్ల పై విరుచుకుపడటంతో నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టాని 266 పరుగులు చేసింది. అయితే ఈ సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ మూడోసారి 250కి పైగా పరుగులు సాధించడం విశేశం.టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు ఓపెనర్లు ట్రావిస్ హెడ్ (89), అభిషేక్ శర్మ(46) మంచి ఆరంభం అంధించారు. ఢిల్లీ బౌలర్లును ఉతికారేస్తూ.. 6 ఓవర్లలోనే 125 రన్స్ సాధించారు. హెడ్ కేవలం 16 బంతుల్లోనే అర్ధ శతకం నమోదు చేశాడు. అభిషేక్ సైతం ధాటిగా ఆడుతూ 12 బంతుల్లో 46 పరుగులకు ఔటయ్యాడు.

ఇక ఆ తరువాత వచ్చిన షహ్‌బాజ్ అహ్మద్ (59)తో హాఫ్? సెంచరీ బాడాడు. ఒక నితీశ్ రెడ్డి(37), అబ్దుల్ సమద్ (13), హెన్రిచ్ క్లాసెన్ (15) ఆకట్టుకున్నారు.దీంతో ఎస్ఆర్‌హెచ్ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టాని 266 పరుగులు చేసింది. ఇక ఢిల్లీ బౌలర్లో కుల్దీప్ యాదవ్ తన స్పిన్ మాయాజాలంతో నాలుగు కీలక వికెట్లు పడగొట్టగా.. ముఖేష్ కుమార్, అక్షర్ పటేల్ చెరో వికెట్ దక్కించుకున్నారు. ఇక ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు 267 పరుగుల టార్గెట్ తో ఛేజింగ్ కు దిగనుంది.

ఢిల్లీ ఆలౌట్..

ఢిల్లీ అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా ఢిలీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఘన విజయం సాధించింది. ఢిల్లీ ముందు 267 పరుగుల టార్గెట్ సెట్ చేసిన హైదరాబాద్.. బౌలింగ్‌లోనే చెలరేగింది దీంతో ఢిల్లీని 199 పరుగులకే ఆలౌట్ చేసి ఈ హై స్కోరింగ్ మ్యాచ్‌లో 67 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ విజయంతో పాయింట్స్ టేబుల్‌లో నాల్గవ స్థానంలో ఉన్న సన్‌రైజర్స్ హైదరాబాద్ రెండో స్థానానికి చేరుకుంది.

ఢిల్లీ క్యాపిట్స్‌లో యంగ్ ప్లేయర్ జేక్ ఫ్రేజర్-మెక్‌గుర్క్ 65 పరుగులతో హాఫ్ సెంచరీతో చెలరేగి ఈ సీజన్‌లోనే ఫాస్టెస్ట్ 50 సాధించిన రికార్డ్ సృష్టించాడు. ఇక పృథ్వీ షా 5 బంత1ల్లోనే 16 పరుగులు చేసి ఔటయ్యాడు. అభిషేక్ పోరెల్ (42), కెప్టెన్ రిషబ్ పంత్ (44) ఆదుకునే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ఇక హైదరాబాద్ బౌటర్లలో టి నటరాజన్ నాలుగు వికెట్లు పడగొట్టగా.. నితీష్ కుమార్ రెడ్డి, మయాంక్ మార్కండే చెరో రెండు వికెట్లు తీసారు. ఇక, భువనేశ్వర్ కుమార్, వాషింగ్టన్ సుందర్ ఒక్కో వికెట్ దక్కించుకున్నారు.

# అభివృద్ధి పేరుతో నయావంచన

### ఉచిత రేషన్ ఇస్తూనే అభివృద్ధి జపం

### పదేళ్లలో తీవ్రంగా ఆర్తిక ఇబ్బందులు

న్యూఢిల్లీ,ఏప్రిల్20((అక్షరంన్యూస్)

వికసిత భారత్ లక్ష్యంగా పదేళ్లుగా మోడీ నేతృత్వంలోని బిజెపి పాలన సాగుతోంది. గత 20 ఏళ్ల కాలానికి పోలిస్తే దేశంలో అభివృద్ధి అన్నది ఎండమావి అన్న విమర్శలు ఉన్నాయి. కార్పోరేట్లకే బిజెపి అనుకూలం అన్న ప్రచారం కూడా బలంగా ఉంది. పేదల అభివృద్ధే దేశ అభివృద్ధి. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతోందంటే వారు బాగుపడ్డ దాఖలాలు కనబడాలి. 80 కోట్ల మందికి ఫ్రీ రేషన్‌తో ఆహార సమస్య తీరిందని పేర్కొనడంతోనే దేశం ఏ మేరకు అభివృద్ధి చెందిందో అర్థం చేసుకోవచ్చు. గ్రామీణ ప్రజల ఆర్థిక వికాసం సాధ్యం అవుతోందని చెప్పకుండా ఉంటే బాగుండేది. కోట్లాది మంది రైతులకు నేరుగా నగదు బదిలీ చేస్తున్నామంటేనే వారికి తగిన గిట్టుబాటు ధరలు, వ్యవసాయ పనిముట్లు అందడం లేదని అర్థం చేసుకోవాలి. ఇన్ని సమస్యలను చర్చించకుండా బడ్జెట్‌లో అంతా బాగుందని చెప్పడం ద్వారా భారత్ వెలిగిపోతోందని అంటే నమ్మడానికి ప్రజలు సిద్దంగా లేరని గుర్తించాలి.

అయితే పాలకులు సామాన్యులు బతకడమెలా అన్నది ఆలోచించడం లేదు. సామాన్యుడు తనకుతానుగా బతకగలిగినప్పుడే నిజమైన అభివృద్ధికి గీటురాయిగా చూడాలి. వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి సాధించబోతుందని మోడీ సహా నేతలంతా పేర్కొనడం చూస్తే..దేశం మరో ఐదేళ్లపాటు వేచి చూడాలన్నమాట. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడ మే లక్ష్యంగా పనిచేస్తున్నామంటున్నారు. అప్పటికి వందేళ్ల స్వాతంత్ర్య భారతం అవుతుంది. గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం అని మోడీ చెప్పారు. అలాగే 80 కోట్ల మందికి ఉచిత రేషన్ అందిస్తున్నామని చెప్పారు. నిజానికి అభివృద్ధి జరిగివుంటే ఈ దుస్థితి ఎందుకని ప్రశ్నించుకోవాలి. ప్రజలు తిండిగింజలను కొనుక్కునే పరిస్థితిలో లేరని చెప్పకనే చెప్పారు. పేద మధ్య తరగతి ప్రజలకు సొంతింటి కాల ఎండమావిగా మారింది. పేదలు, మహిళలు, యువకులు, రైతులపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోవడం లేదు. అంతెందుకు జిఎస్టీ అన్నది ప్రజల రక్తామాంసాలను పీల్చి పిప్పి చేస్తోంది. జిఎస్టీ వసూళ్లు నెలకు లక్షా 40 వేల కోట్ల వసూళ్లను చూసి అభివృద్ధి అనుకుంటున్నారు. కానీ అదంతా ప్రజలను జలగల్లా పీల్చి వసూలు చేస్తున్న డబ్బుగా చూడడం లేదు. ప్రజలు స్వచ్ఛందంగా పన్నులు కట్టలేని దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు.

మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంస్కరణలు ఫలితాలిస్తాయని ఆశించారు. దేశ ప్రజలు భవిష్యత్‌పై ఆశతో ఉన్నారు. పేదలకు ఉచిత రేషన్ ఇస్తున్నామంటేనే..ప్రజల కొనుగోలు శక్తి లేకుండా పోయిందని గుర్తించడం లేదు. దాదాపు 80 కోట్ల మంది దీని వల్ల లబ్ది పొందారని గర్వంగా చెప్పుకోవడం సిగ్గుచేటు.. రైతులకు కనీస మద్దతు ధరలు అన్నవి రావడం లేదు. కానీ బియ్యం, ఉప్పు,పప్పుల ధరలు మాత్రం ఏటికేడు ఆకాశాన్ని అంటుతున్నాయి. అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం అని వివరించడం అందంగా మోసగించడం తప్ప మరోటి కాదు. దేశంలో ఎన్నో సమస్యలు పరిష్కరించడం వేరు..కానీ పేదలు, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వం అండలేకుండానే జీవించగలగాలి. కానీ ఈ పదేళ్లలో అలాంటి అవకాశాలు లేకుండా చేశాయి. సామాన్యులు ఇల్లు కొనుక్కునే పరిస్థితి లేదు. బ్యాంక్ వడ్డీ రేట్లు దారుణంగా ఉన్నాయి. భూములు, సిమెంట్, స్టీలు ధరలను అడ్డం పెట్టుకుని బిల్డర్లు దోపిడీ చేస్తున్నారు. హైదరాబాద్ లాంటి నగరంలో కోటిన్నర లేనిదే ఓ అపార్ట్‌మెంట్ రావడం లేదంటే ఇది అభివృద్ధి అవుతుందా.. లేక సామాన్యులకు ఇల్లు అందుబాటులో లేకపోవడమా అన్నది ఆలోచన చేయాలి. ఇందులో జిఎస్టీ పదినుంచి 12 లక్షలు, రిజస్ట్రేషన్‌కు ఓ పది లక్షలు కట్టాలంటే ఎంత భారం పడుతుందో ప్రభుత్వాలు ఆలోచించడం లేదు. బడ్జెట్ పద్దులు ప్రజలను ఆదుకునేలా ఉండాలి. అందమైన ఎసి గదుల్లో కూర్చుని ఆలోచిస్తే ఎన్నటికీ అంటే 2047 నాటికి కూడా ప్రజల బతుకులు బాగుపడవని గుర్తించాలి. సామాజిక న్యాయం కేవలం రాజకీయ నినాదంగా మాత్రమే ఉండేదని,కానీ, మేం దాన్ని అమలు చేసి చూపుతున్నాం. సామాజిక రుగ్మతగా మారిన వ్యవస్థీకృత అసమానతలను రూపుమాపుతున్నాం అన్న పదాలు వినడానికి బాగానే ఉంటాయి. గత పదేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థలో అనేక గుణాత్మక మార్పులు వచ్చాయని చంకలు గుద్దుకోవడంతో సరిపుచ్చితే మార్పు రాదు. పీఎం ఫసల్ బీమా యోజన కింద నాలుగు కోట్ల మంది రైతులకు పంట బీమా సాయం అందుతోందని బడ్జెట్‌లో చెప్పారు. నిజానికి దేశంలో ఎక్కడ ఎలాంటి పంటలు పండుతున్నాయి. వాటికి ఎంత ఖర్చవుతుంది. రైతులు ఏంకోరుకుంటున్నారన్న చర్చ చేయడం లేదు. వ్యవసాయ చట్టాలు ఎత్తేశాక వాటి గురించి చర్చించడం లేదు. పన్ను వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణల వల్ల ట్యాక్స్ చెల్లింపుదారుల సంఖ్య పెరిగింది. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం వల్ల పొదుపులు, పెట్టుబడులకు భద్రత ఏర్పడిందంటున్నారు. నిజానికి ఇదొక్కటే దేశాన్ని, ప్రజలను అగాధం లోకి నెట్టుతోందని ఎంత త్వరగా గుర్తిస్తే అంతమంచిది. ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చిందన్న మాటలు శుద్ధ అబద్ధం. ఆర్థిక వ్యవస్థ బలోపేతమై ప్రజలకు ఉపాధి లభించేలా ప్రజా ప్రయోజనాల కోసం అనేక కార్యక్రమాలు, పథకాలు రూపొందించాల్సి ఉంది. బ్యాంకులను సంస్కరించాల్సిన అవసరం ఉంది. అన్ని ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా బడ్జెట్‌ను రూపొందించడం జరిగిందన్న విషయంలో అబద్దాలను అందంగా చెప్పారు. 2014కు ముందు దేశం అనేక సవాళ్లను ఎదుర్కొందన్న ఆర్థిక మంత్రి.. ఇప్పుడు పరిస్థితులు చక్కబడ్డాయని చెప్పడం మోసం చేయడం తప్ప మరోటి కాదు.

## ఎన్నికల బాండ్లపై నిర్మల వ్యాఖల దుమారం

### సుప్రీం తీర్పునే అపహాస్యం చేస్తారా

### విమర్శలు గుప్పించిన కాంగ్రెస్

న్యూఢిల్లీ,ఏప్రిల్20(అక్షరంన్యూస్)

కేంద్రంలో భాజపా మళ్లీ అధికారంలోకి వస్తే.. ఎన్నికల బాండ్ల పథకాన్ని పునరుద్ధరిస్తామంటూ కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ఓ మీడియా సంస్థతో మాట్లాడుతూ అన్నారు. దీనిపై కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది. 'సుప్రీంకోర్టు రాజ్యాంగ విరుద్ధం అంటూ తీర్పు ఇచ్చిన ఎన్నికల బాండ్ల పథకాన్ని తాము తిరిగి అధికారంలోకి వస్తే.. మళ్లీ తీసుకువస్తామని కేంద్రమంత్రి సీతారామన్ ప్రకటించారు. 'పే పీఎం స్కామ్' కింద భాజపా రూ.4 లక్షల కోట్లు దోచుకున్న విషయం మనకు తెలిసిందే. మళ్లీ ఇప్పుడు ఆ దోపిడీని కొనసాగించాలనుకుంటున్నారు. ఈసారి ఎంత దోచుకుంటారో..? అందుకే ఈ ఎన్నికలు అత్యంత ముఖ్యమైనవి. అదృష్టవశాత్తూ ఈ అవినీతి దళం బయటకు వెళ్లిపోతుందని క్షేత్రస్థాయి నివేదికలు వెల్లడిస్తున్నాయి' అని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ విమర్శలు గుప్పించారు.రాజకీయ పార్టీలకు నిధులు సమకూర్చేందుకు తీసుకొచ్చిన ఎన్నికల బాండ్ల చెల్లుబాటుపై సుప్రీంకోర్టు ఫిబ్రవరిలో సంచలన తీర్పు వెలువరించింది. ఈ పథకం రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేసింది. ఎన్నికల బాండ్ల జారీని బ్యాంకులు తక్షణమే నిలిపివేయాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. ఈమేరకు సీజేఐ జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల ధర్మాసనం ఏకగ్రీవ తీర్పునిచ్చింది. ఎటువంటి వివరాలు తెలియని ఎన్నికల బాండ్లను స్వీకరించడం అంటే సమాచార హక్కును ఉల్లంఘించడమేనని పేర్కొంది. విరాళాలు ఇచ్చినవారి పేర్లు రహస్యంగా ఉంచడం తగదని, ఇది ఆదాయపు పన్ను చట్టాన్ని కూడా ఉల్లంఘించినట్లు అవుతుందని తెలిపింది.

## ఎన్నికల ముందు నిరుద్యోగలుకు టోపీ

- డిఎస్సీ పేరుతో వంచన చేసిన వైసిపి

అమరావతి,ఏప్రిల్20(((అక్షరంన్యూస్)

ఎన్నికల ముందు డిస్సీ వంటి ఉద్యోగాల కప్రకటన చేసినా అది కార్యరూపం దాల్చలేదు. ఐదేళ్లుగా కాలయాపన చేసి ఇప్పుడు ప్రకటించడం, అది కోర్టుల్లో నలిగి వాయిదా పడడం వంటివి జగన్ అసమర్థతకు నిర్శనంగా చూడాలి. జగన్ ఎన్నికల ఎత్తుగడగా విమర్శలు చేస్తున్నారు. తాము అధికారంలోకి రాకమునుపు, చంద్రబాబు ఏలుబడిలో రాష్ట్రం ఉన్నప్పుడు- ఉద్యోగ, నిరుద్యోగ బృందాల ఆకట్టుకునేలా జగన్ ప్రకటన చేశారు రాష్ట్రంలో 23 వేల ఉపాధ్యాయ ఖాళీలు ఉండగా, వాటిని భర్తీ చేయకుండా చంద్రబాబు ఏం చేస్తున్నారంటూ ప్రశ్నలు గుప్పించారు. తాము అధికారంలోకి వచ్చీ రాగానే మెగా డీఎస్సీని ప్రకటించి, అటు పాఠశాల విద్యను, ఇటు ఉపాధ్యాయ అభ్యర్థుల జీవితాలను ఉద్ధరిస్తామని హామీలు గుప్పించారు. కానీ, పీఠం ఎక్కాక ఆ విషయం పూర్తిగా మర్చిపోయారు. ఎన్నికల ఢంకా మోగడానికి ముందు రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ ఎంపిక పక్రియను ప్రకటించింది. మొత్తం 6,100 పోస్టులను భర్తీ చేస్తామని, దశల వారీగా టెట్, ఆ తదుపరి డీఎస్సీ నిర్వహిస్తామని, నోటిఫికేషన్ వెలువరించింది. భారీగా ఆశల కల్పించి వారిమీద నీళ్లు కుమ్మరించిన నిరాశా భావన వారిని ఆవరించింది. అభ్యర్థుల ఆశలకు తగ్గట్టుగా కాక అధికార పార్టీ ఎన్నికల అవసరాలకు తగ్గట్టుగా, తూతూమంత్రంగా ఈ ప్రకటన ఉండటమే అందుకు కారణం. ఏదో ఒక విధంగా నిరుద్యోగులను మభ్యపెట్టటమే జగన్ ప్రభుత్వ ఉద్దేశంగా కనిపిస్తోంది. అదే సమయంలో 2025 జూన్ నుంచి అంతర్జాతీయ స్థాయి బోధన అందిస్తున్నామంటూ ఇంటర్నేషనల్ బాకలారియట్ (ఐబి) ప్రతినిధులతో ఒప్పందం చేసుకోవడం ప్రభుత్వ విద్యారంగంలోకి ప్రయివేటును చొప్పించటమే అవుతుంది. ఇప్పటికే బైజూస్‌తో ఒప్పందం ఉండనే ఉంది. ఒకవైపు ప్రభుత్వ ఉపాధ్యాయులను కుదించటం, మరోవైపు ప్రభుత్వ విద్యాసంస్థల్లోకి కార్పొరేట్లను చొప్పించటం ఆందోళన కలిగించే అంశం. వివిధ వృత్తివిద్యల్లో శిక్షణ పొందిన వారు, ఉన్నత విద్యార్హతలు ఉన్నవారూ అందుకు తగిన ఉద్యోగాల్లో చేరి, స్థిరపడాలనుకోవడం సహజం. కానీ, అందరికీ, అన్నిటికీ సచివాలయ ఉద్యోగ కల్పనే గొప్ప ఘనతగా రాష్ట్ర ప్రభుత్వం ప్రచారం చేసుకుంటోంది. గ్రామ సచివాలయాల్లో లక్షా 34 వేల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పుకుంటోంది. గతేడాది జరిగిన వైజాగ్ సమ్మిట్లో 13 లక్షల కోట్ల పెట్టుబడులతో, 6 లక్షల ఉద్యోగాలను కల్పించే 340 ఒప్పందాలు జరిగాయని సాక్షాత్తూ రాష్ట్ర ముఖ్యమంత్రే అప్పట్లో గొప్పగా చెప్పారు. ఏడాది కాలం గడిచినా అందులో నాలుగో వంతు అయినా అమల్లోకి రాలేదు. ఒకపక్క పెద్ద సంఖ్యలో నిరుద్యోగులు ఎదురుచూస్తున్నప్పుడు చేయాల్సింది చేయకుండా తాము చేసిందే గొప్పన్నట్టు ప్రచారం వేసుకోవడం అర్థరహితం. విలీనం పేరుతో వేలాది పాఠశాలలను మూసేసి, పోస్టులను కుదించారు. ఆంగ్ల మాధ్యమంలో బోధన, పాఠశాలలకు హంగులూ అలంకరణ ? ఇత్యాది అంశాలపై ప్రచారార్భాటం చేశారు. బోధనకు అవసరమైన పోస్టుల భర్తీని మాత్రం సంపూర్ణంగా విస్మరించారు. దీంతో, ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఐదారు లక్షల మంది ఉపాధ్యాయ అభ్యర్థులకు మరో ఐదేళ్ల వయసు మీరింది. ప్రభుత్వ ఉద్యోగం పొందగలమన్న ఆత్మవిశ్వాసం వారిలో రోజురోజుకూ సన్నగిల్లుతోంది. ఈ దశలో ప్రభుత్వం ఉన్న ఖాళీలను దాచిపెట్టి, కంటితుడుపు చర్యగా పోస్టుల భర్తీని ప్రకటించటం, అది కోర్టుల కారణంగగా ఆగిపోవడం నిరుద్యోగులను మోసగించటమే!

## రాయిదాడి కేసులో బోండా ఉమను ఇరికించే కుట్ర

- కేంద్ర ఎన్నికల సంఘానికి కనకమేడల ఫిర్యాదు

న్యూఢిల్లీ,ఏప్రిల్20(అక్షరంన్యూస్)

కేంద్ర ఎన్నికల సంఘానికి తెదేపా సీనియర్ నేత కనకమేడల రవీంద్ర మరో లేఖ రాశారు. సీఎంపై రాయి దాడి కేసులో బొండా ఉమాను ఇరికించేందుకు యత్నినిస్తున్నారని అందులో పేర్కొన్నారు. విజయవాడ పోలీసుల తీరును ఆయన ఖండించారు. బొండా ఉమా పోటీ చేయకుండా అడ్డుకునేందుకు వారు ప్రయత్నిస్తున్నారన్నారు. సీఎంపై రాయి దాడి ఘటన తర్వాత ఇప్పటివరకు పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ఈసీ వెంటనే జోక్యం చేసుకోవాలని కనకమేడల లేఖలో విజ్ఞప్తి చేశారు. ఏపీ రాజకీయాల్లో చంద్రబాబు చెరగని ముద్ర వేశారని కనకమేడల రవీంద్ర అన్నారు. అభివృద్ధి, సంక్షేమం, సంపద సృష్టికి ఆయన ఒక బ్రాండ్ అని కితాబిచ్చారు. చంద్రబాబు పుట్టిన రోజు సందర్భంగా దిల్లీలో కనకమేడల కేక్ కోసి వేడుకలు చేశారు. జగన్ విధ్వంసకర ఆలోచనలతో అమరావతిని తిరోగమనం చేశారని మండిపడ్డారు. వైకాపా పాలనలో ఏపీ అల్లకల్లోలమైందని విమర్శించారు.

## తెలంగాణపై బిజెపి ప్రత్యేకదృష్టి

- ఎన్నికల ప్రచారంలోకి రానున్న అగ్రనేతలు
- ప్రధాని మోడీ, అమిత్ షా, నడ్డాల పర్యటనలు

హైదరాబాద్,ఏప్రిల్20(అక్షరంన్యూస్)

తెలంగాణపై భారతీయ జనతా పార్టీ నాయకత్వం ఫోకస్ పెంచింది.డబుల్ డిజిట్ టార్గెగా రాష్ట్రంలో ప్రచారానికి బీజేపీ జాతీయ నేతలు రాన్నారు. ఇప్పటికే పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ హైకమాండ్ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతోంది. ఇందు కోసం ప్రత్యేక షెడ్యూల్ కూడా రెడీ రూపొందించింది. ఇప్పటికే బీజేపీ అగ్రనేతలు ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా సహా పలువురు కేంద్ర మంత్రులు తెలంగాణలో పర్యటించారు. పార్టీ శ్రేణులతో సమావేశమై ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై దిశానిర్దేశర చేయనున్నారు. ఇక తాజాగా మరోసారి ప్రధాని మోదీ తెలంగాణలో పర్యటించనున్నారు. కొద్దిరోజుల క్రితం తెలంగాణలోని పర్యటించిన ప్రధాని మోదీ ఆదిలాబాద్, సంగారెడ్డి, జగిత్యాల, నాగర్‌కర్నూల్, మల్కాజ్‌గిరి సభల్లో పాల్గొన్న ప్రధాని మోదీ.. ఈ నెల చివరి వారంలో రాష్ట్రంలో పర్యటించబోతున్నట్టు తెలుస్తోంది. మోదీ రాక సందర్భంగా బీజేపీ రాష్ట్ర నేతలు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. నామినేషన్ల పర్వం ఊపందుకోవడంతో మోదీ పర్యటనను దిగ్విజయం చేసేందుకు కషాయం దళం సిద్ధమవుతోంది. ఎక్కువ సభలు, రోడ్ షోలు నిర్వహించేలా ఎ÷-లాన్ చేస్తున్నారు నేతలు. మోదీ సభలను పెద్ద ఎత్తున నిర్వహించేందుకు బీజేపీ రాష్ట్ర నాయకత్వం ప్లాన్ చేస్తోంది. లోక్‌సభ ఎన్నికల నామినేషన్ల తర్వాత ప్రచారాన్ని మరింత హోరెత్తించేలా బీజేపీ ఎ÷-లాన్ చేస్తోంది. రెండో దశ పోలింగ్ తర్వాత వరసగా తెలంగాణకు అగ్ర నేతల క్యూ కడుతున్నారు. ఈ నెల చివరి వారంలో తెలంగాణకు రానున్న ప్రధాని మోదీతోపాటు అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డాతో సభలు నిర్వహించేందుకు రాష్ట్ర నాయకత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది. వీలైనన్ని ఎక్కువ సభలు, రోడ్ షోలు నిర్వహించేలా ప్లాన్ చేస్తున్నారు.

## మహిళా సాధికారిత టిడిపితోనే సాధ్యం

మంగళగిరి ప్రచారంలో నారా బ్రాహ్మణి

గుంటూరు,ఏప్రిల్20((అక్షరంన్యూస్)

మహిళా సాధికారిత టిడిపి వల్లే సాధ్యమవుతోందని నారా బ్రాహ్మణి పేర్కొన్నారు. మంగళగిరి టీడీపీ అభ్యర్థి నారా లోకేష్ తరపున ఆయన సతీమణి నారా బ్రాహ్మణి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మంగళగిరి నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి మండలం, ఎర్రబాలెం గ్రామంలో మిర్చి కార్మికులతో బ్రహ్మణి భేటీ అయ్యారు. కార్మికుల సమస్యలు, ఆర్థిక స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బ్రహ్మణి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజల కోసం రెట్టించిన ఉత్సాహంతో చంద్రబాబు పని చేస్తున్నారన్నారు. మహిళా సాధికారితకు చంద్రబాబు, లోకేష్ పెద్దపీట వేశారని తెలిపారు. మహిళలను ఆదుకునేందుకే సూపర్ -6 పథకాలు తీసుకువచ్చారని చెప్పారు.

## వారసంతతో చిరు వ్యాపారులకు అవస్థలు

**-ముదిరాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె స్వరూప.**



శంకరపట్నం/ కరీంనగర్/ ఏప్రిల్ 20(అక్షరం న్యూస్ )

శంకరపట్నం మండల కేంద్రంలో జాతీయ రహదారి ప్రక్కన చిరు వ్యాపారులు గత 30 సంవత్సరాల నుండి వ్యాపారం సాగిస్తూ జీవనోపాధి పొందుతున్నారు. కేశవపట్నం లో బస్టాండ్ ఆవరణలో వారసంత నిర్వహించడంతో మండల పరిధిలోని వినియోగదారులు రద్దీ పెరగడంతో జాతీయ రహదారిపై ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది. ఇటీవల ఆర్టీసీ బస్సు ఢీకొని యువకుడు మృతి చెందాడు. ఆర్టీసీ,గ్రామపంచాయతీ మండల అధికారులు చొరవ తీసుకొని వారసంతను బస్టాండ్ వెనకాలకి మార్చారు. ఇటీవల కాలంలో కేశవపట్నం గ్రామపంచాయతీ అధికారులు జాతీయ రహదారికి ఇరువైపులా 50 ఫీట్ల దూరంలో గల వ్యాపారుల బోర్డులను,ఫ్లెక్సీలను,చిరు వ్యాపారుల కూరగాయల,పండ్ల బండ్లను తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె స్వరూప విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ అధికారులు 50 ఫీట్ల దూరంలో చిరు వ్యాపారుల బండ్లను తొలగించడంతో తమ జీవన ఉపాధి కోల్పోయి తమ కుటుంబాన్ని పోషించలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల అధికారులు చిరు వ్యాపారులకు తాత్కాలిక స్థలం కేటాయించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మెల ప్రమీల,జంగిలి స్వరూప పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనల మేరకు వరి ధాన్యాన్ని రైస్ మిల్లర్లు కొనుగోలు చేయాలి

**-టిపిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్.**



శంకరపట్నం/ కరీంనగర్/ ఏప్రిల్ 20(అక్షరం న్యూస్ )

శంకరపట్నం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు గోపగోని బసవయ్య ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ హాజరై మాట్లాడుతూ..ఐకెపి కేంద్రాల్లో వరి ధాన్యాన్ని రైస్ మిల్ యజమాన్యాలు తరుగు లేకుండా కొనుగోలు చేయలన్నారు. వాతావరణం లో జరిగిన మార్పులతో రైతులు ఆందోళన చెందకుండా దళారులకు ఆరుకాలం పండించిన పంటను అమ్ముకొని నష్టపోవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. లారీల,ట్రాక్టర్ల ద్వారా తరలించిన ధాన్యాన్ని త్వరితగతిన దిగుమతి చేసుకుని వాహనాలను తిరిగి పంపించే విధంగా అధికారులు,రైస్ మిల్లుల యాజమాన్యాల సమన్వయంతో పని చేయాలని తెలిపారు. రైతులు దళారీ వ్యవస్థను ప్రోత్సహించకుండ ప్రభుత్వం అందించే మద్దతు ధరను పొందాలని రైతులను కోరారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు నిబంధనల మేరకు ధాన్యాన్ని కొనుగోలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తిరుపతి,కల్లేపల్లి రాజయ్య,తిరుపతి, రాజిరెడ్డి,ప్రవీణ్,మహమ్మద్ ఇసాముద్దీన్,రాజిరెడ్డి,శ్రావణ్, అనిల్ పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ఆదేశాలతో డిఎల్పిఓ ఎంక్వైరీ



శంకరపట్నం/ కరీంనగర్/ ఏప్రిల్ 20(అక్షరం న్యూస్)

శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో ఎస్.కె ఖలీల్ అహ్మద్ తమ సొంత ఇంటిని అధికారులు స్థానిక నాయకుల అండదండతో తప్పుడు ధృవపత్రాలతో మార్పిడి చేశారని ఇటీవల కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కి ఫిర్యాదు చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం మొలంగూర్ గ్రామపంచాయతీలో హుజురాబాద్ డిఎల్పిఓ పాత శ్రీనివాస్, సయ్యద్ ఈలని,ఇమ్రాన్,ఇర్ఫాన్ కుటుంబ సభ్యులను ఎస్.కె ఖలీల్ అహ్మద్, ఆఫీస్ ఉన్నిసా బేగం,సలీం పాషా ఇరుపక్షాల లను వాదనలను, ఇంటి పత్రాలను పరిశీలించి ఎంక్వయిరీ చేసి వాంగ్మూలం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ బసిరుద్దీన్, పంచాయతీ కార్యదర్శి మమత, కారోబార్ మొగిలి లు పాల్గొన్నారు.

## విద్యుత్ తీగల కు తగులుతున్న హరితహారం మొక్కలను తొలగించారు




శం కరపట్నం/కరీంనగర్/ఏప్రిల్ 20(అక్షరం న్యూస్)

శంకరపట్నం మండలం వంకాయగూడెం గ్రామంలో జాతీయ రహదారి పక్కన గల లివిద్యుత్ తీగల కు తగులుతున్న హరితహారం మొక్కలులి అక్షరం దినపత్రిక కథనానికి విద్యుత్ అధికారులు స్పందించారు. విద్యుత్ ఉన్నత అధికారుల ఆదేశాలతో విద్యుత్ సిబ్బంది శనివారం విద్యుత్ తీగల కు తగులుతున్న హరితహారం మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా వాహనదారులు,గ్రామ ప్రజలు అక్షరం దినపత్రికకు కృతజ్ఞతలు తెలిపారు.

## మెరుగైన వైద్యానికి సేవలందించిన మంత్రి,ఎమ్మెల్యే కు రుణపడి ఉంటాం...

**-గాజుల నాగరాజ్ కుటుంబ సభ్యులు.**



శంకరపట్నం/ కరీంనగర్/ ఏప్రిల్ 20(అక్షరం న్యూస్) కేశవపట్నం గాజుల నాగరాజ్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్నారు. కుటుంబ సభ్యుల మెరుగైన వైద్యం అందించాలని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ను కోరగా సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ. 5లక్షల విలువైన ఎల్ఓసి పత్రాన్ని కుటుంబ సభ్యులకు అందించారు. అనారోగ్యంతో నిమ్స్ ఆస్పత్రిలో చేరిన నాగరాజ్ కోలుకోవడంతో మంత్రి పొన్నం ప్రభాకర్ సహాయంతో శనివారం నిమ్స్ ఆస్పత్రి వైద్యులు నాగరాజును డిశ్చార్జ్ చేసి ఇంటికి పంపించారు. తమ కుమారుడి మెరుగైన వైద్యం కోసం సహాయం అందించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, మంత్రి పొన్నం ప్రభాకర్,ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు మరియు వద్లకొండ వినోద్ గౌడ్ కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పాఠశాల విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహణ

- **అన్నదాన కార్యక్రమం చేసిన రాజస్థాన్ స్వీట్ హౌస్ నిర్వాహకులు**
- **హీరాలాల్, లాబీ బెన్ దంపతులు**



చొప్పదండి /కరీంనగర్,ఏప్రిల్ 20 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణంలోని గీర్వాణి విద్యాలయం నందు హీరాలాల్, లాబీ బెన్ (రాజస్థాన్ స్వీట్ హౌజ్) దంపతుల ఆధ్వర్యంలో పాఠశాల లోని పిల్లలందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో గిర్వాణీ విద్యాలయం చైర్మన్ కొండ గంగయ్య , ప్రధానోపాధ్యాయురాలు అందుర్తి లత, కోఆర్డినేటర్స్ సిరిపురం శ్రీనివాస్, కోడూరి నాగరాజ్, ఉపాధ్యాయురాలు సుమలత, కీర్తి ప్రియ, సిరి చందన, అక్షయ తల్లిదండ్రులు పాల్గొన్నారు. సహృదయ భావంతో ఈ కార్యక్రమం నిర్వహించిన దంపతులను చైర్మన్, గీర్వాణి విద్యాలయము సంస్థ తరపున అభినందించారు.

## మిషన్ లైఫ్‌స్టైల్ పై సమీక్ష సమావేశము




పెద్దపల్లి/ సెంటినరీ కాలనీ/ ఏప్రిల్ 20/ అక్షరం న్యూస్: జూన్ 5 న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించు కార్యక్రమాలపై ఆర్.జీ -3 %ఆ% ఏ.పి.ఏ ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ ఎన్.సుధాకర రావు వివిధ గనుల, విభాగాల అధికారులతో శుక్ర వారం జీ.ఎం కార్యాలయం నందు సమీక్ష సమావేశము నిర్వహించారు. ఈ సమావేశములో ప్రపంచ పర్యావరణ దినోత్సవం-2024 పర్యావరణం కోసం మిషన్ లైఫ్‌స్టైల్ (లైఫ్) గురించి ఈవెంట్‌లు మరియు కార్యకలాపాలను నిర్వహించడం కోసం సంబంధించి బొగ్గు మంత్రిత్వ శాఖ వారి సౌజన్యంతో మరియు తెలంగాణా రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి అనుసంధానంతో మిషన్ లైఫ్ (%ూఱఖీజు%) లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్మెంట్ పై నెల రోజుల పాటు అవగాహన, ప్రచారాలను నిర్వహిస్తు ఉద్యోగులకు అవగాహన కల్పించడం, ఎం.ఓ.సి (మినిస్ట్రీ ఆఫ్ కోల్) సలహా ప్రకారం, ఏరియా స్థాయిలో అమలు చేయడానికి లైఫ్ కార్యకలాపాల షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలను నిర్వహించడం, జీవితంపై అవగాహన తీసుకురావడం కోసం గనులు, విభాగాలు, కాలనీలలో సమావేశాలను నిర్వహించడం, సైకిల్ ర్యాలీలు నిర్వహించడం, శక్తి ని అదా చేయడం, నీటిని అదా చేయడం, ప్లాస్టిక్ వాడకం తగ్గించడం, ఆరోగ్యవంతమైన ఆహారాన్ని స్వీకరించడం, స్వచ్ఛతా చర్యలు పాటించడం, ఆరోగ్య కరమైన జీవన శైలిని స్వీకరించడం, ఈ-వ్యర్థాల సేకరణ, అధీకృత రీసైక్లర్లు, క్విజ్/సెమినార్/వర్క్‌షాప్‌లు నిర్వహించడం పై ఆర్.జీ-3 %ఆ% ఏ.పి.ఏ ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ ఎన్.సుధాకర రావు అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. అలాగే మిషన్ లైఫ్‌స్టైల్ కార్యక్రమము ను విజయవంతం అయ్యే విధంగా చూడాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వో టూ జీ ఎం జీ. రఘు పతి, ఫైనాన్స్ ఏ.జీ.ఎం పి.శ్రీనివాసులు, ఏరియా భద్రత అధికారి సి. హెచ్ వెంకట రమణ, ఎన్విరాన్మెంట్ డి.జీ.ఎం పి. రాజారెడ్డి, డి.జీ.ఎం ఐ ఈ డి కే. చంద్ర శేఖర్, ఫారెస్ట్ డి.జీ.ఎం బి. కర్ణ, సి హెచ్ పి డిజీఎం కాశీ విశ్వేశ్వర రావు, అధికారులు పి. జనార్దన రెడ్డి, కే.ఐలయ్య ,ఉదయ్ భాస్కర్, దుప్ సింగ్,ఆర్. శ్రీనివాస్, పి. శరవణన్, కిషన్, టీ.నాగేశ్వర రావు తో పాటు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యువతి వివాహానికి ఆర్థిక సాయం అందజేత...



పెద్దపల్లి/ కమాన్పూర్/ ఏప్రిల్ 20/ అక్షరం న్యూస్: మండల కేంద్రం లోని ఇస్లాం నగర్ కు చెందిన పేద యువతి సానియా వివాహానికి 24 వేల రూపాయలను సీనియర్ జర్నలిస్టు జబ్బర్ ఖాన్ ఆధ్వర్యంలో అందజేశారు. తమ కూతురు వివాహానికి సహాయం చేయవలసిందిగా సానియా తల్లి కోరగా స్థానిక పాత్రికేయుడు జబ్బార్ ఖాన్ తమ బంధుమిత్రుల సహాయంతో 24 వేల రూపాయలను జమ చేశారు. ఈనెల 21న పెళ్లి సందర్భంగా మండల కేంద్రంలోని కమ్యూనిటీ హాల్లో డబ్బులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో షౌకత్ ఖాన్, లల్లు, బాబా సయ్యద్ నజీబ్, అఫ్జల్, దావూద్, అస్గర్, సలీం, మోయిన్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలతో రైతులు అప్రమత్తంగా ఉండాలి

**తహసిల్దార్ ప్రవీణ్ కుమార్**



హనుమకొండ/భీమదేవరపల్లి/ఏప్రిల్ 20 (అక్షరం న్యూస్):

తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో రాబోయే మూడు రోజులు మోస్తారు నుంచి సాధారణ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున మండలంలోని రైతులు అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వర్షాలతో రైతులకు అపార నష్టం కలుగుతుందని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వరి ధాన్యం తడవకుండా రైతులు టార్పాలిన్ కవర్లు కప్పి, వాన నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్త వహించాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ధాన్యాన్ని ఆరబోయవద్దని సూచించారు. వరి ధాన్యాల బస్తాలపై టార్పాలిన్ కవర్లు కప్పి ఉంచాలన్నారు. ఓ మోస్తారుగా వర్షాలు కురుస్తాయని కల్లాలలో వడ్లు ఉంటే తడవకుండా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. మామిడి తోటలలో కోతకు వచ్చిన కాయలను వెంటనే కోతలు పెట్టాలని చెప్పారు. అధిక ఉష్ణోగ్రతలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

## ఖమ్మం జైలర్ ఫకీర్ మహమ్మద్ కి నివాళులర్పించిన డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్

ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 20 (అక్షరంన్యూస్)



తల్లాడ మండలం మల్లారం గ్రామానికి చెందిన ఫకీర్ అహమ్మద్ జైలర్ గా ఖమ్మంలో విధులు నిర్వహిస్తున్నారు. శుక్రవారం రాత్రి ఫకీర్ మహమ్మద్ (56)సం" నివాసంలో గుండెపోటు రావడంతో ఆస్పత్రికి తరలిస్తున్న సమయంలో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మేకల గొర్రెల పంపకం దారుల ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ వారి నివాసానికి వెళ్లి ఫకీర్ మృతదేహాన్ని సందర్శించి, నివాళు లర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళు లర్పించిన వారిలో చిర్రా లింగయ్య, పలువురు నాయకులు ఉన్నారు.

# నేడు మహావీర్ జయంతి సందర్భంగా మాంసం షాపులు బంద్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 20/ అక్షరం న్యూస్ : మణికొండ మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు ఆదివారం మహావీర్ జయంతి సందర్భంగా నార్సింగి పురపాలక సంఘంలో ఉన్న మటన్ షాపులు, చికెన్ షాపులు, ఫిష్ మార్కెట్లు ఎలాంటి మాంసాహార మార్కెట్లను ఓపెన్ చేయడం గాని అమ్మడం గాని చెయ్యకూడదని, ఒకవేళ ఎలాంటి షాప్స్ తెరిచి ఉన్నచో కన్సల్ట్ మున్సిపల్ జవాన్, సానిటరీ ఇన్స్పెక్టర్ వచ్చి జరిమానా విధించబడుతుందని అధికారులు వెల్లడించారు.

## కేంద్రంలో మూడోసారి బిజెపిదే అధికారం

- బిఆర్ ఎస్ కాంగ్రెస్ జంట పార్టీలు
- జహీరాబాద్ బిజెపి ఎంపీ అభ్యర్థి బి బి పాటిల్ ను ఆశీర్వదించండి
- తెలంగాణ రాష్ట్ర బిజెపి నాయకుడు: ఈటెల రాజేందర్



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఏప్రిల్20/అక్షరం న్యూస్: కేంద్రంలో బిజెపి మూడోసా రి అధికారంలోకి రావడం ఖాయమని బిజె పి రాష్ట్ర నాయకుడు ఈటెల రాజేందర్ అ న్నారు శనివారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ని ముత్యపు రాఘవులు ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా మాట్లాడు తూ అబద్ధపు హామీలతో అధికారంలోకి వ చ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలఅమలు లో పూర్తిగా విఫలమైందని అన్నారు రైతు లకు రెండు లక్షల రుణమాఫీ ఇస్తానని చె ప్పిన రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే రైతులను మోసం చేశాడని అన్నారు కాం గ్రెస్ పార్టీ ఇతర పార్టీల ఎమ్మెల్యేలను ఇత ర పార్టీ నాయకులను కాంగ్రెస్ పార్టీలో చే ర్చుకోవాలని చూస్తున్నారే తప్ప రాష్ట్ర ప్రజ ల సంక్షేమం కోసం పనిచేయడం లేదని పే ర్కొన్నారు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక పథకా లను రాష్ట్రంలో అమలు కాకుండా కేసీఆర్ అడ్డుపడ్డారని తెలిపారు రాష్ట్రంలో జరిగే ఎన్నికల్లో బిజెపి భారీ మెజార్టీతో గెలుస్తుం దని బిబి పాటిల్ భారీ మెజార్టీతో గెలవ డం ఖాయమని అన్నారు బీఆర్ఎస్ కాం గ్రెస్ రెండు జంట పార్టీలని బీఆర్ఎస్ కు ఓటేస్తే నష్టమే తప్ప లాభం లేదని బీ ఆ ర్ఎస్ తో రాష్ట్రానికి ఒరిగేదేమీ లేదని పే ర్కొన్నారు జహీరాబాద్ బిజెపిఎంపీ అభ్య ర్థి బి బి పాటిల్ ను ఆశీర్వదించి భారీ మె జారిటీతో గెలిపించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి బి బి పాటిల్ కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి బా ణాల లక్ష్మారెడ్డి తదితరులు బిజెపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఫకీర్ మహమ్మద్ కి నివాళులర్పించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టా దయానంద్, జిల్లా జైలు సూపరిన్టెంట్ శ్రీధర్





ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 20 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలం మల్లారం గ్రామానికి చెందిన ఫకీర్ అహమ్మద్ జైలర్ గా ఖమ్మంలో విధులు నిర్వహిస్తున్నారు. శుక్రవారం రాత్రి ఫకిర్ మహమ్మద్ (56)సం" నివాసంలో గుండెపోటు రావడంతో ఆస్పత్రికి తరలిస్తున్న సమయంలో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టా దయానంద్ విజయ్ కుమార్,ఖమ్మం జైలు సూపర్నెంట్ శ్రీధర్ వారు ఫకీర్ మృతదేహాన్ని సందర్శించి, నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.నివాళులర్పించిన వారిలో జాతీయ బిసి సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కటిక కిరణ్ కుమార్, గ్రామ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

# బీఆర్ ఎస్‌లోనే కొనసాగుతా : రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 20/ అక్షరం న్యూస్ : తన అనుచరులు, కేడర్ కోరిక మేరకు తాను ప్రస్తుతం భారత రాష్ట్ర సమితి పార్టీలోనే కొనసాగుతానని, కాంగ్రెస్ పార్టీలో చేరబోనని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు టి.ప్రకాష్‌గౌడ్ స్పష్టం చేశారు. శుక్రవారం సాయంత్రం, శనివారం ఉదయం ఆయన అనుచరులతో సమావేశమై పార్టీ మార్పు అంశంపై చర్చించారు. చర్చలో ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తుందని సమాచారం రావడంతో తాత్కాలికంగా కాంగ్రెస్ పార్టీలో చేరే ఆలోచనను విరమించుకొని, వెనకడుగు వేసినట్లు తెలుస్తుంది.

# ప్రజలు ప్రధాని మోడీ నాయకత్వాన్నే కోరుకుంటున్నారు : ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 20/ అక్షరం న్యూస్ : దేశ ప్రజలందరూ నరేంద్ర మోడీ నాయకత్వాన్నే కోరుకుంటున్నారని భారతీయ జనతా పార్టీ చేవెళ్ల అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. దేశ ప్రజల నేటికీ ఆయనే ప్రధానంగా ఉండాలని కోరుకుంటున్నట్లు వివరించారు. బిజెపి చేవెళ్ల అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని కోకా పేటలో నిర్వహించిన రాజ పుష్ప అట్రియా గేటేడ్ కమ్యూనిటీస్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ..సమాజంలో ప్రతి ఒక్కరు గౌరవంతో జీవించడానికి నరేంద్ర మోడీ అనేక కార్యక్రమాలు చేపట్టారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి చెప్పారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో దేశంలోని వేలాది గ్రామాల్లో మరుగు దొడ్ల నిర్మాణం జరిగిందని ప్రజలంతా గౌరవంగా జీవిస్తున్నారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు. బ్యాంకులో ఏకీకరణ, జన్ ధన్ యోజన వంటి పథకాల ద్వారా సామాన్య ప్రజలను ఆర్థిక అభివృద్ధిలో భాగం చేశారన్నారు. మోడీ అనుసరించిన ఆర్థిక విధానాలతో దేశం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ఒకప్పుడు పీకల్లోతు నష్టాల్లో మునిగిన కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ఇవాళ వేలాది కోట్ల రూపాయల లాభంతో నడుస్తున్నాయని కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. సామాన్యులు కూడా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో పెట్టుబడులు పెట్టడానికి మోడీ ముందు చూపు మార్గ దర్శకత కారణమన్నారు. ఇవాళ ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలవడానికి మోడీ చేసిన కృషి ఎంతో ఉందని అన్నారు. క్లారిటీ లేని కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీలో సిద్ధాంతాల వైరుధ్యాలు ఉన్నాయని కొండా విశ్వేశ్వర్ రెడ్డి వ్యాఖ్యానించారు. కామన్ సివిల్ కోడ్, అయోధ్య రామ మందిరం నిర్మాణం, ట్రిపుల్ తలాక్, కాశ్మీర్ విషయంలో ఆ పార్టీలో భిన్నాభిప్రాయాలు ఉన్నాయన్నారు. చివరికి లిక్కర్ స్కాం కేసులోనూ కాంగ్రెస్ అధిష్టానం ఒకలా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మరోలా ప్రకటనలు చేస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. భారతీయ జనతా పార్టీపై తప్పుడు ప్రచారం చేయడంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ముందు వరుసలో ఉంటుందని ఆయన ఆరోపించారు. దేశంలోని మతాలను కులాలను ప్రజలను ఒకే భావంతో చూస్తున్నా ఏకైక పార్టీ బిజెపి మాత్రమేనని ఆయన చెప్పారు. సమాజ సేవకే రాజకీయాల్లోకి సమాజంలోని అంతరాలను చూసే తాను రాజకీయాల్లోకి వచ్చానన్నారు. సక్సెస్ఫుల్ బిజినెస్ మాన్ గా పేరు తెచ్చుకున్న తాను రాజకీయాల్లోనూ సక్సెస్ అయ్యాను అన్నారు. తాను తొలిసారిగా లోక్ సభకు ఎన్నికైన సమయంలో సుమారు వందకు పైగా లోక్ సభలో ఉపన్యాసాలు ఇచ్చానన్నారు. 200 సార్లకు పైగా పార్లమెంట్ లోని వివిధ కమిటీల ముందు తన అభిప్రాయాలను విస్పష్టంగా ప్రకటించినట్లు తెలిపారు. మే 13న జరగనున్న లోక్ సభ ఎన్నికల్లో తన మరోసారి చేవెళ్ల ప్రజలంతా ఆశీర్వదించి లోక్ సభకు పంపిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బిజెపి మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, రాజేంద్రనగర్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ ఆదిత్య రెడ్డి, పార్టీ నాయకులు ప్రభాకర్ రెడ్డి, ప్రదీప్, గేటెడ్ కమ్యూనిటీ ప్రెసిడెంట్ సురేష్, మనోహర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఐదుగురీ పేకాట రాయుల పై కేసు నమోదు



రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/ఏప్రిల్ 20 (అక్షరం న్యూస్)

గంభీరావుపేట శివారులో ఆలుమగలు చెరువు వద్ద పేకాట ఆడుతున్నారని నమ్మదగ సమాచారం మేరకు గంభీరావుపేట ఎస్సై బి రామ్మోహన్ మరియు సిబ్బంది తనిఖీ చేయగా ఐదుగురు వ్యక్తులు రాస మల్ల రవి.గుండ్ల స్వామి.ఎండి సాహిత్ ఆలీ.లక్కిరెడ్డి రాజిరెడ్డి.మరియు బోధన కారి సురేష్.పేకాట ఆడుతుండగా పట్టుకున్నారు.వారి నుంచి రూ.3050 నగదు. ఐదు సెల్ ఫోన్లు,ఒక్క బైకు స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామ్మోహన్ తెలిపారు.

# ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు వుతున్నందున వడదెబ్బ తలగకుండా ప్రజలు అవసరమైన జాగ్రత్తలు పాటించాలి...

**జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్**




ఖమ్మం /తల్లాడ ఏప్రిల్ 20 (అక్షరంన్యూస్)

ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నందున, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని వడదెబ్బ తగలకుండా ప్రజలు అవసరమైన జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. శనివారం నూతన కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో వడదెబ్బ నుండి రక్షణ సూచనలపై రూపొందించిన పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎండదెబ్బ తగలకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, ఉదయం 11.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల మధ్యలో అత్యవసరం అయితే తప్ప ఎండలో తిరగవద్దని, అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఆశ, ఎ.ఎన్. ఎం. ల వద్ద, అంగన్ వాడీలలో ఓ.అర్.ఎస్. ద్రావణం అందుబాటులో ఉంచినట్లు, పి.హెచ్.సి. ల యందు ఓ.ఆర్.ఎస్. ద్రావణం, ఐ.వి. ఫ్లూయిడ్స్ అందుబాటులో ఉన్నాయని ఆయన అన్నారు. చిన్నారులు, వయోవృద్ధులు ఇంటికే పరిమితం కావాలని, ప్రతిరోజు సరిపడ త్రాగునీరు తీసుకోవాలని, వదులుగా ఉన్న దుస్తువులను ధరించాలని, బయటికి వెళ్ళేటప్పుడు గొడుగు, టోపిని, సన్నని లేత రంగు కాటన్ వస్త్రాలను ధరించాలని, ద్విచక్ర వాహనాలపై సుదూర ప్రయాణాలు చేయకూడదని, సూర్యుని కిరణాలు శరీరంపై పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అలాగే ఎండలో పనిచేసే కార్మికులు తరచుగా నీటీతో పాటు ఓ.ఆర్.ఎస్. ద్రావణాన్ని తీసుకోవాలని తద్వారా వడదెబ్బ నుండి శరీరాన్ని కాపాడుకోవచ్చన్నారు. వేడి ఎక్కువగా ఉండే సమయంలో వంట చేయడం మానుకోవాలనీ, వంట ప్రదేశాన్ని తగినంతగా గాలి, వెలుతురు ఆడడానికి తలుపులు, కిటికీలను తెరవాలని, ఆల్కహాల్, టీ, కాఫీ, కార్బోనేటెడ్ శీతల పానీయాలు, పెద్ద మొత్తంలో చక్కెరతో కూడిన పానీయాలను నివారించాలని, ఇవి వాస్తవానికి ఎక్కువ శరీర ద్రవాన్ని కోల్పోవడానికి లేదా కడుపు నొప్పికి దారి తీయవచ్చని అన్నారు. అధిక మాంసకృత్తులు కలిగిన ఆహారాన్ని , నిల్వ ఆహారాన్ని తినవద్దని, నిలిపి ఉంచిన వాహనంలో పిల్లలను లేదా పెంపుడు జంతువులను వదిలివేయవద్దని, వాహనం లోపల ఉష్ణోగ్రత పెరిగి ప్రమాదకరంగా మారవచ్చని అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో వడదెబ్బ నుండి రక్షణ సూచనలతో ఉన్న ఇట్టి పోస్టర్లు ప్రదర్శించాలని, బస్సు డ్రైవర్లకు, కండక్టర్లకు అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. అధిక చమట, దాహం, బలహీనత, తల తిప్పడం, కండరాలు పట్టేయడం వంటి లక్షణాలు వున్నచో వడదెబ్బగా భావించి సమీప ఆరోగ్య కేంద్రం తీసుకెళ్ళడం లేదా 108కు ఫోన్ చేయాలని కోరారు. అదే విధంగా వీరికి సహాయం అందువరకు చల్లని ప్రదేశానికి తరలించాలని, చల్లని నీటితో శరీరాన్ని తుడవాలనీ, వీలైనంత గాలి తగిలే విధంగా జాగ్రత్త వహించాలని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, టీఎస్ ఆర్టీసీ డిప్యూటీ ఆర్ఎం పవిత్ర, ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. సైదులు, ఎస్డీపివో నీలోహన, అధికారులు తదితరులు ఉన్నారు.

## వ్యయ ఖర్చుల లెక్కలు పకడ్బందీగా చేపట్టాలి..



ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 20 (అక్షరంన్యూస్)

వ్యయ ఖర్చుల లెక్కలు పకడ్బందీగా చేపట్టాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు అరుణ్ ప్రసాత్ కృష్ణస్వామి,

శంకర నంద్ మిశ్రాలు అన్నారు. శనివారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సహాయ వ్యయ పరిశీలకులు, అకౌంటింగ్ బృందాలకు ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో వ్యయ పరిశీలకులు పాల్గొని, అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్నికల్లో ధన, మద్యం, ప్రలోభాల నియంత్రణ కు అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. లోకసభ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థికి రూ. 95 లక్షల ఖర్చు పరిమితి ఉందన్నారు. అభ్యర్థి నామినేషన్ వేసినప్పటి నుండి ఖర్చు అభ్యర్థి ఖాతాలో చూపాలన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, రేడియో, సోషల్ మీడియా తదితర మాధ్యమాల్లో ప్రచార ఖర్చంతా పరిగణలోకి తీసుకోవాలన్నారు. ర్యాలీలు, సభలు, వాహనాల ద్వారా ప్రచారంపై నిఘాపెట్టాలన్నారు. ప్రచారానికి, వివిధ అనుమతులకు అయిన ఖర్చు అభ్యర్థికి తెలియజేయాలని, ఖర్చు రిజిస్టర్లు అభ్యర్థులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని, అభ్యర్థుల ఖర్చుకు సంబంధించి షాడో రిజిస్టర్లు నిర్వహించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి మురళీధర్ రావు, సహాయ వ్యయ పరిశీలకులు, అకౌంటింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నల్లమోతు రవికుమార్ ను పరామర్శించిన మంత్రి తుమ్మల..



ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 20 (అక్షరంన్యూస్)

సీనియర్ యువజన నాయకులు నల్లమోతు రవికుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన విషయం తెలుసుకొని వారిని ఖమ్మం కిమ్స్ హాస్పిటల్ లో స్వయంగా వెళ్లి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

పరామర్శించారు. పాల్గొన్న ముఖ్య నాయకులు జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్,రాయల నాగేశ్వరావు , బాలసాని లక్ష్మీనారాయణ ,అబ్దుల్ రషీద్ ,పోట్ల వీరేందర్,చావా నారాయణరావు ,కమతం రామకృష్ణ ,పుచ్చకాయల వీరభద్రం, గజ్జలి వెంకన్నగారు, బమ్మిడి శ్రీనివాసరావు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## అభ్యుదయనగర్‌లో వృద్ధి అసోసియేట్స్ సబ్సిడీ సరుకులు

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 20/ అక్షరం న్యూస్ : వృద్ధి అసోసియేట్స్ షాప్ లో సరుకులను ప్రభుత్వ సబ్సిడీ ద్వారా పొందవచ్చని, ఈ అవకాశాన్ని అభ్యుదయనగర్ కాలనీవాసులు సద్వినియోగించుకోవాలని సామాజిక వేత్త నరేందర్ బాబు అన్నారు. అభ్యుదయ నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ దగ్గర, వృద్ధి అసోసియేట్స్ వారితో ప్రభుత్వం సబ్సిడీ రేట్లకు అందించే పలు రకాల నిత్యావసర సరుకులు ప్రజలకు అందజేయడానికి ప్రముఖ పర్యావరణ,



సామాజిక వేత్త నరేందర్ బాబు ఆధ్వర్యంలో స్టాల్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బండ్లగూడ జాగీర్ లోని టైమ్స్ స్కూల్ దగ్గర ఈ షాపు ఉందని, ప్రజలు రాయితీ రేట్లకు నిత్యావసర సరుకులు కొనుగోలు చేయవచ్చని తెలిపారు. మున్సిపల్ పారిశుధ్యం మరియు వాటర్ లైన్ మ్యాన్ సిబ్బందికి ఉచితంగా గోధుమ పిండి, పచ్చళ్లను వారు చేసే పని కొరకై కృతజ్ఞతగా స్వంత ఖర్చులతో పంపిణీ చేయడం జరిగిందని నరేందర్ బాబు తెలిపారు. బియ్యం, ఛనగ పప్పు, గోధుమ పిండి, పలు రకాల పచ్చలను ప్రజలు కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు నవీన్ తో సహా కాలనీ వాసులు పాల్గొన్నారు.

# సర్దార్ నగర్ లో హనుమాన్ జయంతి "ఉత్సవాలు"

**-గురుకులాశ్రమ హనుమాన్ దేవాలయంలో 61వ వార్షికోత్సవం**

**-ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ముస్తాబవుతున్న హనుమాన్ దేవాలయం**



రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ ఏప్రిల్ 20 (అక్షరం న్యూస్): సిరిసిల్ల పట్టణంలో ఈనెల 23 మంగళవారం రోజున సర్దార్ నగర్ లోని గురుకులాశ్రమ హనుమాన్ దేవాలయంలో హనుమాన్ జయంతి మరియు 61 వార్షికోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ అధ్యక్షులు బూట్ల సుదర్శ న్ తెలిపారు. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ ఈనెల 23 తారీకు మంగళవారం రోజున ఆలయ పూజారి కోడం వెంకటేశం ఆధ్వర్యంలో ఉదయము 5 గంటలకు సుప్రభాతం, నిత్యపూజలు ఉదయం 8 గంటలకు అష్టోత్తర శతకుంభాభిషేకం, పంచామృతాభిషేకం, సహస్రనామార్చన, నాగావళి, పుష్పార్చన, మహాహారతి, గణపతి పూజ, పుణ్యాఆవాచనం, నవగ్రహారాధన, అనంతరం యజ్ఞం, మూలమంత్ర హావనము, మహాబలి నివేదనం, పూర్ణాహుతి, మంగళహారతి, మంత్రపుష్పం, శాంతిపాఠం, పండిత సన్మానం మరియు తీర్థ ప్రసాద వితరణ మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడును. కావున భక్తులెల్లరు ఇట్టి దైవ కార్యక్రమంలో పాల్గొని స్వామి కృపకు పాత్రులు కాగలరని మనవి చేశారు.

## ఇద్దరు సైబర్ నేరగాళ్లను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించిన సైబర్ క్రైమ్ పోలీసులు: పోలీస్ కమిషనర్



ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 20 (అక్షరంన్యూస్)

నిరుద్యోగ యువతను లక్ష్యంగా చేసుకొని మోసాలు చేస్తున్న ఇద్దరు సైబర్ నేరగాళ్లను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. నల్గొండ జిల్లాకు చెందిన పారేపల్లి సాయి కృష్ణ ఏ సాయి 26 సం,, అతని సహచరుడు పెట్రోల్ బంక్‌లో ఉద్యోగి అయిన రావులపాటి శివ, 21 సం, ఇద్దరు నిందుతులు హైదరాబాద్‌లోని ఎల్‌బీ నగర్‌లో నివాసం వుంటూ..

వెబ్‌సైట్‌లో వివిధ ఇంజినీరింగ్ కాలేజీల హెచ్ఓడీల సంబంధించిన ఫోన్ నెంబర్లు సేకరించి %ూణ% లకు ఫోన్ చేసి తమ పాత విద్యార్థిగా, %×దీవీ% కంపెనీలో ఉద్యోగం చేసినట్లుగాపరిచయం చేసుకుని కాలేజ్ విద్యార్థులకు పలు మల్టీనేషన్ కంపెనీలలో బ్యాక్ డోర్ ఉద్యోగ అవకాశం కల్పిస్తాని నమ్మించారు. కాలేజ్ హెచ్ వో డి లు సైతం వారి మాయలో పడి ఐటి కంపెనీలో ప్లేస్ మంట్ కోసం ఈ ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని సైబర్ నేరగాళ్ల ఇచ్చిన ఫోన్ నెంబరును అయా కాలేజ్ వాట్సప్ గ్రూపులో పోస్ట్ చేశారు. నిరుద్యోగ యువత/విద్యార్థులు కాలేజ్ హెచ్ వో డి లు ఇచ్చిన నెంబర్ కావడంతో నిర్భయంగా ఫోన్ నెంబర్ కు కాల్ చేశారు. విద్యార్థులకు ఉద్యోగం ఆశ చూపి వల వేసిన సైబర్ నేరగాళ్లు ముందుగా 35 వేలు చెల్లించాలని, కంపెనీ జీతం వచ్చిన తరువాత మరో 35 చెల్లించాలని నమ్మించి మోసం చేయడం మొదలుపెట్టారు. ఖమ్మం కు చెందిన ఇద్దరు యువతల నుండి 70 రూపాయలు %ఖూ×% పే ద్వారా చెల్లించారు. తదుపరి రోజు ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో మోస పోయినట్లు గుర్తించిన బాధితులు మార్చి 27 న చేసిన ఫిర్యాదుతో క్రైమ్ నెంబరు 04/2024 %ఖ/ా. 420 ఞూజ ు% సెక్షన్. 66(డి)ఐటీ చట్టం ప్రకారం సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. విచారణ చేపట్టిన సైబర్ క్రైమ్ పోలీసులకు ఖమ్మంతో పాటు కరీంనగర్, నల్గొండ, హైదరాబాదు, జగిత్యాల, గుంటూరు, రాజమండ్రి జిల్లాలో సుమారు 50 మంది బాధితులు వున్నట్లు గుర్తించామని తెలిపారు.%ఞూా%లో బెట్టింగ్‌కు, జాల్సలకు అలవాటు పడిన నిందుతులను చాకచక్యంగా ఖమ్మం కొత్త బస్‌స్టాండులో ఏప్రియల్ 18 న అదుపులోకి తీసుకొని ఏప్రియల్ 19న రిమాండ్ కు తరలించామని తెలిపారు. ఈ తరహా సైబర్ మోసాగాళ్లు ఎక్కడ కనిపించారని, చేసే ఫోన్ నెంబరుతో బ్యాంక్ అకౌంట్లు, ఫోన్ పే, గూగుల్ పే,%ఖూ×% అకౌంట్లు వుండవని తెలిపారు. సమయానుకూలంగా వ్యాపారుల దగ్గరకు వెళ్లి పలు వ్యాపారాలు చేస్తున్నట్లు నమ్మించి ఫోన్ లో నెట్‌వర్క్ సమస్య వుందని, ఫ్రెండ్స్ %ఖూ×% ద్వారా డబ్బులు మీ అకౌంట్ పంపిస్తారని, మీదగ్గర నుండి క్యాష్ ఇవ్వగలరని నమ్మించి నగదు తీసుకొని వెళ్తుంటాడని తెలిపారు. నిందితుల నుంచి మూడు సెల్?ఫోన్లను, లక్ష పది వేల రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లుగా తెలిపారు. ఇలాంటి సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైమ్ పోలీసులు సూచించారు.

సైబర్ క్రైమ్ మొదటి కేసు సమర్థవంతంగా ఛేధించిన సైబర్ క్రైమ్ ఏసీపీ ఫణింద్ర,సిఐ శివ కుమార్, ఎస్సైలు రంజిత్, విజయకుమార్ ను పోలీస్ కమిషనర్ అభినందించారు.

## అక్రమ నీటి సరఫరాపై చర్యలు : తహశీల్దార్ బొమ్మ రాములు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 20/ అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో అక్రమంగా నీటి సరఫరా చేస్తే సహించేది లేదని రాజేంద్రనగర్ తహశీల్దార్ బొమ్మ రాములు అన్నారు. శనివారం శివరాంపల్లి ప్రాంతంలో అక్రమంగా నీటి సరఫరా చేస్తున్న ప్లాంటును తహసీల్దార్ ఆదేశాల మేరకు రెవెన్యూ సిబ్బంది పోలీసుల సహకారంతో సీజ్ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ.. వేసవి నేపథ్యంలో ఎక్కడెక్కడ అక్రమంగా నీటిని సరఫరా చేస్తున్నారో గుర్తించి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎవరికైనా అక్రమ నీటి దందా గురించి తెలిస్తే తెలియజేయాలని, వాటిపై చర్యలు తీసుకుంటామన్నారు.









## మూడో రోజు 9 మంది అభ్యర్థుల నామినేషన్లు

**రిటర్నింగ్ అధికారి/కలెక్టర్ రాహుల్ రాజ్.**

మెదక్ బ్యూరో ఏప్రిల్ 20 (అక్షరం న్యూస్):

పార్లమెంట్ ఎన్నికల 2024 నామినేషన్ ల ప్రక్రియ లో భాగం గా మెదక్ పార్లమెంట్ స్థానానికి 3వ రోజు 9 మంది ఇండిపెండెంట్ అభ్యర్థుల నామినేషన్ దాఖలు చేశారని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. 1.గౌటి మల్లేష్

2.దుబాల శ్రీశైలం 3.కే సత్యనారాయణ గౌడ్, 4.చిక్కులపల్లి నవీన్

5.ఏ నాగమణి( రెండు సెట్లు )6.కొట్కూరు ప్రతాప్ 7.గొంది భుజంగం

8.ఏ లక్ష్మణ్ (ధర్మ సమాజ్ పార్టీ)9.బండపల్లి శ్రీనివాస్(సోషలిస్టు యూనిటీ సెంటర్ ఆఫ్ ఇండియా) (కమ్యూనిస్టు)పై అభ్యర్థులు నామినేషన్ వేశారని రిటర్నింగ్ అధికారికి కలెక్టర్ తెలిపారు.

## వరి ధాన్యం తడవకుండా చర్యలు చేపట్టాలి...

**డి ఆర్ డి ఓ, డిసిఓ, జిల్లా సివిల్ సప్లై మేనేజర్, వరి ధాన్యం సేకరణ అధికారులతో టెలికాన్ఫరెన్స్ లో**

**జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు**



మెదక్ బ్యూరో, ఏప్రిల్ 20( అక్షరం న్యూస్):

రానున్న రెండు రోజుల్లో తెలంగాణ జిల్లాలో వాతావరణ సమతుల్యతలతో వర్షాలు పడే అవకాశం ఉన్నందున రైతుల పండించిన ధాన్యం, తడవకుండా, నష్టపోకుండా నివారణ చర్యలు చేపట్టాలని అధికారుల ఆదేశించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నదాతలు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని అకాల వర్షాల వల్ల తడవకుండా చర్యలు చేపట్టాలని ,అదనపు టార్పిండ్లను అందుబాటులో పెట్టుకోవాలని, రిజిస్టర్ సక్రమంగా నిర్వహించాలని, ఉన్నతాధికారుల క్షేత్రస్థాయిలో పరిశీలనకు వచ్చినప్పుడు కొనుగోలు కేంద్రాల సమగ్ర సమాచారం కొనుగోళ్లు ,రవాణా, చెల్లింపుల రిజిస్టర్లు నిర్వహణ సక్రమంగా నిర్వహించాలన్నారు.

## కార్మికులకు గ్లౌజులు షూస్ పంపిణీ చేసిన మున్సిపల్ కమిషనర్ వేణు



ఖమ్మం// వైరా ఏప్రిల్ 20 (అక్షరంన్యూస్)

వైరా మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు శనివారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వేణు గ్లౌజులు షూస్ పంపిణీ చేశారు, ఈ సందర్భంగా కమిషనర్ వేణు మాట్లాడుతూ ప్రతి ఒక్క పారిశుద్ధ కార్మికుడు గ్లౌజులు షూస్ ధరించి పనిచేయాలని సూచించారు, ఈ కార్యక్రమంలో శానిటేషన్ అధికారి సైదులు, పలువురు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గెలుపేలక్ష్యంగా పనిచేయాలి

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు: కురుమ సాయిబాబా**



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఏప్రిల్ 20/అక్షరం న్యూస్: కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్య కర్త పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా అన్నారు శనివారం ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయ కులు కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చే శారు ఈ సందర్భంగా ఆయనమాట్లాడు తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్ గెలుపే లక్ష్యం గా కలిసికట్టుగా పనిచేసి భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు వినోద్ గౌడ్ జడ్పిటిసి ఉ షా గౌడ్ మాజీ జెడ్పిటిసి గయాజుద్దీన్ కాం గ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చెన్న లక్ష్మ ణ్ ప్రశాంత్ గౌడ్ రఫీఖ్ అజహర్ ఖాద్రి సజ్జా ద్ అలి ప్రశాంత్ గౌడ్ ఖాదర్ ఇంతియాజ్ గఫార్ గోపికృష్ణ తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 1530 రోజులు నిరాహార దీక్ష నడిపిన యోధునికి ఘన నివాళులు



ఓదెల /పెద్దపల్లి ఏప్రిల్ 20 (అక్షరం న్యూస్)

ఓదెల మండలం కొలనూర్ రైల్వే గేట్ దగ్గర తెలంగాణ ఉద్యమకారుడు తెలంగాణ రాష్ట్రం కోసం 1530 రోజులు నిరాహార దీక్ష శిబిరాన్ని నడిపిన పారుపల్లి వైకుంఠపతి 8వ వర్ధంతి సందర్భంగా మరియు భూహక్కులు , దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి ప్రాణాలు అర్పించిన ఇంద్రవెల్లి అమరవీరులకు కొవ్వొత్తులతో ఘనంగా నివాళులు అర్పించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్

ఈ సందర్భంగా మాట్లాడుతూ సుల్తానాబాద్ మండల కేంద్రంగా ఉద్యమాన్ని ఉధృతంగా చేసి ఎంతోమంది ఉద్యమకారులకు స్ఫూర్తినిచ్చిన చరిత్ర వైకుంఠపాతి అన్నది అని అన్నారు... వారి ఆశయాలను ముందుకు తీసుకపోతామని అన్నారు...

మరియు పోలీసు తూటాలకు నెత్తురోడి , మరో జలియన్ వాలా బాగ్ లా మారిన ఇంద్రవెల్లి అమరవీరుల ఉద్యమ త్యాగాలకు నిదర్శనం అని అన్నారు...

ఈ కార్యక్రమంలో గాజుల శివశంకర్ , కర్ర లక్మరెడ్డి , జిగురు రాజేందర్ , గుండేటి కిటస్వామి , కందుల అశోక్ , చోపరి రాజయ్య , కర్క మోహన్ రెడ్డి , మేకల సమయ్య , అత్తెపల్లి రాజు , సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలి

**యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు, సోన్నాయి టెంకం శివరామకృష్ణ**



కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా ఏప్రిల్ 20 అక్షరం న్యూస్: పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా గడ్డం వంశీకృష్ణ ను భారీ మెజార్టీతో గెలిపించాలని యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సోన్నాయి టెంకం శివరామకృష్ణ కోరారు. మండల కేంద్రంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ గ్రూపు రాజకీయాలను పక్కనపెట్టి వంశి గెలుపు లక్ష్యంగా పనిచేయాలని కేంద్ర మాజీ మంత్రి, దివంగత నేత కాకా వెంకటస్వామి మనుమడు గడ్డం వంశీకృష్ణ, చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, సరోజ దంపతులకు అయిన పెద్ద కుమారుడు తాత తండ్రి, అడుగుజాడల్లో రాజకీయాల్లో ప్రవేశించిన వంశీకృష్ణ పెద్దపల్లి స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో ఉన్నారని నాలుగు నెలల కింద జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో చెన్నూర్ నియోజకవర్గం నుంచి వివేక్ వెంకటస్వామి విజయం సాధించడంతో గడ్డం వంశీకృష్ణ క్రియాశీలక పాత్ర పోషించారని ఆ సమయంలో కేడర్ ను సమీపించడంలో ప్రచార వ్యూహాలు రచించి, అమలు చేయడంలో సక్సెస్ అయ్యి కాంగ్రెస్ హైకమాండ్ దృష్టిలో పడ్డారని తెలియజేస్తూ రానున్న లోక్ సభ ఎన్నికల్లో గడ్డం వంశీకృష్ణను అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించి పార్లమెంటరీ కి పంపాలని తెలియపరిచారు

## బతుకమ్మ చీరలకు సంబంధించిన నిధులు 50 కోట్లు విడుదలపై సీఎం రేవంత్ రెడ్డికి , మంత్రి తుమ్మలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్న కమర్తపు మురళి



ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 20 (అక్షరంన్యూస్)

ఖమ్మం : గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో రెండు మూడు సంవత్సరాలుగా బతుకమ్మ చీరలకు సంబంధించిన బకాయిలను సిరిసిల్ల మరమగ్గాల వారికి చెల్లించవలసినవి దాదాపు 300 కోట్ల ఉన్నాయని 2020 నుంచి 2024 వరకు మినిమం నాలుగు సంవత్సరాలు బతుకమ్మ చీరలు తీసుకోవడమే గాని వారికి బిఆర్ఎస్ ప్రభుత్వం బాకీలు చెల్లించలేదని అట్టి బాకిలలో 50 కోట్ల లను సీఎం రేవంత్ రెడ్డి , మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషితో నిధులు విడుదల చేశారని అందుకని వారికి తెలంగాణ పద్మశాలి సంఘం అధ్యక్షులు కమర్తపు మురళి పద్మశాలి బంధుమిత్రులు మరియు చేనేత కార్మికుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . సకాలంలో మిగతా బాకీలను కూడా చెల్లిస్తారని సీఎం రేవంత్ రెడ్డి మాట ఇచ్చారని అన్నారు . కాబట్టి చేనేత కార్మికులందరూ అధైర్య పడద్దని పేర్కొన్నారు . అలాగే గత ప్రభుత్వంలో ఆగిపోయిన చేనేత బంధు గాని , చేనేత బీమా గాని , చేనేత భరోసా గాని , త్రిఫ్ట్ స్కీం కు సంబంధించిన బకాయాలను కూడా చేనేత కార్మికులకు చెల్లించే విషయంలో ప్రస్తుత ప్రభుత్వం వెన్నుదండగా ఉంటదని ఆకాంక్షిస్తున్నామని అన్నారు .

## “ఇది పొరుగువారి హక్కు”..

### రోహిత్ శర్మ వ్యాఖ్యలపై అఫ్రిది రెస్పాన్స్



హైదరాబాద్,ఏప్రిల్20((అక్షరంన్యూస్)
ఇండియా–పాకిస్తాన్ మధ్య ద్వైపాక్షిక క్రికెట్ సంబంధాలపై ఇటీవల భారత కెప్టెన్ రోహిత్ శర్మ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరు దేశాల మధ్య క్రికెట్ మ్యాచుల్ని పున:ప్రారంభించడం వల్ల టెస్టు క్రికెట్‌కి పెద్ద ఊపునిస్తుందని ఆయన అన్నారు. ఈ వ్యాఖ్యలపై పాకిస్తాన్ మాజీ స్టార్ ప్లేయర్ షాహీద్ అఫ్రిది స్పందించారు. ఇరు దేశాల మధ్య నెలకొన్న రాజకీయ విభేదాల కారనంగా దశాబ్ధకాలంగా ద్వైపాక్షిక సిరీస్ జరగలేదు. క్లబ్ ప్రైరీ ఫైర్ పోడ్‌కాస్ట్ చర్చ సందర్భంగా.. ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ మైఖేల్ వాన్ రోహిత్ శర్మని ప్రశ్నిస్తూ%ూ% “భారతదేశం పాకిస్తాన్‌తో క్రమం తప్పకుండా ఆడటం టెస్ట్ క్రికెట్‌కి అద్భుతంగా ఉంటుందని మీరు అనుకోవడం లేదా..?” అని అడిగారు. ఈ ప్రశ్నకు రోహిత్ శర్మ బదులిస్తూ..” నేను దీన్ని పూర్తిగా నమ్ముతున్నాను, వారిది మంచి జట్టు, అద్భుతమైన బౌలింగ్ లైనప్ ఉంది. మంచి పోటీ ఇస్తుంది. చివరి టెస్ట్ 2007–08లో జరిగింది. పాకిస్తాన్‌తో ఆడటానికి నేను ఇష్టపడుతాను. ఇరు జట్ల మధ్య పోటీ గొప్పగా ఉంటుంది. ఐసీసీ ట్రోఫీల్లో వారితో ఆడుతున్నాము.” అని అన్నారు. రోహిత్ వ్యాఖ్యలపై అఫ్రిది స్పందిస్తూ ఇది సానుకూల ప్రకటన అని ప్రశంసించారు. భారత్–పాకిస్తాన్ మధ్య విభేదాలను పరిష్కరించడానికి క్రీడలు సహాయపడతాయని అన్నారు. “భారత కెప్టెన్ నుంచి ఇది సానుకూల ప్రకటన. అతను భారత రాయబారి కూడా. పాకిస్తాన్–ఇండియా మధ్య సంబంధాల గురించి మేము ఎప్పటి నుంచో చెప్పాము. క్రీడలు ముఖ్యంగా క్రికెట్ గురించి మాట్లాడాం. మేము భారత్ వెళ్లి క్రికెట్ ఆడేవాళ్లం ఇది సంబంధాలను పెంచుతుంది. మంచి సంబంధాలను కలిగి ఉండటం పొరుగువారి హక్కు” అని అఫ్రిది సమా టీవీతో అన్నారు.

## మహేంద్రుడి ఎంట్రీ అట్లుంటది మరి

### డికాక్ భార్య సాషా కీలక పోస్టు పోస్టు




హైదరాబాద్,ఏప్రిల్20((అక్షరంన్యూస్)
మహేంద్రసింగ్ ధోని.. ఈ పేరు గురించి క్రికెట్ అభిమానులకు ఎంత చెప్పినా తక్కువే. అది ఆ పేరుకున్న క్యాపబిలిటీ. మహేంద్రసింగ్ ధోని గ్రౌండ్ లో ఉంటే వచ్చే కిక్కే వేరు. శుక్రవారం నాడు ఐపీఎల్ 2024 సీజన్ లో భాగంగా లక్నో వేదికగా చెన్నై సూపర్ కింగ్స్, లక్నో సూపర్జెయింట్స్ మ్యాచ్ జరిగిన సంఘటన తెలిసిందే. ఇందులో లక్నో విజయం సాధించింది. అయితే శుక్రవారం నాడు మ్యాచ్లో లక్నో స్టేడియంలో మెజారిటీ ప్రేక్షకులు చెన్నై సూపర్ కింగ్స్ మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోని కి పెద్ద ఎత్తున సపోర్టుగా నిలిచి చెన్నై సూపర్ కింగ్స్ జెర్సీలు ధరించి ఆయన పట్ల ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. నిజానికి గ్రౌండ్ లోని దృశ్యాలను చూస్తే మాత్రం మ్యాచ్ ఖచ్చితంగా చెన్నై నగరంలో జరుగుతుందంటే కచ్చితంగా నమ్మేస్తారు. ఇలాంటి సమయంలో ధోని బ్యాటింగ్ కోసం గ్రౌండ్ లోకి వచ్చే సమయంలో అయితే చెవులు చిల్లులు పడటం ఖాయం. నిజంగా అలా ఉంటుంది ధోని క్రేజ్. శుక్రవారం నాడు ధోని గ్రౌండ్ లోకి రావడం కాస్త ఆలస్యమైన కేవలం 9 బంతులలో ఏకంగా మూడు ఫోర్స్, 2 సిక్సర్లు సహాయంతో 28 పరుగులు రాబట్టాడు. దాంతో గ్రౌండ్లో ధోని నామస్మరణ హోరెత్తింది.ఇక ఈ విషయం సంబంధించి.. తాజాగా లక్నో సూపర్ జెయింట్స్ ఓపెనర్, సౌత్‌ఆఫ్రికా స్టార్ క్రికెటర్ క్వింటన్ డికాక్ భార్య సాషా పోస్టు చేయడంతో అది కాస్త వైరల్ గా మారింది. మహేంద్రసింగ్ ధోని బ్యాటింగ్ చేసేందుకు గ్రౌండ్ లోకి వస్తున్న సమయంలో గ్రౌండ్ లోని ధ్వని తీవ్రత ఏకంగా 100 డెసిబల్స్‌ను దాటేసింది. గ్రౌండ్లో ఎక్కడ చూసినా ధోని నామస్మరణ. అలా కేవలం ఒక్క పది నిమిషాల పాటు ఇలాగే ఉండిపోతే మనలో ఎవరికైనా తాత్కాలిక వినికిడి లోపం రావడం ఖాయం అంటూ తన స్మార్ట్ వాచ్ చూపించిన సందేశాన్ని ఆవిడ పోస్ట్ చేసింది. అలాగే తల కొట్టుకుంటున్నట్లుగా ఓ ఎమోజిని కూడా జత చేసింది. ఇక ఈ పోస్టు చూసిన ధోని ఫ్యాన్స్ ఆ పోస్ట్ పై తెగ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. ధోని తలా అంటే ఓ ఎమోషన్.. అది కేవలం అతనికి మాత్రమే సాధ్యమవుతుందంటూ.. అందుకే జోరు, హోరు ఏదేమైనా మనోడి లెవలే వేరు అంటూ కామెంట్స్ వర్షం కురిపిస్తున్నారు.

## ఇరుజట్ల కెప్టెన్లకు బిసిసిఐ ఫైన్

ఐపీఎల్ 17 సీజన్ లో భాగంగా శుక్రవారం నాడు చెన్నై సూపర్ కింగ్స్, లక్నో సూపర్ జెయింట్స్ జట్ల మధ్య హోరాహోరి మ్యాచ్ జరిగింది. చివరకు లక్నో సూపర్ జెయింట్స్ విజయాన్ని అందుకుంది. లక్నోలోని ఏకనా స్టేడియం వేదికంగా జరిగిన ఈ మ్యాచ్ లో టాస్ గెలిచి మొదట సీఎస్కే ను బ్యాటింగ్ కు ఆహ్వానించింది లక్నో సూపర్ జెయింట్స్. దాంతో బ్యాటింగ్ మొదలుపెట్టిన చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ఆటగాళ్లు మొదటగా అంతగా రాణించలేదు. చివర్లో రవీంద్ర జడేజా అజయ అర్ధ శతకం, అలాగే మహేంద్ర సింగ్ ధోని 9 బంతులలో 28 పరుగులు చేయడంతో 20 ఓవర్లలో సిఎస్కే 6 వికెట్లు నష్టపోయి 176 పరుగులను చేయగలిగింది. ఇక లక్ష ఛేదనలో లక్నో బ్యాట్స్మెన్స్ మెరుపు ఇన్నింగ్స్ ని మొదలుపెట్టారు. ఇందులో భాగంగా జట్టు కెప్టెన్ రాహుల్, మరో ఓపెనర్ డికాక్ ఇద్దరు అర్ధ సెంచరీలు చేయడంతో వారి విజయం వైపు బాటలు వేశారు. ఇక చివర్ లో నికలస్ పురాన్, మార్కస్ స్టొయినిస్ కలిసి విజయాన్ని పూర్తి చేశారు. ఈ విషయం ఇలా ఉండగా.. ఈ మ్యాచ్ లో ఇరు జట్లు స్లో ఓవర్ రేట్ మైంటైన్ చేయడంతో ఐపీఎల్ ప్రకారం నిర్ణిత సమయంలో బౌలింగ్ పూర్తి చేయనందున ఇరుజట్ల కెప్టెన్లకు బిసిసిఐ ఫైన్ వేసింది.

# క్షణకాలం పాటు దినేష్ కార్తీక్ కి నోట వెంట మాటలు రాలేదు

హైదరాబాద్,ఏప్రిల్20((అక్షరంన్యూస్)
ప్రస్తుతం ఐపీఎల్ 17వ సీజన్ సజావుగా సాగుతుంది. కుర్ర బ్యాట్స్మెన్స్ వారే స్థానాల సుస్థిరం చేసుకోవడానికి ఎంతగానో శ్రమించి పరుగులను చేపడుతున్నారు.
ఇకపోతే ప్రస్తుత సీజన్లో రాయల్ ఛాలంజెర్స్ బెంగళూరు మరోసారి పేలవ ప్రదర్శనను చేస్తుంది. ఈ సీజన్ లో ఇప్పటివరకు ఏడు మ్యాచ్లు ఆడిన ఆర్సిబి కేవలం ఒక్క మ్యాచ్ మాత్రమే గెలిచి పాయింట్ల పట్టికలో చిట్టచివర ఉంది. ఈ క్రమంలో చివరి మ్యాచ్ ఆడిన ఆర్సిబి ప్లేయర్లు.. వారి తర్వాత మ్యాచ్ కొరకు ఏకంగా ఐదు రోజుల విరామ సమయం దొరికింది. దీంతో ఆటగాళ్లు కాస్త సరదాగా గడుపుతున్నారు. ఈ క్రమంలోనే ఆర్సిబి ఆటగాడు దినేష్ కార్తీక్ ప్రశ్న – జవాబులు అంటూ ఓ సరదా ప్రోగ్రాంని బెంగళూరు ఫ్రాంచైజ్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో దినేష్ కార్తీక్ తో విరాట్ కోహ్లీ, డూప్లిసిస్, రజత్ పటిదార్, హైదరాబాద్ స్టార్ బౌలర్ మహమ్మద్ సిరాజ్ లు పాల్గొన్నారు. అయితే ఇంటర్వ్యూలో భాగంగా దినేష్ కార్తీక్ మిగతా వారికి ఓ భిన్నమైన ప్రశ్న వేశాడు. ఇందులో భాగంగా క్రికెట్ లో కాకుండా ఇతర ఆటగాళ్లలో నా ఫేవరెట్ స్పోర్ట్స్ పర్సన్ ఎవరు అని



కార్తీక్ అడగగా.. దానికి వెంటనే కోహ్లీ సమాధానం చెబుతూ., ‘మీ భార్య’ అంటూ బదిలిచ్చాడు. దాంతో క్షణకాలం పాటు దినేష్ కార్తీక్ కి నోట వెంట మాటలు రాలేదు. ఆ తర్వాత తెరుకొని దినేష్ కార్తీక్ మాట్లాడుతూ.. ఇది కచ్చితంగా గొప్ప సమాధానం., కానీ నా మైండ్ లో వేరే సమాధానం ఉంది. కాకపోతే నేను దీనిని కాదని చెప్పలేని సమాధానం ఇచ్చేవు అని కార్తీక్ కోహ్లీని అన్నాడు. ఇకపోతే కార్తీక్ భార్య దీపిక పల్లికల్. ఈవిడ ఇండియా టాప్ ర్యాంక్ స్క్వాష్ ప్లేయర్. వీరిద్దరూ 2017లో వివాహం చేసుకున్నారు. వీరికి ఇరువురు పిల్లలు కూడా ఉన్నారు. ప్రస్తుతం ఈ సంభాషణకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

# టిమ్ డేవిడ్, పోలార్డ్‌లకు బీసీసీఐ భారీ షాక్

హైదరాబాద్,ఏప్రిల్20((అక్షరంన్యూస్)
ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకు ముంబై బ్యాటింగ్ కోచ్ కీరన్ పొలార్డ్, జట్టు బ్యాటింగ్ ఆల్ రౌండర్ టిమ్ డేవిడ్‌లకు బీసీసీఐ భారీ షాక్ ఇచ్చింది. ఏప్రిల్ 18న ముంబై ఇండియన్స్, పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో వీరిద్దరూ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించారంటూ భారీ జరిమానా విధించింది. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఐపీఎల్ నిబంధనలను ఉల్లంఘించి క్రీజులో ఉన్న సూర్యకుమార్‌కు డీఆర్ఎస్ తీసుకోమని డేవిడ్, పొలార్డ్ సైగలు చేశారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ ఇద్దరు సైగలు చేయడాన్ని గమనించిన పంజాబ్ కింగ్స్ జట్టు కెప్టెన్ సామ్ కరణ్.. ఈ చర్యను ఫీల్డ్ అంపైర్ దృష్టికి తీసుకెళ్లాడు. అయితే ఆ సమయంలో ఫీల్డ్ అంపైర్ కరణ్ మాటలను పెద్దగా పట్టించుకోలేదు. ఇప్పుడు నిబంధనలను ఉల్లంఘించినందుకు వీరిద్దరికి బీసీసీఐ జరిమానా విధించింది. దీని ప్రకారం వీరిద్దరూ మ్యాచ్ ఫీజులో 20 శాతం పెనాల్టీగా చెల్లించాలి. మ్యాచ్ రిఫరీ ముందు విచారణ సందర్భంగా టిమ్ డేవిడ్, పొలార్డ్ తమ తప్పును అంగీకరించారు. దీంతో ఇద్దరికి జరిమానాతో సరిపెట్టింది బీసీసీఐ. ‘ఇద్దరికి జరిమానా విధించాం. టిమ్ డేవిడ్ , పొలార్డ్ ప్రవర్తనా




నియమావళిలోని ఆర్టికల్ 2.20 ప్రకారం లెవల్ 1 నేరానికి పాల్పడ్డారు. దీని కారణంగా, డేవిడ్ మరియు పొలార్డ్‌లకు వారి మ్యాచ్ ఫీజులో 20 శాతం కోత విధించాం’ అని %ూూ% తెలియజేసింది. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అర్షదీప్ సింగ్ 15వ ఓవర్ వేశాడు. ఈ సమయంలో స్ట్రైక్‌లో ఉన్న సూర్యకుమార్‌కి డగౌట్ నుంచి వైడ్ బాల్ కోసం డీఆర్ఎస్ తీసుకోవాలని వారిద్దరూ సూచించారు. వీరిద్దరి సైగతో సూర్యకుమార్ డీఆర్ఎస్ తీసుకున్నారు. దీంతో అంపైర్ దానిని వైడ్‌గా ప్రకటించాల్సి వచ్చింది. దీనిపై పంజాబ్ కింగ్స్ కెప్టెన్ కూడా అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ వివాదం కారణంగా డేవిడ్, పోలార్డ్ లపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ట్రోలింగ్ కూడా జరిగింది.

# ఎన్ని కోట్లు ఖర్చైనా రోహిత్‌ను తీసుకుంటాం

హైదరాబాద్,ఏప్రిల్20((అక్షరంన్యూస్
ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్ 2024) సీజన్–17 ముగియకముందే, ఐపీఎల్ మెగా వేలం చర్చలు ప్రారంభమయ్యాయి. ఈ వేలానికి ముందు అన్ని ఫ్రాంచైజీలు తమ ఆటగాళ్లలో చాలా మందిని విడుదల చేయాల్సి ఉంటుంది. అంటే ఐపీఎల్ మెగా యాక్షన్ రూల్ ప్రకారం కేవలం నలుగురు ఆటగాళ్లను మాత్రమే జట్టులో రిటైన్ చేసుకునే అవకాశం ఉంటుంది. ఈ మెగా వేలంపై మరింత ఆసక్తి కలగ డానికి కారణం రోహిత్ శర్మ. ఈ ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ తరఫున రోహిత్ శర్మ సింగిల్ ప్లేయర్‌గా ఆడుతున్నాడు. గత పదేళ్లుగా ముంబై జట్టుకు కెప్టెన్‌గా కనిపించిన హిట్ మ్యాన్ ను ఈసారి కెప్టెన్సీ నుంచి తప్పించింది ముంబై ఫ్రాంచైజీ. ప్రస్తుతం అతనికి బదులుగా హార్దిక్ పాండ్యా ముంబై ఇండియన్స్ జట్టుకు నాయకత్వం వహిస్తున్నాడు. అందుకే రోహిత్ శర్మ వచ్చే ఏడాది ముంబై ఇండియన్స్‌కు ఆడదని వచ్చాయి. ఈ వార్తల మధ్య, %ూూ% 2025లో పంజాబ్ కింగ్స్ జట్టుకు హిట్‌మ్యాన్ నాయకత్వం వహిస్తాడనే వార్త వైరల్‌గా మారింది. ముంబై ఇండియన్స్‌తో మ్యాచ్ తర్వాత పంజాబ్ కింగ్స్ యజమాని ప్రీతి జింటా రోహిత్ శర్మతో మాట్లాడడమే ఈ వార్త వైరల్ కావడానికి ప్రధాన కారణం. వీరి ముచ్చట్ల తర్వాతే హిట్‌మ్యాన్ వచ్చే ఏడాది పంజాబ్ కింగ్స్‌కు ఆడనున్నాడనే వార్తలకు ప్రాధాన్యత ఏర్పడింది. ఇప్పుడు ఈ రూమర్స్ పై ప్రీతీ జింటా స్వయంగా స్పందించింది. ‘ప్రస్తుతం వస్తున్న పూర్తిగా




నిరాధారమైన, తప్పుడు . రోహిత్ శర్మ అంటే నాకు చాలా గౌరవం. నేను ఆయనకు పెద్ద అభిమానిని. కానీ పంజాబ్ కింగ్స్ జట్టులో చేరడం గురించి నేను అతనితో చర్చించలేదు లేదా అలాంటి ప్రకటన చేయలేదు. మా టీమ్ కెప్టెన్ శిఖర్ ధావన్ అంటే నాకు చాలా గౌరవం. ఇప్పుడు మా జట్టు చాలా బాగుంది. ప్రస్తుతం మా దృష్టంతా ఐపీఎల్ టైటిల్ గెలవడంపైనే ఉంది. కాబట్టి ఇలాంటి వార్తలను నమ్మవద్దు’ అని ప్రీతి జింటా సామాజిక మాధ్యమాల వేదికగా కోరింది.మెగా వేలం ఉంటుంది. ఒకవేళ రోహిత్ శర్మను ముంబై ఇండియన్స్ ముందు విడుదల చేస్తే, అతను వేలంలోకి రావొచ్చు. ఈ సమయంలో, కొన్ని ఫ్రాంచైజీలు హిట్‌మ్యాన్‌ను కొనుగోలు చేయడానికి ప్రయత్నిస్తున్నాయి. తద్వారా పంజాబ్ కింగ్స్ ఫ్రాంచైజీ కూడా రోహిత్ శర్మను కొనుగోలు చేసేందుకు ప్రయత్నిస్తుందని చెప్పవచ్చు.

## 42 ఏళ్లలోనూ జోరు ఏమాత్రం తగ్గేలేదుగా

హైదరాబాద్,ఏప్రిల్20((అక్షరంన్యూస్
ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్ 2024) చరిత్రలో మహేంద్ర సింగ్ చివరి ఓవర్‌లో మొత్తం 313 బంతులు ఎదుర్కొన్నాడు. ఈసారి ధోని బ్యాట్ కొట్టిన సిక్సర్ల సంఖ్య 65. అలాగే ఐపీఎల్‌లో చివరి ఓవర్లలో ధోనీ 772 పరుగులు చేశాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ మహేంద్ర సింగ్ ధోని ( సీజన్ 17 కొనసాగుతోంది. ఎకానా స్టేడియంలో లక్నో సూపర్‌జెయింట్‌తో జరిగిన మ్యాచ్‌లో, 18వ ఓవర్‌లో ధోని రంగంలోకి దిగి తుఫాన్ బ్యాటింగ్ ప్రదర్శనతో అభిమానులను అలరిస్తున్నాడు. కేవలం 9 బంతులు ఎదుర్కొన్న ఎంఎస్‌డీ 2 భారీ సిక్సర్లు, 3 ఫోర్లతో 28 పరుగులు చేశాడు. అంతకుముందు ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అతను 4 బంతుల్లో 4 భారీ సిక్సర్లతో 20 పరుగులు చేశాడు. ఇలా చివరి ఓవర్లో బౌండరీల వర్షం కురిపించిన ధోని.. మ్యాచ్ స్వరూపాన్నే మార్చేశాడు. 20వ ఓవర్లో ధోనీ బ్యాట్ కొట్టిన మొత్తం సిక్సర్ల సంఖ్య 65. అంటే ఐపీఎల్ చరిత్రలో ధోనీ తప్ప మరే బ్యాట్స్ మెన్ 20వ ఓవర్లో 50కి మించి సిక్సర్లు కొట్టలేదు. కానీ %మీాణ% ఇప్పటికే 65 సిక్సర్ల రికార్డు నెలకొల్పాడు. ఐపీఎల్‌లో ధోనీ 20వ ఓవర్‌లో ఇప్పటివరకు 313 బంతులు ఎదుర్కొన్నాడు. ఈసారి 53 ఫోర్లు, 65 సిక్సర్లు బాదాడు. దీని ద్వారా అతను 246.64 స్ట్రైక్ రేట్‌తో 772 పరుగులు చేశాడు. అలాగే ఈసారి ఐపీఎల్‌లో ధోనీ చివరి ఓవర్‌లో మొత్తం 16 బంతులు ఎదుర్కొన్నాడు. ఈసారి 6 భారీ సిక్సర్లు, 4 ఫోర్లు కొట్టాడు. అతను 356.25 స్ట్రైక్ రేట్‌తో 57 పరుగులు కూడా చేశాడు. మహేంద్ర సింగ్ ధోనీ గొప్ప ఫినిషర్ అనడానికి ఇదే నిదర్శనం.

## మెదక్‌లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన...

- ఎంపీ అభ్యర్థి నీలం మధు నామినేషన్ ర్యాలీ... వేలాదిగా వచ్చిన జనవాహిని.
- సీఎంకు స్వాగతం పలికిన..మంత్రులు దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ, ఎమ్మెల్యే రోహిత్, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, ఎంపీ అభ్యర్థి నీలం మధు...
- సిఎస్ఐ గ్రౌండ్ నుంచి...రాందాస్ చౌరస్తా వరకు సీఎం రోడ్ షో...



**మెదక్ బ్యూరో, ఏప్రిల్ 20(అక్షరం న్యూస్):** మెదక్ జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం పర్యటించారు. ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ నామినేషన్ ర్యాలీ సందర్భంగా సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హెలిక్యాప్టర్ ద్వారా మెదక్ లోని సీఎస్ఐ గ్రౌండ్స్ కు చేరుకున్న సీఎం గారిని మంత్రులు, నాయకులు రిసీవ్ చేసుకున్నారు. ముఖ్యమంత్రి హోదాలో తొలిసారిగా మెదక్ జిల్లాకు విచ్చేసిన ముఖ్యమంత్రి గారికి పూల బొకేలు అందించి, ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి ఆయన ప్రచార వాహనంలో మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ తో కలిసి రామదాస్ చౌరస్తా వరకు రోడ్ షో నిర్వహించారు. అక్కడ ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ లో ముఖ్యమంత్రి ప్రసంగించారు.

## సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడిగా కొమురయ్య గౌడ్



**పెద్దపల్లి టౌన్ ఏప్రిల్ 20 అక్షరం న్యూస్?:** తెలంగాణ రాష్ట్ర సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం సమావేశం పెద్దపల్లి నందన గార్డెన్ లో శనివారం నిర్వహించారు ఈ సమావేశంలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుగా పడాల కొమురయ్య గౌడ్ ప్రధాన కార్యదర్శిగా బొంగొని సదయ్య గౌడ్ లను రాష్ట్ర అధ్యక్షులు కోడూరి పరుశురాం గౌడ్ నియమించారు ఈసందర్భంగా నియామక పత్రాలు అందజేశారు నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులను పూలమాలలు శాలువాలతో సంఘం నాయకులు సభ్యులు ఘనంగా సత్కరించారు అనంతరం పడాల కొమురయ్య గౌడ్ మాట్లాడుతూ సంఘం నాయకుల సహకారంతో అన్ని గీత కార్మిక సంఘాలను కలుపుకొని త్వరలో జిల్లా సంఘంతో పాటు అనుబంధ సంఘాల ఎన్నిక పూర్తి చేస్తామని ప్రకటించారు కార్యక్రమంలో ఫౌండర్ సభ్యులు సింగం సత్తయ్య గౌడ్ గోపగాని సారయ్య గౌడ్ ముత్యం శంకర్ గౌడ్ తాళ్లపల్లి లింగయ్య గౌడ్ బాలసాని వెంకటేశం గౌడ్ గంగాధరి రమేష్ గౌడ్ వివిధ మండలాలకు చెందిన ముఖ్య గౌడ నేతలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సంఘం ప్రజా సంఘాల జేఏసీకి రాజీనామా

- చైర్మన్ గజ్జెల కాంతంకు సురేందర్ సన్నీ లేఖ



**పెద్దపల్లి టౌన్ ఏప్రిల్ 20 అక్షరం న్యూస్:** తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీకి రాజీనామా చేస్తున్నట్లు బొంకూరి సురేందర్ సన్నీ ప్రకటించారు శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో సన్నీ మాట్లాడుతూ ఇప్పటికే రాజీనామా లేఖను ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ గజ్జెల కాంతంకు పంపించి ఆమోదించాలని కోరినట్లు తెలిపారు 2001 నుంచి దళితుల సమస్యలపై ఉద్యమించానని తెలంగాణ ఉద్యమంలోనూ జేఏసీలో కీలకపాత్ర పోషించినట్లు వివరించారు వ్యక్తిగత కారణాలతోనే రాజీనామా నిర్ణయం తీసుకున్నానని ఇన్నాళ్లు తనకు సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు మాదిగలు చట్టసభల్లోకి రాకుండా కుట్ర జరుగుతుందని ఇక నుంచి మాదిగ జాతి యువతను చైతన్య పరిచి రాజ్యాధికారం కోసం మాదిగ శక్తి ద్వారానే కార్యక్రమాలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

## 3వ రోజు ఆరు నామినేషన్లు దాఖలు



**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ -20 అక్షరం న్యూస్:** 02-పెద్దపల్లి (ఎస్.సి.) పార్లమెంటు స్థానానికి మూడవ రోజు ఆరుగురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వతంత్ర అభ్యర్థులుగా గవ్వల శ్రీకాంత్, లింగాల లచ్చయ్య , మేకల అక్షయ్ కుమార్, జాడి ప్రేమ్ సాగర్ , కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కట్కూరి సందీప్ , పిపుల్స్ పార్టీ ఆఫ్ ఇండియా (డెమోక్రటిక్) పార్టీ అభ్యర్థిగా మోతే నరేష్ తలా ఒక సెట్ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారని, ఇప్పటి వరకు మూడు రోజులు కలుపుకొని పద మూడు మంది అభ్యర్థులు నామినేషన్ లు దాఖలు చేసినట్లు పెద్దపల్లి పార్లమెంటు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఆ ప్రకటనలో తెలిపారు.

## నారా చంద్రబాబునాయుడు పుట్టినరోజు వేడుకలు...



**సూర్యాపేట/నేరేడుచర్ల/ఏప్రిల్ 20 (అక్షరం న్యూస్):** తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు పుట్టినరోజు వేడుకలు నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్నె గ్రామంలో శనివారం తెలుగుదేశం పార్టీ మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు ఇంజమూరి వెంకటమ్మ ఆధ్వర్యంలో ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు సంపూర్ణ ఆయురారోగ్యాలతో వంద యేండ్లకు పైబడి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని మహిళలు భగవంతున్ని వేడుకున్నారు. ఇట్టి కార్యక్రమానికి నల్లగొండ పార్లమెంటు అధికార ప్రతినిధి ఇంజమూరి వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరైనారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ టీడీపీ అధ్యక్షులు యడవల్లి వెంకట కృష్ణ , వగ్గు సైదులు సిద్దపంగ బజారు ( బక్కయ్య ) ( శ్రీరాములు ) వలదాసు బాబు , ఇంజమూరి రమేష్ , ఇంజమూరి హరీష్ అమరారపు పుష్ప ఇంజమూరి రాములమ్మ , ఇంజమూరి పద్మ తదితరులు పాల్గొన్నారు.

# కోదండ రాముడి ప్రతిష్టాపన మహోత్సవాలు





- దివ్య మంగళ స్వరూపులకు పంచామృతాభిషేకాలు
- నేడు దేవతా మూర్తుల విగ్రహాలు, ధ్వజ స్తంభాల ప్రతిష్టాపన
- 25వేల మందికి మహా అన్నదానానికి ఏర్పాట్లు

**సూర్యాపేట/నేరేడుచర్ల/ ఏప్రియల్ 20 (అక్షరం న్యూస్):** నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలో అంగరంగ వైభవంగా జరుగుతున్న కోదండ రాముడి ఆలయ ప్రతిష్టాపన మహోత్సవాలు శనివారం రెండవ రోజుకు చేరుకున్నాయి. ఆలయ నిర్మాణ కమిటీ పర్యవేక్షణలో వేద పండితుల సారధ్యం లో అత్యంత భక్తిశ్రద్ధలతో కార్యక్రమాలు ఆహ్లాదకరంగా పండగ వాతావరణంలో జరుగుతున్నాయి. ఉదయం మండప పూజ, వేద స్వస్తి , మూలమంత్ర హోమాలు, మహాస్నవనం, మండప పూజలు శాస్త్రోక్తంగా సాంప్రదాయ బద్ధంగా జరిగాయి. పలువురు దంపతులు పీటలపై కూర్చొని హోమాల్లో , పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దేవతా మూర్తులకు ,మూల విరాట్ లకు, ధ్వజ స్తంభాలకు తాము వెంట తెచ్చుకున్న ఆవు పాలు, ఆవు నెయ్యి, తేనే తదితర పంచామృతాలతో సతీ సమేతంగా స్వహస్థాలతో అభిషేకించి పులకించి పోయారు. లినేడు వైభవంగా దేవతా విగ్రహాలు ధ్వజస్తంభాల ప్రతిష్టాపనలి ప్రతిష్టాపన మహోత్సవాలలో చివరి అంకమైన దేవతా మూర్తుల ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాలు ఆదివారం నిర్వహించనున్నారు. ఆధ్యాత్మికత తొణికిసలాడేలా నిర్మించిన ఆలయంలో వేద పండితులు నిర్ణయించిన ముహూర్తానికి దేవతామూర్తులను గర్భాలయంలోకి చేర్చి యంత్రస్థాపన అనంతరం ప్రాణ ప్రతిష్ట చేయనున్నారు. లినేడు 25వేల మంది భక్తులకు మహా అన్నదానంలిప్రతిష్టాపన మహోత్సవాలకు పట్టణ ప్రజలు బంధుమిత్రులు, ఆడపడుచుల తో కలిసి విశేష రీతిలో తరలి రానున్న భక్త జనాన్ని దృష్టిలో ఉంచుకొని ఆలయ కమిటీ భారీ ఏర్పాట్లు చేసింది. ఆలయ ప్రాంగణంతో పాటు పరిసర ప్రాంతాలన్నీ చలువ పందిళ్ళు వేశారు. ప్రతిష్టాపన మహోత్సవం అనంతరం 25 వేల మందికి ఏర్పాటుచేసిన మహా అన్నదాన కార్యక్రమం విజయవంతం కొరకు విశాలమైన స్థలంలో పెద్ద ఎత్తున స్టాల్స్ అలాగే వాహనాల పార్కింగ్ స్థలాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు.

## రక్తదానంతో ఆదర్శంగా నిలుస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు జమీల్ అహ్మద్



- ఆపరేషన్ నిమిత్తమై
- బి పాజిటివ్ రక్తం సకాలంలో అందజేత

**కామారెడ్డి జిల్లా/కామారెడ్డి: ఎల్లారెడ్డి/ఏప్రి ల్ 20/అక్షరం న్యూస్:** కామారెడ్డి జిల్లా కేం ద్రానికి చెందిన యశోద (43) కాలు ఆపరే షన్ నిమిత్తమై బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారికి కావాల్సిన రక్తం రక్తనిధి కేంద్రాలలో లభించకపోవడంతో వారి కు టుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్ట ర్ బాలును సంప్రదించడంతో ఆయన తా డ్వాయి మండలం కేంద్రంలోని సంగోజివా డి పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న ఎల్లారెడ్డి పట్టణ కేంద్రానికి చెందిన జమీల్ అహ్మద్ కు తెలియజేయ డంతో వెంటనే స్పందించి 26వసారి రక్తదా నం చేసి మానవత్వాన్ని చాటుకున్నారుఈ సందర్భంగా డాక్టర్ బాలుమాట్లాడుతూ కా మారెడ్డి జిల్లాలో కొందరు ప్రభుత్వ ఉపా ధ్యాయులు ప్రైవేటు కోచింగ్ సెంటర్లు సం ఘాల ముసుగులో చిట్టి వ్యాపారాలు రి యల్ ఎస్టేట్ వ్యాపారాలనూ చేస్తూ పాఠ శాలలకు సక్రమంగా వెళ్లకుండాసమాజం లో చెడ్డ పేరును తీసుకువస్తుంటే,కొందరు ఉపాధ్యాయులు మాత్రం మూడు నెలలకు ఒకసారి కచ్చితంగారక్తదానం చేస్తూ ఆపద లో ఉన్న వారి ప్రాణాలను కాపాడడం అభి నందనీయమని అన్నారు.ఒకవైపుప్రభుత్వ ఉపాధ్యాయుడిగా విధులను సమర్ధవం తంగా నిర్వహిస్తూనే కామారెడ్డి రక్తదాతల సమూహ ఉపాధ్యక్షుడిగా,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ డివిజన్ సెక్రెటరీగా ఎన్నో సా మాజిక సేవలను నిర్వహిస్తున్న ఉపాధ్యా యుడు జమీల్ అహ్మద్ కు తెలంగాణ టూ రిజం డెవలప్మెంట్ పూర్వ కార్పొరేషన్ చై ర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా,కామారెడ్డి జి ల్లా కలెక్టర్ రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షుడు జి తేష్ వి పాటిల్ తరఫున అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి ర క్తదాతల సమూహ సలహాదారుడు వెంక టరమణ టెక్నీషియన్లు సంతోష్ జీవన్ వెం కటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ పర్యవేక్షణ కరువు?

- ప్రభుత్వం మారిన పనితీరు మారలేదు!
- మంత్రి పోన్నం ప్రభాకర్ చెప్పిన మారని ఆసుపత్రి సూపరింటెండెంట్ పనితీరు.
- సిపిఐ ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలకు సిద్ధం.
- సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్.



**హుస్నాబాద్ /సిద్దిపేట ఏప్రిల్ 20(అక్షరం న్యూస్ ):** హుస్నాబాద్ నియోజకవర్గం కేంద్రంలోని ప్రభుత్వ 50 పడకల ఆసుపత్రిలో రోగులకు సరైన వసతులు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని గడిపె మల్లేశ్ అన్నారు.శనివారం నాడు ఆయన ఆసుపత్రి సందర్శించి, ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులు విధులకు సక్రమంగా హాజరు కాకుండా రోగుల పట్ల నిర్లక్ష్యం చేస్తున్నారని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమేష్ రెడ్డి నిర్లక్ష్యం పనితీరుకు అద్దం పడుతుందని ఆసుపత్రిలో ఖాళీ బెడ్ల మీద బెడ్ షీట్లు పెట్టి రోగులు ఉన్నచోట బెడ్లమీద బెడ్ షీట్ వేయకుండా రోగులకు ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆసుపత్రికి వచ్చే పేషెంట్ అటెండెన్స్ కి కూర్చోడానికి స్టూల్ కూడా లేవని ఆసుపత్రికి సరిపడా ఫర్నిచర్,బెడ్ షీట్లు,ప్యాడ్లు వెంటనే సమకూర్చాలని అందుకు సరిపడా నిధులు మంజూరు కోసం తెలంగాణ రాష్ట్ర రావాణా ,బిసి సంక్షేమ శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ కృషి చేయాలని ప్రజా రోగ్యం పట్ల నిర్లక్ష్యం చేస్తున్న ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమేష్ రెడ్డి పైచర్యలు తీసుకోవాలని గడిపె మల్లేశ్ డిమాండ్ చేశారు.

## హుస్నాబాద్‌లో ఘనంగా నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు..



**హుస్నాబాద్ /సిద్దిపేట ఏప్రిల్ 20(అక్షరం న్యూస్ ):** తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు 74వ జన్మదినం సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ బత్తుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో హుస్నాబాద్ పట్టణంలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. అనంతరం బత్తుల శ్రీనివాస్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో ఆనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని,ఒక్క గొప్ప విజన్ తో టెక్నాలజీ పరంగా హైటెక్ సిటీ, సైబరాబాద్ వంటివి నిర్మించి నిరుద్యోగులకు అనేక ఉద్యోగ అవకాశాలు కల్పించాడని, చంద్రబాబు హయాంలో జరిగిన అభివృద్ధిని నేటికి రాష్ట్రంలో ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని కొనియాడారు. చంద్రబాబు ఇలానే ఆయురారోగ్యాలతో చల్లగా ఉండి,ప్రజలకు మరింత సేవ చేయాలని ఆ భగవంతున్ని వేడుకుంటున్నాను అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు వరయోగుల శ్రీనివాస్, మండల కార్యదర్శి బత్తుల శంకర్,ఉపాధ్యక్షులు ఆకుల వెంకటేష్,నాయకులు నర్సిరెడ్డి,రాజ్ కుమార్, ఎం.డి హాసన్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మలపై దాడికి కుట్ర పన్నడం హేయమైన చర్య..



- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారెళ్ళ లక్ష్మణ్ రావు



**ఖమ్మం /తల్లాడ ఏప్రిల్ 20 (అక్షరంన్యూస్):** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పై కొందరు దుండగులు దాడికి కుట్ర పన్నడం హేయమైన చర్య అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారెళ్ళ లక్ష్మణరావు అన్నారు. శనివారం తల్లాడ మండలం అన్నారుగూడెంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత ఆయనకే దక్కుతుంది అన్నారు. ముగ్గురు ముఖ్యమంత్రుల క్యాబినెట్ లో మంత్రిగా పనిచేసిన సుదీర్ఘ అనుభవం ఉన్న నాయకుడిపై ఇలాంటి దాడికి కుట్ర పన్నడం పిరికిపంద చర్యగా అభివర్ణించారు. జిల్లాలో ఇటువంటి నీచమైన రాజకీయాలు ఏనాడు జరగలేదని అభివృద్ధి ప్రదాతపై కుట్ర పొందటం ఎవరు సహించబోరని హెచ్చరించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు రెండు రాష్ట్రాల ప్రజలకు సుపరిచితులుగా మంత్రి తుమ్మల ఉన్నారని గుర్తు చేశారు. ఇటువంటి కుట్రలకు పాల్పడిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కుట్రకు సూత్రధారులు ఎవరో త్వరలోనే తెలుస్తుందని, వారికి తొందరలోనే తగిన గుణపాఠం చెప్తారని ఆయన హెచ్చరించారు.

## ఏప్రిల్ 25న పట్టుబడిన 5 వాహనాల వేలం

**- జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి ఆర్.మహిపాల్ రెడ్డి**

**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ -20 అక్షరం న్యూస్:** వివిధ కేసులలో పట్టుబడిన 5 వాహనాలను ఏప్రిల్ 25న ఉదయం 11 గంటలకు పెద్దపల్లి ఎక్సైజ్ స్టేషన్ లో వేలం వేస్తున్నట్లు జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి ఆర్.మహిపాల్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.వేలం వేయు వాహనాలలో హెూండా షైన్, బజాజ్ పల్సర్, హీరో గ్లామర్, హెూండా సిబి ట్విస్టర్ వాహనాలు రోడ్డు వర్త్ కండిషన్లో, టివిఎస్ స్టార్ సిటీ వాహనం స్క్రాప్ కండిషన్ లో ఉన్నట్లు, ఆసక్తి గలవారు వేలంలో పాల్గొనాలని జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి ఆర్.మహిపాల్ రెడ్డి ఆ ప్రకటనలో తెలిపారు.

## ఉపాధిహామీ చెరువు పూడిక పనులు పరిశీలన



**కరీంనగర్/సైదాపూర్,ఎప్రిల్20(అక్షరం న్యూస్):** మండలంలోని వెన్నెంపల్లి,జాగిరిపల్లి గ్రామాలలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద చెరువులలో పూడికతీత పనులను కమిషనర్ పంచాయతీరాజ్ కార్యాలయం కరీంనగర్ జిల్లా ప్రత్యేకఉపాధిహామీ అధికారి అభయ్ కుమార్,డీఆర్డిఓ శ్రీధర్ లు శనివారం పరిశీలించారు.పని ప్రదేశంలో కూలీలతో ప్రత్యక్షంగా మాట్లారు.మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద చేపడుతున్న పనుల ద్వారా ఉపాధి హామీ కూలీలకు ఏ విధంగా చేయూత నిస్తోందో,పనులు జరుగుతున్న తీరును పరిశీలించారు.గ్రామస్థాయిలో అందరు వినియోగించు కోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు డిఆర్డిఓ సంధ్యారాణి,ఎంపీడీఓ యాదగిరి,ఏపీవో రాణి,ఈసీ,టిఏలు,పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల ఇంటింటి ప్రచారం...




**మెదక్ బ్యూరో, పెద్దశంకరంపేట్, ఏప్రిల్ 20(అక్షరం న్యూస్):** పెద్ద శంకరంపేట మండల పరిధిలోని కమలాపూర్.. ఇస్రానాయక్ తాండ.. మండల కేంద్రమైన పెద్ద శంకరంపేటలో శనివారం మండల బిజెపి అధ్యక్షులు కోణం విట్టల్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరుగుతూ జహీరాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నారు.. బిజెపితోనే సుస్థిర దేశాభివృద్ధి సాధ్యమవుతుందని... కేంద్ర ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు... ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు శ్రావణ్ కుమార్... రాజు కిషన్ ఎర్ర శ్రీహరి బొగుడాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

**- తాసిల్దారు బి యాకన్న**



**ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 20(అక్షరం న్యూస్):** ఓదెల మండల తాసిల్దార్ బి యాకన్న ఆధ్వర్యంలో ఓటు అక్కుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మండల తాసిల్దార్ కార్యాలయం నుండి ఓదెల గ్రామ అంబేద్కర్ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు అనంతరం ఓటు హక్కు పై ప్రతిజ్ఞ చేయించారు అనంతరం తాసిల్దార్ బి యాకన్న మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటు వేసే హక్కును రాజ్యాంగం మనకు కల్పించిందని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ప్రజాస్వామ్యానికి ఓటే పునాది పోలింగ్ రోజున ప్రభుత్వం సెలవు దినం ఇస్తుందని దేశం రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించడానికి ఓటే ఉపయోగపడుతుందని డబ్బుకు మద్యానికి ఓటు అమ్ముకోకూడదని నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు ఓటు ప్రజాస్వామ్యానికి పునాది ఓటు అనే రెండు అక్షరాల పదం దేశ చరిత్రనే మార్చేస్తుందని ఓటుకు కులమతా ప్రాంత లింగా జాతి భాష అనే బేధం లేకుండా దేశంలో నివసించే 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరులందరికీ భారత రాజ్యాంగం ఆర్టికల్ 326 ద్వారా ఓటు హక్కును కల్పించిందని అందుకోసమే ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బి యాకన్న ఎంపీడీవో జీ తిరుపతి. మండల వైద్యాధికారి సాహబేజిఖాన్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ బి రాజేందర్.. నర్సింగం రెవిన్యూ స్టాఫ్ రామ్మూర్తి కిరణ్ మౌనిక రజిత కృష్ణ బాపు రాజం హైదర్ మరియు వివిధ గ్రామాల బిఎల్వోలు వివిధ గ్రామాల రేషన్ డీలర్లు అంగన్వాడి ఆశా వర్కర్స్ మండల పరిషత్ సిబ్బంది వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అసెంబ్లీ సెగ్మెంట్ స్ట్రాంగ్ రూములకు ఈవీఎం యంత్రాల తరలింపు

**- పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్**



**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ -20 అక్షరం న్యూస్:** అసెంబ్లీ సెగ్మెంట్లలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములకు ఈవీఎం యంత్రాలను తరలిస్తున్నామని పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో గోదాం నెంబర్ 3 లోని ఈవిఎం గోదాంను పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి పరిశీలించారు.

పెద్దపల్లి జిల్లా పరిధిలో ఉన్న 3 అసెంబ్లీ సెగ్మెంట్ల స్ట్రాంగ్ రూమ్ లకు మొదటి ఈవిఎం ర్యాండమైజేషన్ లో కేటాయించిన ఈవిఎం యంత్రాలను తరలిస్తున్నామని, రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ కు కేటాయించిన 325 బ్యాలెట్ యూనిట్లు, 325 కంట్రోల్ యూనిట్లు, 364 వివిప్యాట్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, టిటిఎస్, ఎన్టిపిసి లో స్ట్రాంగ్ రూమ్ లో భద్ర పర్చడం జరుగుతుందని అన్నారు. మంథని అసెంబ్లీ సెగ్మెంట్ కు కేటాయించిన 362 బ్యాలెట్ యూనిట్లు, 362 కంట్రోల్ యూనిట్లు, 406 వివిప్యాట్లు జెఎన్టియు కళాశాలలో, పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ కు కేటాయించిన 362 బ్యాలెట్ యూనిట్లు, 362 కంట్రోల్ యూనిట్లు, 406 వివిప్యాట్లు పెద్దపల్లి లోని వ్యవసాయ మార్కెట్ యార్డులో భద్ర పర్చడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట తహసిల్దార్ రాజ్ కుమార్, సంబంధిత అధికారులు, వివిధ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు చక్కటి అవకాశం

**- షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మూడు నెలల ఉచిత కోచింగ్...**

**మహబూబాబాద్/కేసముద్రం/ఏప్రిల్ 20/అక్షరం న్యూస్:** షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గ్రూప్ 1,గ్రూప్ 2,గ్రూప్ 3,గ్రూప్ 4,డిఎస్సి పరీక్షలకు మూడు నెలల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు,అర్హులైన వారి నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి పూర్ణచందర్ తెలిపారు.కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలో నిరుద్యోగ యువకులకు ఉచిత కోచింగ్ పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పూర్ణచందర్ మాట్లాడుతూ.. జిల్లాలో డిగ్రీ పాసైన ఎస్సీ నిరుద్యోగ యువతీ యువకులకు మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాలలో ఉచితంగా కోచింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు.కోచింగ్ తో పాటు ఫ్రీ భోజనం,వసతి,సిలబస్ బుక్స్ అందివ్వనున్నట్లు తెలిపారు.దరఖాస్తుకు జతపరచవలసినవి స్టడీ, ఆధార్,కుల,ఆదాయ సర్టిఫికెట్స్ జిరాక్స్ సెట్స్ 2, వీటితోపాటు రెండు ఫోటోలు ఇవ్వాలని పేర్కొన్నారు. జిల్లాలోని డిగ్రీ పాసైన ఎస్సీ నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.సంప్రదించవలసిన నెంబర్ 9493466133. ఈ కార్యక్రమంలో పుచ్చకాయల




రామ్,మంద శ్రీను,మంద ప్రవీణ్,మంద అఖిల్,ఇసంపల్లి అనూష,మంద విగ్నేష్,మంద సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# మతం మంచిని మానవత్వాన్ని నేర్వాలి

**- భిన్న మతాలూ, విభిన్న సంస్కృతులకు నిలయం భారత్ : ఎస్.కె.బాసిత్ ? జమాఅతే ఇస్లామి హింద్ రుద్రంపూర్ శాఖ ఆధ్వర్యంలో రామవరంలో ఘనంగా ఈద్ మిలన్ కార్యక్రమం**

**భద్రాద్రి జిల్లా/ చుంచుపల్లి /ఏప్రిల్.20/ అక్షరం న్యూస్:** మతం మంచిని మానవత్వాన్ని నేర్వాలని, మనందరి సృష్టి కర్త అయిన దేవుడు ఒక్కడే నని జమాఅతే ఇస్లామి హింద్ అధ్యక్షులు షేఖ్ అబ్దుల్ బాసిత్ ఉద్ఘోధించారు. జమాఅతే ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో, స్థానిక రామవరంలోని సుభాష్ చంద్రబోస్ నగర్ లో ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో జరిగిన ఈద్ మిలన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన బాసిత్ మాట్లాడుతూ అందరికీ సృష్టి కర్త అయిన దేవుడు ఒక్కడే అని ,

భిన్న మతాలూ, విభిన్న సంస్కృతులకు నిలయం అయిన భారత్ దేశం లో ఒకరి పండుగలను మరోకరు గౌరవించుకుంటూ కలిసి మెలిసి సుఖసంతోషాలను పంచకుంటేనే సమాజంలో శాంతి సామరస్యాలు వెల్లివిరుస్తాయని అన్నారు.

సామాజిక కార్యకర్త బత్తుల శ్రీనివాస్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి జీవించినప్పుడే సమాజంలో సుఖసంతోషాలు శాంతి సామరస్యాలు వెల్లివిరుస్తాయని అన్నారు. అన్ని మతాలు మానవతా విలువలే బోధిస్తున్నాయని వాటి ఆచరణలో పెట్టడమే నిజమైన భక్తి అని అన్నారు .

లెక్చరర్ శ్రీనివాస్ మాట్లాడుతూ నేడు సమాజంలో మంచి కన్నా చెడు



ఎక్కువగా ప్రచారం జరుగుతోందని, ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రతి వీధి లో మంచి విషయాలు వ్యాపింప చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మసీదు అధ్యక్షుడు బాబా, మస్తాన్, అక్బర్, జావీద్, సంజీవ్, శంకర్ రెడ్డి, అఫ్జల్, జమాత్ జిల్లా మహిళా అధ్యక్షురాలు పర్వీన్, ఫాతిమా, షేహనాజ్, శీరీషా, సర్వస్వతి, అనితా , మంగీలాల్, షమీం, రబ్బానీ, అజ్మత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ సీఎం చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు..

**ఖమ్మం/ వైరా ఏప్రిల్ 20 (అక్షరంన్యూస్):** ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వైరా నియోజకవర్గ కన్వీనర్ చెరుకూరి చలపతిరావు పార్టీ నాయకులు జన్మదిన వేడుక సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా నియోజకవర్గ కన్వీనర్ చెరుకూరు చలపతిరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ నేత చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ లో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టటం ఖాయమని అన్నారు చంద్రబాబు నాయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా రాష్ట్ర అభివృద్ధికి కృషి చేశారని అన్నారు.

పేదల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో కూడా తెలుగుదేశం పార్టీ బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సురేందర్ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# విద్యార్థికి సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అవసరం

**- కరస్పాండెంట్ వి రాజమహేందర్ రెడ్డి.**

**నాగర్ కర్నూల్ జిల్లా/తెలకపల్లి/ఏప్రిల్ 20(అక్షరం న్యూస్):** మారుతున్న పరిస్థితులు దృష్ట్యా భవిష్యత్తులో ప్రతి రంగంలో రాణించాలంటే ప్రతి విద్యార్థికి సాంకేతిక పరిజ్ఞానం, వ్యక్తిత్వ వికాసం అవసరమని సి ఎల్ ఆర్ విద్యాసంస్థ కరస్పాండెంట్ వి రాజ మహేందర్ రెడ్డి, డైరెక్టర్ జిల్లెల్ల రాజేందర్ రెడ్డి లు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఆర్ జి రెడ్డి జూనియర్ కళాశాలలో ఉచిత కంప్యూటర్ శిక్షణ, వ్యక్తిత్వ వికాసం తరగతులను డైరెక్టర్ జిల్లెల్ల రాజేందర్ రెడ్డి తో కలిసి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల నుండి కళాశాల విద్యార్థుల వరకు అందరూ కంప్యూటర్ శిక్షణ పొంది తగిన మెలకువలు నేర్చుకోవాలని కోరారు. మారుతున్న కాలంతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవోర్చుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. కాబట్టి సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకొా వడం వలన ఉపాధి అవకాశాలు మెరుగుపడే అవకాశం ఉందన్నారు. సిఎల్ఆర్ విద్యాసంస్థల అధ్యక్షులు శ్యాంసుందర్ రెడ్డి,నేతృతంలో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు



ఉచితంగా ఈ శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని తెలిపారు. అంతేకాకుండా ఈ విద్యాసంస్థలో గత 3 సంవత్సరాలుగా ఇంటర్,డిగ్రీ విద్యార్థులు విశేషమైన ప్రతిభ కనబరచడం జరిగిందని తెలిపారు. ఆయనతోపాటు కళాశాల ప్రిన్సిపల్స్ మర్యాద ప్రకాష్ రెడ్డి, సందీప్ కుమార్, అధ్యాపకులు వెంకటేశ్వర్లు, భాస్కర్ రెడ్డి, వెంకటేష్ విద్యాసంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ, బీఆర్ఎస్‌లకు ఓట్లడిగే నైతిక హక్కులేదు..

**- కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్**



**ఖమ్మం/ వైరా ఏప్రిల్ 20 (అక్షరంన్యూస్):** పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ లకు ఓట్లడిగే నైతిక హక్కు లేదని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పరికపల్లి శ్రీనివాస్ అన్నారు. ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం పెద్దమునగాల లో శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... కేంద్రంలో పదేండ్లు అధికారంలో ఉన్న బీజేపీ తెలంగాణకు చేసిందేమీ లేదన్నారు. భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అయిన భారతదేశంలో మతాల మధ్య చిచ్చుపెట్టి ఓట్లు దండుకోవాలని చూస్తున్నదన్నారు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలిస్తామని నిరుద్యోగులకు హామీ ఇచ్చిన బీజేపీ ఉద్యోగాల కల్పనలో విఫలమైందన్నారు. విభజన హామీలు అమలు చేయకుండా, అన్నిరంగాల్లో తెలంగాణకు అన్యాయం చేసిన బీజేపీ నేతలు ఏ మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతారని పరికపల్లి శ్రీనివాస్ ప్రశ్నించారు. కేంద్రంలోని బీజేపీ పెద్దలు ప్రశ్నించే ప్రతిపక్ష నేతలపై ఈడీ, సీబీఐలను ఉసిగొల్పి ప్రతిపక్ష పార్టీలను నిర్వీర్యం చేస్తూ రాక్షసానందం పొందుతున్నారని పరికపల్లి అన్నారు. "నిన్నటివరకు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఏది చేసినా ఒప్పేనటా, ఆనాడు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను చేర్చుకున్నారు. ఇవాళ అదే పని కాంగ్రెస్ చేస్తే తప్పన్నట్లు మాట్లాడుతున్నారు. అధికారం పోయేసరికి కేటీఆర్ అసహనంతో మాట్లాడుతున్నారు. రాష్ట్రంలో రైతులకు ఎలాంటి సమస్యలు లేకున్నా, వీళ్లే కృత్రిమంగా సమస్యలు సృష్టిస్తున్నారు." అని పరికపల్లి శ్రీనివాస్ దుయ్యబట్టారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల అభ్యర్థులను మరోసారి ఓడించి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని పరికపల్లి శ్రీనివాస్ హెచ్చరించారు.

# భారత దేశం అనేక మతాల సాంప్రదాయాల నిలయం





- జమాఅతె ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో ఖమ్మం ఉర్దూఘర్ లో ఘనంగా ఈద్ మిలన్ కార్యక్రమం
- ఈద్ మిలన్ కార్యక్రమం ప్రజల మధ్య ఐకమత్యం, మతసామరస్యాన్ని పెంపొందిస్తాయి మంత్రి : తుమ్మల
- మనందరం పరస్పరం సోదరులుగా మెలుగుతూ ధర్మ మార్గంలో నడవాలి : ఇంగువ అజయ్ కుమార్ శర్మా
- తన వలె తన పొరుగు వారిని ప్రేమించాలి పాస్టర్ : జాకబ్ సుధీర్ కుమార్
- దివ్య ఖుర్ఆన్ బోధనలు సర్వ మానవాళికి మార్గదర్శకం రాష్ట్ర సలహా మండలి సభ్యులు : సాదిఖ్ అహ్మద్

**ఖమ్మం జిల్లా/ ఖమ్మం/ ఏప్రిల్.20 / అక్షరం న్యూస్:** భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలు చాలా గొప్పవని ఈ విషయంలో భారతదేశం మిగతా దేశాలకు ఆదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ , మార్కెటింగ్ మరియు చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం సాయంత్రం ఖమ్మం ఉర్దూఘర్ షాదీ ఖానాలో జమాఅతె ఇస్లామి హింద్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు జైనుల్ పాషా అధ్యక్షతన జరిగిన ఈద్ మిలన్ (పండగ కలయిక ) కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు .ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఈద్ మిలన్ కార్యక్రమం చాలా గొప్పదని, దీని ద్వారా సమాజంలో ప్రజల మధ్య ఐకమత్యం, మతసామరష్యం, సోదరబావము పెంపొందుతాయన్నారు. అందుకే భారతదేశము అనేక మతాల సాంప్రదాయాల నిలయమని భిన్నత్వంలో ఏకత్వం అని దీని ప్రత్యేకత అని దీని అందరూ కాపాడుకోవాలని అన్నారు .ముఖ్య వక్తగా విచ్చేసిన హనుమాన్ దేవాలయం పూజారి ఇంగువ అజయ్ కుమార్ శర్మా మాట్లాడుతూ మనం మంచి వ్యక్తులుగా మారాలంటే తప్పనిసరిగా దైవ సూత్రాలు ఆధారంగా జీవించాలన్నారు మనందరికీ సృష్టికర్త ఒకడని, ఆయన మాటల్ని మనం అర్థం చేసుకోలేకపోవటం వల్లే సమాజంలో అలజడలు చెలరేగుతున్నాయన్నారు. మనిషి సత్యం మాట్లాడుతూ ధర్మంగా బ్రతకాలని, మనందరం పరస్పరం సోదరులుగా మెలుగుతూ ధర్మ మార్గంలో నడిస్తే దేవుడు కూడా సంతోషిస్తాడన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు నిర్వాహకులను అభినందించారు. మరొక అతిథి చర్చి పాస్టర్ జాకబ్ సుధీర్ కుమార్ మాట్లాడుతూ బైబిల్ గ్రంథం కూడా పరమత సహనాన్ని సోదర భావాన్ని బోధిస్తుందన్నారు .మనిషి తన వలె తన పొరుగు వారిని ప్రేమించాలన్నారు. పరస్పరం సోదరులుగా మెలుగుతూ దైవ సూత్రాల ప్రకారం జీవితం గడిపితే సుఖ సంతోషాలతో ఉంటామన్నారు. చివరిగా జమాఅతె ఇస్లామి హింద్ రాష్ట్ర సలహా మండలి సభ్యులు సాదిఖ్ అహ్మద్ మాట్లాడుతూ మనందరి సృష్టి కర్త అయిన దేవుడు ఒక్కడేనని, మనమంతా ఒక్కటేనని, కులమతాలకు అతీతంగా ఒకరి సుఖదుఃఖాలను మరోకరు పంచుకుంటూ కలిసి మెలిసి జీవించినప్పుడే సమాజంలో శాంతి సామరస్యాలు వెల్లివిరుస్తాయని అన్నారు. మనుషులంతా ఒక్కటేనని, కులమతాల హెచ్చుతగ్గులు లేవని, ఉన్నదాంతో తృప్తి పడుతూ, మంచివారిగా జీవించాలని, రంజాన్ ఉపవాసాలు శిక్షణ ఇస్తాయని అన్నారు. ఒకరి పండుగలు పర్వదినాలు మరోకరు పంచుకుంటే ప్రేమానురాగాలు ఆప్యాయత అనుబంధాలు పెరుగుతాయని అన్నారు. దివ్య ఖుర్ఆన్ బోధనలు మానవాళికి ఇహంలోనూ, పరంలోనూ దారిచూపుతాయని, మంచి, చెడుల విచక్షణ చూపే ఈ గ్రంథం రమజాన్ నెలలో అవతరించిందని అందుకుగాను రమజాన్ నెలకు ప్రాముఖ్యం లభించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్ అర్ జీవన్ కుమార్ , బుద్దిస్ట్ పిడమర్తి వి సిద్దార్ధ , జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ సమి, ఖిల్లా, ఇంద్రనగర్, ఇస్లాంపేట అధ్యక్షులు అబ్దుల్ మలిక్, అబ్రార్ అలీ, షేక్ రఫీ సభ్యుల , ఖలిల్ అహ్మద్ ఖాన్, అబ్దుస్ సుబూర్, అబ్దుల్ ముజీబ్ ,యూసఫ్ షరీఫ్, గౌస్ ,నిజాముద్దీన్, జిల్లా మహిళా అధ్యక్షురాలు అస్మా అన్జుమ్, ఖిల్లా, ఇంద్రనగర్, ఇస్లాంపేట అధ్యక్షురాలు అస్ఫియ అన్జుమ్, హుస్సేన్ బీ, ఖాసిమ షాహిన్, సభ్యులు గౌసియ, నస్రీన్ , హాజిరా, సీమ అతహర్ , అఫ్రోజ్, సమీన, ఆరిఫా, జాహెరా స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షులు అమీర్ ఒసామా, పట్టణ అధ్యక్షులు అబ్దుల్ హాలీం, గర్ల్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ పట్టణ అధ్యక్షురాలు ఖదిజతుల్ కుబ్రా , సెక్రటరీ సీమా నాజనీన్, యం పి జె జిల్లా అధ్యక్షులు ఖాసిం, రాయల నాగేశ్వరావు ,సాదు రమేష్ రెడ్డి ,తుపాకుల ఎలగొండ స్వామి, పుచ్చకాయల వీరభద్ర, మహమ్మద్ అశ్రిఫ్ , అహసన్, చంద్ర శేఖర్ , రాము, మధు,వెంకన్న మరియు పట్టణ పలువురు ముస్లిం మరియు ముస్లిమేతర సోదరులు పాల్గొన్నారు.

# ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

- చదువుతో సామాన్యుడు శక్తివంతంగా మారవచ్చు
- విద్యతోనే సమాజంలో గౌరవం,ముందడుగు సాధ్యం
- శాస్త్రీయ ప్రణాళిక పునశ్చరణతో పరీక్షల్లో విజయం
- చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ పరికిపండ్ల అశోక్



**మహబూబాబాద్/కేసముద్రం/ఏప్రిల్ 20/అక్షరం న్యూస్:** ఒక మనిషి సానుకూల ఆలోచనలు,నమ్మకాలు, అలవాట్లు,ప్రవర్తనలతో సామాన్యుడు సైతం శక్తివంతంగా మారవచ్చని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు.శనివారం నాడు కేసముద్రం మండలం కల్వల ప్రభుత్వ పాఠశాలలో ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్,ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మొదటి విడత లైబ్రరీ పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బెంగళూరుకు చెందిన సురేష్ బిజ్జం ఆర్థిక సహాయంతో లైబ్రరీ పుస్తకాలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.విద్యతోనే సమాజంలో గౌరవం ముందడుగు సాధ్యమని,శాస్త్రీయ ప్రణాళిక పునస్చరణతో పరీక్షల్లో విజయం సాధించవచ్చని తెలిపారు.విద్యార్థులు చదువుకునే వయసులోనే వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని,ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పేర్కొన్నారు.చదువు అనే నిచ్చెనతో ఎంత ఎత్తుకైనా ఎదగవచ్చని,విద్యార్థులు ఇటువంటి కార్యక్రమాలను సద్వినియోగపరుచుకోవాలని కోరారు.అనంతరం ప్రధానోపాధ్యాయులు నరేందర్ మాట్లాడుతూ..జిల్లాలో ఐఐటి ఫౌండేషన్ కొరకు విద్యార్థులను ఎనిమిదో తరగతి నుండే సన్నద్ధత చేస్తే బాగుంటుందని,తమ వంతు సహకారం కూడా అందిస్తానని తెలిపారు.జిల్లాలో మారుమూల ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదివి విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్న ఎన్ఎప్ఛెచ్సి ఫౌండేషన్ మోహన్ను డాక్టర్ అభినందించారు.అనంతరం పాలిసెట్ పరీక్షకు సన్నద్ధమయ్యే విద్యార్థులకు మెటీరియల్ అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం చీకటి వెంకట రామ నరసయ్య,రాజేంద్ర చారి,బాలశౌరి రెడ్డి,లక్ష్మీనారాయణ,నాగేందర్,బిక్షపతి,విద్యార్థులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీని ప్రధానిగా చేయడమే ధ్యేయం

- బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కేవలం కాంగ్రెస్ తోనే సాధ్యం డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు : కొత్వాల



**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ ఏప్రిల్.20/ అక్షరం న్యూస్:** దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసిన గాంధీ కుటుంబం నుండి వచ్చిన ఏ.ఐ.సిసి అగ్రనేత రాహుల్ గాంధీని భారత ప్రధానిగా చేయడమే ధ్యేయంగా కాంగ్రెస్ కార్యకర్తల కృషి చేయాలనీ డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శనివారం పాల్వంచలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో పాత పాల్వంచలోని 77, 78, 79, 80 పోలింగ్ బూతుల కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ పట్ల, గాంధీ కుటుంబం పట్ల, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్ల అపారమైన నమ్మకమున్నదని అన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కేవలం కాంగ్రెస్ కే సాధ్యం అనే విశ్వాసం ప్రజల్లో ఉందన్నారు. పార్లమెంట్ కు జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి కార్యకర్తలు కంకణ బద్దులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, కోండం వెంకన్న, పాత పాల్వంచ ముస్లిం మైనారిటీ నాయకులు ఎస్.కె. ఖాజామియా, ఎస్.కె. గౌస్, ఎస్.కె. రెహ్మాన్, ఎస్.కె. కరీం, కాంగ్రెస్ నాయకులు వజ్జల రాము, గడదేసి ప్రభాకర్, లోగాని సురేష్, లోగాని రామకృష్ణ, లోగాని వేణు, వివి. చారి, సోములపెల్లి శ్రీదేవి, కొండపల్లి తిరుపతమ్మ, మసనం శరత్, వెంకట్, దుర్గారావు, ప్రభాకర్, తేజ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును సద్వినియోగించుకోవాలి



- స్వీప్ నోడల్ ఆఫీసర్ శరత్చంద్ర

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 20/ అక్షరం న్యూస్ :** భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును అందరూ సద్వినియోగించుకోవాలని సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ నోడల్ ఆఫీసర్, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ శరత్చంద్ర అన్నారు. పార్లమెంట్ ఎలక్షన్ - 2024 స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఐ ఓట్ ఫర్ షూర్ అనే థీమ్తో రాజేంద్ర నగర్ సర్కిల్ కార్యాలయం లో సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యులకు ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమంను నిర్వహించారు, ఈ సందర్భంగా స్వీప్ నోడల్ ఆఫీసర్ మాట్లాడుతూ స్వచ్ఛందంగా అందరూ ఓటింగ్ లో పాల్గొనే విధంగా ప్రజలను ప్రోత్సాహించాలన్నారు. కాలనీలలోని ప్రతీ ఇంటికి వెళ్లి ప్రతీ ఒక్కరిని ఓటింగ్ లో పాల్గొనే విధంగా చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువ శాతం ఓటింగ్ అవుతుంది కానీ పట్టణ ప్రాంతాలలో కూడా అదే విధంగా ఓటింగ్ శాతం పెరిగేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పౌరులందరిని బాధ్యతయుతంగా ఓటు వినిగించుకునేలా కార్యక్రమాలు చేపట్టాలని వారిని ఆదేశించారు. అనంతరం ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ రవి కుమార్, డీపీఓ రాదా రాణి, డీఈఈ - ఎస్ డబ్లూఎం శ్రీనివాస్, శానిటరీ ఇన్స్పెక్టర్ నరేష్, కమ్యూనిటీ ఆర్గనైజర్ లక్ష్మణ్, ఆర్పీలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో అభిషేక పూజలు



**నాగర్ కర్నూల్ ఏప్రిల్ 20(అక్షరం న్యూస్):** నాగర్ కర్నూల్ జిల్లా బిజినెపల్లి మండల పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో శ్రీ క్రోదినామ సంవత్సరం చైత్రమాసంద్వాదశి శనివారం నాడు శ్రీసార్థసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి భక్తిశ్రద్ధలతో తిల అభిషేకాలు పూజలు నిర్వహించారు.ఆలయ ప్రధానఅర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ శనేశ్వర స్వామి వారు ఈ క్రోధి నామ సంవత్సరంలో మంత్రిగా ఉన్నారని,ఈ సంవత్సరంలో శనేశ్వరుని అన్ని రాశుల వారు,అన్ని నక్షత్రాల వారు శనేశ్వర స్వామి దర్శనం, పూజించడం శ్రేష్టకరమని అన్నారు. బ్రహ్మ సూత్రం గల పరమ శివునికి శనివారం నాడు పూజలు చేయడం కోరికల ఫలితం సత్వరంగా సిద్ధిస్తాయన్నారు.శనివారం అష్టమి,నవమి,త్రయోదశి, చతుర్దశి లేదా అమావాస్య తిథులు వచ్చిన రోజు స్వామివారిని పూజించడం విశేష శ్రేష్టకరమని, అన్నారు.భక్తుల జన్మ రిత్యా,గోచార రీత్యా అర్థాష్టమ శని,అష్టమశని, ఏలినాటి శనిగ్రహదోషాలు తొలగుటకు,శనిగ్రహ శాంతి కొరకు శనేశ్వర స్వామినీ నువ్వులనూనె,జిల్లేడుపూలు,జమ్మి ఆకులతో భక్తులు పూజించారని అన్నారు. తదుపరి భక్తులు బ్రహ్మ సూత్రం గల పరమశివునికి రుద్రాభిషేక పూజలు, అర్చనలు ప్రత్యేకంగా నిర్వహించినట్లు ఆయనతెలిపారు.గణపతి,నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.వివిద ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు తెల్లవారు జమునినుండి స్వామివారికి ప్రత్యేకంగా అభిషేకాలు,అష్టోత్తర, అర్చనలు పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వి.గోపాలరావు,గ్రామ ఆలయకమిటీ సభ్యులు, వీరశేకర్,ప్రభాకర చారి, పుల్లయ్య,ఆలయ అర్చకులు గవ్వమఠం శాంతి కుమార్, ఉమమహేశ్వర్,జయంత్, గ్రామస్తులు రెవెల్లి శ్రీకాంత్ రెడ్డి,సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు,మహిళలు అధిక సంఖ్యలోపాల్గొన్నారు.

## వడగళ్ల వర్షానికి మామిడి రైతు విలవిల

- ప్రభుత్వ ఆదుకోవాలని రైతు ఆవేదన



**ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 20(అక్షరం న్యూస్):** ఓదెల మండలంలోని శుక్రవారం సాయంత్రం కురిసిన వడగళ్ల అకాల వర్షానికి ఓదెల గ్రామానికి చెందిన మంద స్వామి అదే గ్రామానికి చెందిన అప్పని కుమారస్వామి కి చెందిన ఏడెకరాల మామిడి తోటను మంద కుమారస్వామి కవులు తీసుకున్నాడు పూత దశ నుండి అనేక రకాల సేవలు చేసి కాయ కోత టైంకి వచ్చేసరికి శుక్రవారం కురిసిన అకాల వడగళ్ల వర్షానికి మామిడి కవులు రైతు మంద కుమారస్వామికి అపార నష్టం వాటిల్లింది వడగలుపుల వల్ల మామిడి కాయలు పూర్తిగా నేలరాలి ఎందుకు పనికిరాకుండా పోవడం చూసి రైతు కన్నీరు మునిరవుతున్నారు బతుకు తెరువు కోసం కుటుంబ పోషణ కోసం మామిడి తోటలు కౌలుకు పట్టుకొని జీవనోపాధి పొందే తమకు వడగళ్ల రూపంలో అపార నష్టం కలిగించిందని. చేతికి అందిన పంట నేలపాల అవడం చూసి రైతు ఏం చేయాలో తెలియని పరిస్థితి నెలకొంది ఈ వడగళ్ల వర్షాలతో మామిడి రైతుకు అపార నష్టం వాటిలిందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే ప్రభుత్వం మామిడి రైతులను ఆదుకొని ఆర్థిక సాయం అందించి కుటుంబాలను కాపాడాలని రైతు మంద స్వామి ప్రభుత్వాన్ని కోరారు.

## గురుకుల పాఠశాలకు మంగళి బండ తండా విద్యార్థుల ఎంపిక




**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) ఏప్రిల్ 20 :** ప్రభుత్వం ప్రకటించిన 5వ తరగతి గురుకుల పాఠశాలల ప్రవేశాల ఫలితాల్లో మండలంలోని మంగళిబండతండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్ఎం వెంకటేశ్వర్లు శనివారం తెలిపారు. పాఠశాల నుంచి 12 మంది విద్యార్థులు పరీక్ష రాయగా అందులో గుగులోతు శాన్వి, నునావత శ్రావణి, బానోతు లోహిత, గుగులోత్ నందిని, అంగోత్ సంజయ్ ఐదుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. ప్రతి యేటా ఈ పాఠశాల నుంచి గురుకుల సీట్లు సాధించడం చాలా సంతోషకరమన్నారు. నిరుపేద కుటుంబాలకు చెందిన గిరిజన విద్యార్థులు గురుకుల పాఠశాలకు ఎంపిక కావడం హర్షనీయమన్నారు. ఈ సందర్భంగా హెచ్ంతో పాటు ఉపాధ్యాయులు రవీందర్, ఖాజాపరుద్దీన్, గ్రామస్తులు ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందించారు

## పాడి రైతులందరికీ రుణాలు



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/ఏప్రిల్20/అక్షరం న్యూస్:** మండల పరిధిలో జిల్లాలో పాడి పరిశ్రమను అభివృద్ధి పరిచేందుకు పాలు పోసేటటువంటి ప్రతి రైతులకు రుణాలను ఇవ్వనున్నట్లు డైరీ మేనేజర్ రాజు తెలిపారు. శాంతినగర్ హెరిటేజ్ డెయిరీ ఆద్వర్యం లో శనివారం అయిజ మండలం కేశవరం గ్రామంలో రైతులకు రూ. 5.80 లక్షల రూపాయల చెక్కులను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు సబ్సిడీ పై దాణా, మినరల్ మిక్చర్ ఇస్తున్నామని, అలాగే రుణాలు ద్వారా కొనుగోలు చేసిన పాడి పశువులకు ఇన్సూరెన్ కూడా చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్ర్యమంలో సూపర్ వైజర్ గజేందర్ రెడ్డి, రైతులు తిమ్మప్ప, రవి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల మండల కార్యవర్గం ఎన్నిక

- అధ్యక్షుడిగా ఎన్నికైన జంగం పూర్ణచందర్



**హనుమకొండ/భీమదేవరపల్లి/ఏప్రిల్ 20 (అక్షరం న్యూస్):** భీమదేవరపల్లి మండల గ్రామ పంచాయతీ కార్యదర్శుల కార్యవర్గాన్ని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఎన్నుకున్నారు. ఎంపీడీవో నాగంపల్లి వీరేశం నేతృత్వంలో జరిగిన ఎన్నికల్లో సంఘం అధ్యక్షుడిగా జంగం పూర్ణచందర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షులు కె. సదానందం, ప్రధాన కార్యదర్శిగా బి.సురేందర్ లను ఎన్నుకున్నారు. కోశాధికారిగా ఎస్. సరిత, గౌరవ అధ్యక్షుడిగా బి . వెంకటేష్, ప్రచార కార్యదర్శిగా పి . అనంతరెడ్డి, సహ కార్యదర్శిగా పి. రాజేంద్రప్రసాద్ లతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు నూతన అధ్యక్షుడు జంగం పూర్ణచందర్ తెలిపారు. నూతన కార్యవర్గ సభ్యులను ఎంపీడీవోతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు అభినందించారు.

# అన్ని వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్‌కు గుణపాఠం నేర్పాలి

- ప్రజల్లో మార్పు వచ్చింది..కష్ట పడి పని చేద్దాం..
- కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం..
- ప్రజల అజెండానే మన అజండా ..
- ఏన్కూరులో జరిగిన ఏన్కూరు, జూలూరుపాడు మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాతా మధు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే బాణోత్ మదన్ లాల్





**ఖమ్మం/తల్లాడ ఏన్కూరు ఏప్రిల్ 20 (అక్షరంన్యూస్):** ఆలవికాని వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి ప్రజల్ని మోసం చేసిన కాంగ్రెస్ ను పార్లమెంట్ ఎన్నికల్లో మట్టికరిపించాలని బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. శనివారం ఏన్కూరులోని కమ్మ కల్యాణ మండపంలో జరిగిన బీఆర్ ఎస్ పార్టీ ఏన్కూరు, జూలూరుపాడు మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో నామ మాట్లాడారు. కాంగ్రెస్ మోసం గ్రహించిన ప్రజలు పొరపాటు చేశామని గ్రహించి, పార్లమెంట్ ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. ప్రజల ఆలోచన లో మార్పు వచ్చిందని, వారితో మమేకమై బూత్ స్థాయిలో కష్ట పడి పని చేస్తే మనదే విజయమన్నారు. ఏదో చేస్తారనే ఆశతోనే గత ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీకి ఓటు వేసి, కష్టాలపాలయ్యారని చెప్పారు. అన్ని వర్గాలు, కులాల ను మోసం చేసిన కాంగ్రెస్ ను ఓడించాలన్నారు. అంబేద్కర్ జయంతి నాడు ఆయన విగ్రహానికి కనీసం పూల దండ కూడా వేయకుండా అవమానించిన కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పాలని అన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఓడిస్తేనే కనువిప్పు కలుగుతుందని తెలిపారు. మారిన పరిస్థితుల నేపథ్యంలో ప్రజలు బీఆర్ ఎస్ వైపే ఉన్నారని, తనను గెలిపిస్తే ఐదేళ్లు అండగా ఉండి, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని చెప్పారు. ఎంపీ గా జిల్లాకు ఎంతో అభివృద్ధి చేశానని, రూ. 8వేల కోట్ల విలువైన జాతీయ రహదారులను తీసుకొచ్చానని తెలిపారు. కేంద్రం మెడలు వంచి రైతు వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకొనేలా చేసిన ఘనత బీఆర్ ఎస్ పార్టీ ఎంపీలదన్నారు. బీఆర్ ఎస్ ఎంపీలు గెలిస్తేనే తెలంగాణా ప్రయోజనాలు నెరవేరుతాయని అన్నారు. పార్లమెంట్ కు అత్యధిక శాతం. రోజులు హాజరై, ఎక్కువ ప్రశ్నలు అడిగిన రికార్డ్ తనదని నామ పేర్కొన్నారు. ..పార్టీ జిల్లా అధ్యక్షులు , ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ తెలంగాణా ప్రయోజనాలు, హక్కులు కాపాడాలంటే నామ నాగేశ్వరరావు ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. రాష్ట్రం లో 8 పార్లమెంట్ స్థానాలను బీఆర్ ఎస్ పార్టీ గెలవబోతుందని, మరో 4 స్థానాల్లో గట్టి పోటీ ఇస్తుందని తెలిపారు. ప్రజల ఎజెండానే మన ఎజెండాగా చేసుకుని, ఎన్నికల్లో నామ విజయం కోసం దూసుకుపోవాలన్నారు. కాంగ్రెస్ మోసం వల్ల పునరాలోచనలో ఉన్న ప్రజల్ని చైతన్య పర్చాలన్నారు. 10 ఏళ్ళు కేసీఆర్ రాష్ట్రాన్ని అభివృద్ధి తో సుభిక్ష రాష్ట్రంగా చేస్తే కాంగ్రెస్ వచ్చి సంక్షోభంలోకి నెట్టిందని చెప్పారు. ఇప్పుడు ప్రజలకు, కాంగ్రెస్ మధ్య లింక్ తెగిపోయిందని, ప్రజలతో మమేకమై, బీఆర్ ఎస్ విజయానికి సమైఖ్యంగా పని చేయాలన్నారు. 420 హామీలతో ప్రజల్ని మోసం చేసిన కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలని మధు పిలుపునిచ్చారు. రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా కష్టపడి నామ నాగేశ్వరరావు విజయానికి కృషి చేయాలని అన్నారు. నామ 2 లక్షల ఓట్ల మెజార్టీతో గెలవబోతున్నారని అన్నారు. కాంగ్రెస్ కు కర్రు కాసి వాత పెట్టేందుకు ప్రజలు సిద్ధమయ్యారని అన్నారు. స్తబ్ధత గా ఉన్న ప్రజలతో కలిసి ముందుకు దూసుకుపోవాలన్నారు కార్యకర్తలే పార్టీకి ఆయువుపట్టు, కొమ్మలని, వారిని కాపాడుకుంటామని చెప్పారు. నామ కష్టజీవని, నామ గెలిస్తేనే ప్రజలకు న్యాయం జరుగుతుందని వద్దిరాజు తెలిపారు.

పార్టీ వైరా నియోజకవర్గ ఇంచార్జి , మాజీ ఎమ్మెల్యే బాణోత్ మదన్ లాల్ మాట్లాడుతూ అభివృద్ధి లో దేశంలోనే నెంబర్ వన్ గా ఉన్న రాష్ట్రాన్ని సంక్షోభంలోకి నెట్టి, కరువుకు కారణమైన కాంగ్రెస్ ను ఓడించాలన్నారు.

పార్టీ వైరా నియోజకవర్గ ఇంచార్జి బాణోత్ మదన్ లాల్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జూలూరుపాడు జెడ్పీటీసీ భూక్యా కళావతి , పార్టీ జిల్లా నాయకులు యల్లంకి సత్యనారాయణ, పోలుదాసు కృష్ణమూర్తి, రైతు నాయకులు యదళ్ళపల్లి వీరభద్రం, పార్టీ మాజీ మండల అధ్యక్షులు చావా వెంకట రామారావు, ఏన్కూరు జెడ్పీటీసీ బాదావత్ బుజ్జి, ఎంపీటీసీలు వాసిరెడ్డి మోహనరావు, బాణోత్ సరోజిని, మండల నాయకులు ఇంజం పుల్లయ్య, కొనకంచి వెంకటేశ్వర్లు, యాంద్రాతి మోహన్ రావు, పొన్నం హరిక్రిష్ణ, వైరా మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు , మోరం పూడి ప్రసాద్, నామ సేవా సమితి నుంచి పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, సరిపూడి గోపి, కృష్ణ ప్రసాద్ పాటు వివిధ గ్రామాల నాయకులు, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు తదితరులు పాల్గొన్నారు.



## ముల్కనూర్ ప్రత్యేకాధికారిగా ఎంపీడీవో



**హనుమకొండ/భీమదేవరపల్లి/ఏప్రిల్ 20 (అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ మేజర్ గ్రామపంచాయతీ ప్రత్యేకాధికారిగా ఎంపీడీవో నాగంపల్లి వీరేశం శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారిగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో వీరేశంకు, ఎంపీటీసీలు అప్పని పద్మ, బొల్లంపల్లి రమేష్ లు శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ ప్రత్యేకాధికారిగా పనిచేసిన డి ఎల్ పి ఓ బనావత్ సుదర్శన్ ఎలక్షన్ విధుల్లో భాగంగా వెళ్లారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జంగం పూర్ణచందర్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## సివిల్ ర్యాంకర్‌ను సత్కరించిన డాక్టర్ సాబ్



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఏప్రిల్ 20:** సివిల్ ర్యాంకు సాధించిఐఏఎస్ కానున్న రఘునాథపల్లి మండల కేంద్రానికి చెందిన కొయ్యడ ప్రణయ్ కుమార్ ను శనివారం జనగామ ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ సూపరి %శీ%డెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజ్ సన్మానం చేశారు ఈ సందర్భంగా డాక్టర్ సాబ్ మాట్లాడుతూ దళిత కుటుంబంలో పుట్టి అంచలంచె లుగా అత్యున్నత స్థాయికి ఎదిగిన ప్రణయ్ కుమార్ ను యువత స్ఫూర్తిగా తీసు కోవాలన్నారు. మన ప్రాంతం నుండి ఐఏఎస్ ర్యాంకు సాధించడం అభినందనీయమని ఆయన అన్నారు,తల్లిదండ్రులకు, గ్రామానికి కీర్తి తెచ్చాడన్నారు.. ఈ సందర్భంగా ప్రణయ్ కుమార్ తల్లిదండ్రులు ప్రభాకర్ లక్ష్మిలను ఆయన అభినందించారు,కార్యక్రమంలో ప్రణయ్ కుమార్ తల్లిదండ్రులు కొయ్యడ ప్రభాకర్ లక్ష్మి పాల్గొన్నారు

## కొత్తగూడెం అదనపు జిల్లా జడ్జి బదిలీ



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఏప్రిల్.20/ అక్షరం/ లీగల్ న్యూస్:** తెలంగాణ ప్రభుత్వంఅన్ని జిల్లాలలో జిల్లా కోర్టులను ఏర్పాటు చేసిన క్రమంలో, అప్పటి తెలంగాణ హైకోర్టు ఉత్తర్వుల మేరకు 2022 సంవత్సరం జూన్ రెండున ఖమ్మం మొదటి అదనపు జిల్లా జడ్జిగా పని చేస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా జడ్జిగా ఏం శ్యామ్ శ్రీ నియమితులయ్యారు. తెలంగాణ హైకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా 46 మంది అదనపు జిల్లా జడ్జీల బదిలీల్లో భాగంగా కొత్తగూడెం జిల్లా కోర్టులో మొదటి అదనపు జిల్లా జడ్జిగా పనిచేస్తున్న ఎం శ్యాం శ్రీ ని సూర్యాపేట జిల్లా మొదటి అదనపు జిల్లా జడ్జిగా బదిలీ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ అయ్యాయి.

## గబ్బెట ట్రాక్టర్స్ యూనియన్ అధ్యక్షుడిగా రంజాన్



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఏప్రిల్ 20:** మండలంలోని గబ్బెట గ్రామానికి చెందిన ట్రాక్టర్స్ యజమానులు శనివారం సమావేశమై నూతన ట్రాక్టర్స్ యూనియన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మహ్మద్ రంజాన్, ఉపాధ్యక్షుడు పుట్టల బాబు, కార్యదర్శి పులి రామాంజనేయులు, సహాయ కార్యదర్శి ఎలిశాల అంజయ్య, గౌరవ సభ్యులుగా చిట్యాల యాకయ్య, కొడిశాల సుధాకర్, జిట్టబోయిన రాజు, సోమయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రంజాన్ మాట్లాడుతూ ట్రాక్టర్స్ యజమానుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. నూతన అధ్యక్షుడు రంజాన్ ను స్థానికులు అభినందించారు.

## వరంగల్ ఎంపీ అభ్యర్థిని కడియం కావ్యను భారీ మెజారిటీ గెలిపించాలి



**జఫర్ గడ్, ఏప్రిల్20, అక్షరంన్యూస్ :** స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి,నియోజకవర్గ ఇంచార్జ్ ఇందిరా ఆదేశానుసారం జనగామ జిల్లా జఫర్ గడ్ మండలంలోని ఆయా గ్రామాలలో బూత్ కమిటీలను ఎంపిక చేసిన మండల సమన్వయ కమిటీ సభ్యులు. స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, నియోజకవర్గ ఇంచార్జ్ సింగపురం ఇందిరా ఆదేశానుసారం తమ్మడపల్లి (జి),సూరారం,షాపెల్లి, హిమ్మత్ నగర్,తిమ్మాపూర్, జఫర్గడ్,వెంకటాపురం, గ్రామాలల్లో బూత్ కమిటీలను ఎంపిక చేసిన మండల సమన్వయ కమిటీ సభ్యులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను మండలం నుండి అత్యధిక మెజారిటీతో గెలిపించి మండలం నుండీ భారీ మెజార్టీ తీసుకురావాలని వారు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య, నాయకులు కట్ట మనోజ్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అన్నం బ్రహ్మ రెడ్డి, అన్నెబోయిన బిక్షపతి, మండల అధ్యక్షులు ఐలయ్య,క్రిష్ణ మూర్తి,ముక్తర్ ఆలీ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి 23 వరకు శనేశ్వర స్వామి దేవస్థానం 24వ వార్షిక బ్రహ్మోత్సవాలు.

- 21న శివపార్వతుల కళ్యాణం..
- 22న శతకుంభ తైలాభిషేకం.. శనేశ్వర స్వామి కళ్యాణం..
- 23న ఉమామహేశ్వర వ్రతం,శాంతి హెూమం.పూర్ణాహుతి.



**నాగర్ కర్నూల్ ఏప్రిల్ 20(అక్షరం న్యూస్):** 12వ శతాబ్దంలో పరిపాలించిన నాటి రాజులు గోనబుద్ధారెడ్డి , గోన గన్నారెడ్డి కాలం నుండి స్థాపితమైన శ్రీ జేష్టా దేవి సమేత శనేశ్వర స్వామివారు, బ్రహ్మ సూత్రం గల నందీశ్వర స్వామి వారు పునప్రతిష్ఠించిన నాగర్ కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండల పరిధిలోని నంది వడ్డెమాన్ గ్రామంలో వెలిసిన శనేశ్వర స్వామి 24 వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 21 నుండి 23 వరకు ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు శనేశ్వర స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వ మటం విశ్వనాథ శాస్త్రి తెలిపారు. ఈ నెల 21న ఆదివారం నాడు బ్రహ్మసూత్రం గల పరమశివునికి ఉదయం వేళలో రుద్రాభిషేకం, బిల్వాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన సాయంత్రం ఐదు గంటలకు శివపార్వతుల కల్యాణోత్సవం,ఈనెల 22న సోమవారం నాడు ఉదయం శ్రీ జేష్ఠ మాత శనేశ్వర స్వామికి ఉదయం వేళలో శత కుంభ తైల అభిషేక పూజలు, సాయంత్రం 5 గంటలకు జేష్ఠా దేవి సమేత శనేశ్వర స్వామి వారి కళ్యాణం,ఈనెల 23న మంగళవారం నాడు ఉదయం 9 గంటలకు శ్రీ ఉమామహేశ్వర స్వామి వ్రతం,శాంతి హెూమం బలిహరణ పూర్ణాహుతి పూజ కార్యక్రమాలు ఆలయ ఆవరణలో వీరశైవ లింగాయత్ ఆగమ ప్రకారం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.అనంతరం పాల్గొన్న భక్తులందరికీ ప్రత్యేక తీర్థప్రసాదలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.శనేశ్వర స్వామికి శతకం తలాభిషేకంలో పాల్గొనేవారు భక్తులు 257 రూపాయలు రుసుం చెల్లించాలని తెలిపారు. నేనే రాశినుండి మేష రాశి వరకు రాశుల వారు జన్మ రిత్యా గోచార రీత్యా శనీశ్వర స్వామి కృపా కటాక్షం పొందుటకు పూజలలో పాల్గొనాలని కోరారు.

## పటేల్ స్టేడియం గ్రౌండ్‌లో నామ ప్రచారం

- ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలి.. నామ





**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 20 (అక్షరంన్యూస్):** ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంటరీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు శనివారం ఉదయం ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం ,ఎస్.ఆర్.అండ్.బి.జి.ఎన్.ఆర్ కాలేజ్ గ్రౌండ్ లో వాకర్స్ ను కలిసి ఎన్నికల ప్రచారం చేశారు ప్రతి ఒక్కరిని వ్యక్తిగతంగా కలిసి మాట్లాడి, తనకు ఓటు వేసి మంచి మెజారిటీతో గెలిపించాలని వారిని కోరారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి గ్రౌండ్ కు వాకింగ్ నిమిత్తం వచ్చిన వాకర్స్ ను, జిమ్ లో ఉన్న ప్రతి ఒక్కరిని ఎన్నికల్లో తనకు సహకరించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మోతారపు సుధాకర్ ,దండా జ్యోతి రెడ్డి తో పాటు వాకర్స్ క్లబ్ సభ్యులు గోడ్డేటి మాధవరావు, చెరుకూరి రమేష్ , నెల్లూరు చంద్రయ్య , సాధినేని నర్సింహారావు,ఉన్న%శీ% వెంకటేశ్వరావు , ప్రతాపనేని సుధాకర్, కొండపల్లి రామచంద్రయ్య, కొత్త రాంబాబు మేడికొండ వెంకటేశ్వర్లు , పోట్ల శ్రీకాంత్, ఇండోర్ స్టేడియం నుంచి కృష్ణారావు, శ్రీనివాసరావు, సుంకర రమేష్, కూరాకుల వెంకట్ , సుంకర నాగేశ్వరావు, వెక్కిరాల రాంబాబు, వైవి శ్రీనివాసరావు, పల్లె ఉపేందర్, గుప్తా ,నామ సేవా సమితి నుంచి చీకటి రాంబాబు,కృష్ణ ప్రసాద్ ,సరిపుడి గోపి, తదితరులు పాల్గొన్నారు .

**ప్రజల నుంచి మంచి స్పందన ఉంది...**
**కాంగ్రెస్ కు ఓటేసి పొరపాటు చేశామంటున్నారు**
**జిల్లా అభివృద్ధి వెనుక నా కృషి ఎంతో ఉంది**
**బీఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు**

మోసపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కేవలం నాలుగు నెలల కాలంలో ఏమీ చేయలేక అన్ని వర్గాల ప్రజల్ని మోసం చేసిందని బీఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు అన్నారు. శనివారం ఉదయం ఆయన ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం, ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ డిగ్రీ కాలేజ్ గ్రౌండ్ లో వాకర్స్ ను కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా నామ విలేకరులతో మాట్లా డారు.ఎక్కడికి వెళ్లినా కాంగ్రెస్ కు ఓటేసి పొరపాటు చేశామని అన్ని వర్గాల ప్రజలు చెబుతూ ఆవేదన చెందుతున్నారని తెలిపారు. రైతులు, మహిళలు, బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. తన ఎన్నికల ప్రచారంలో ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందని చెప్పారు. ఈ సారి ఆ పార్టీకి ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటు వేయమని, తనకే ఓటు వేసి మంచి మెజార్టీతో గెలిపిస్తామని భరోసా ఇస్తున్నారని చెప్పారు. పార్లమెంట్ సాక్షిగా కేంద్రం పై పోరాడి, అధికారులతో మాట్లాడి, లేఖలు రాసి, జిల్లా అభివృద్ధికి కృషి చేశానని , జాతీయ రహదారుల వెనుక తన కృషి ఎంతో ఉందన్నారు.. తెలంగాణ ప్రయోజనాలు కాపాడేందుకు బీఆర్ఎస్ ఎంపీలు గెలవాలన్నారు. నిబద్ధతో పార్లమెంట్ కు అత్యధిక శాతం హజరు శాతం తో పాటు అత్యధిక ప్రశ్నలు అడిగి రికార్డ్ సృష్టించడం జరిగిందని తెలిపారు. ఉత్తమ పార్లమెంటేరియన్ గా జిల్లా ప్రతిష్టను ఇనుమడింప జేశానని నామ తెలిపారు.

## ఘనంగా అంగన్వాడీ కేంద్రంలో ప్రీ స్కూల్ ఆన్యువల్ డే...

**మహబూబాబాద్/కేసముద్రం/ఏప్రిల్ 20/అక్షరం న్యూస్:** కేసముద్రం మండలం మహమూద్ పట్నం గ్రామంలోని అంగన్వాడీ సెంటర్ లో ప్రీస్కూల్ ఆన్వల్ డే ను శనివారం నాడు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసీడీఎస్ సుపర్వైజర్ దుర్గ పాల్గొని మాట్లాడారు...ఈ కార్యక్రమం ద్వారా ఐదు సంవత్సరాల పిల్లలను అంగన్వాడీ కేంద్రాల నుండి ప్రభుత్వ పాఠశాలలకు పంపండం జరుగుతుందని తెలిపారు.అంగన్వాడీలలో ఆట, పాటల ద్వారా విద్యాబుద్ధులను నేర్పడం జరుగుతుందని పేర్కొన్నారు.అదేవిదంగా గర్భిణీలు, చిన్నారులు,తీసుకునే ఆహారంలో పౌష్టికాహార ప్రాధాన్యతను గుర్తించి ప్రజలకు అవగాహన కల్పించడంలో అంగన్వాడీ కార్యకర్తలు గ్రామంలో ఉన్న వివిధ వర్గాల ప్రజలను భాగస్వామ్యం చేస్తున్నామన్నారు.స్థానికంగా లభించే ఏ ఆహారంలో ఎలాంటి పోషక విలువలు ఉన్నాయో తెలియజేస్తూ తీసుకోవలసిన జాగ్రత్తలు వాటి వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తున్నామన్నారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా బాలింతలు,గర్భిణీలు,స్త్రీలకు పౌష్టికాహారం అందిస్తున్నట్లు తెలిపారు.దీనిని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అలాగే అంగన్వాడి సిబ్బంది వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ అంగన్వాడీ టీచర్లు,తల్లులు తదితరులు పాల్గొన్నారు...




Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609